Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



కనిపించుట లేదు

ప్రక్క ఫొటోలోని వ్యక్తి 43 సం॥ వ్యక్తి ది.16-9-2026 నుండి కనిపించుట లేదు. మానసిక, ఆరోగ్య పరిస్థితి సరిగా లేదు. ఇతని ఆచూకి తెలిసిన వారు ఈ క్రింది నంబర్లకు దయచేసి తెలియపరచగలరు.

పేరు : బ్రహ్మాజీ తోట

అడ్రస్ : వడ్డిముక్కల గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.

92471 67028, 77320 94933, 83328 26706

కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 305 | గురువారం | సెప్టెంబర్ 24, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 305 | Thursday | 24 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ఐదు రోజులు అనేక అభివృద్ధి పనులు



- రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు అక్టోబర్ 2న శంకుస్థాపన
- మదనపల్లెలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- 29వ తేదీ పల్లె పండుగ, 30వ తేదీన విజయవాడలో ఇళ్లపట్టాల పంపిణీ
- 5 రోజుల పాటు వరుస కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

రాయలసీమ దశ దిశ మార్చే హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించనుంది. మదనపల్లెలో అక్టోబర్ 2వ తేదీన కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ఈ ప్రాజెక్టును ప్రారంభిచనున్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం కింద రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు వివిధ రూపాల్లో ఇవ్వనుంది.

వీటికి తోడు మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా రానున్నాయి. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషితో, కేంద్రంతో సమన్వయంతో ఈ ప్రాజెక్టును సాధించారు. దీని ద్వారా కరువు పీడిత ప్రాంతాల్లో హార్టికల్చర్ రంగానికి ఊతం ఇచ్చే కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తున్న ప్రభుత్వం...మరోవైపు హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం ద్వారా ఆ ప్రాంతాల్లో సంపద పెరిగేందుకు, రైతులు లబ్ధి పొందేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. మదనపల్లెలో జరిగే ఈ కార్యక్రమంతో పాటు 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయం రంగంలో అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు అయ్యే ఈ అగ్రికల్చర్ స్కూల్‌ను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తోంది.

2 పేజీలో..

# అందరి లెక్కలు తేలుస్తా..



- స్థానిక సమరం లో గట్టిగా ఉండాలి
- డిజిటల్ డైరీలో లెక్కలు పక్కాగా ఉన్నాయి...
- వచ్చేది మన ప్రభుత్వమే...
- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:** వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాల యంలో గ్రేటర్ విశాఖలో పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులతో పాటు, ముఖ్య కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "

ఈరోజు రాజకీయాలు ఎలా ఉన్నాయి? ఎలా జరుగుతున్నాయి అన్న విషయం నాకన్నా కూడా చక్కగా, మీలో ఎవరికి మైక్ ఇచ్చినా బాగా మాట్లాడగలుగుతారు. గత మన ప్రభుత్వానికి, ఈ రెండున్నర ఏళ్ల వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ పాలన మధ్య తేడాను ప్రజలు ఇప్పటికే గుర్తించారు. దేవుడి దయ వల్ల ఎవరూ చేయని విధంగా పరిపాలన చేశాం. మనం రాకముందు రాజకీయ నాయకులపై విశ్వసనీయత తీసుకొచ్చింది మనమే.మన ప్రభుత్వం రాకముందు మ్యానిఫెస్టో అంటే కేవలం ఒక బుక్ మాత్రమే. ఎన్నికల ముందు ప్రకటన. ఆ తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేయడం చూశాం.అదే మ్యానిఫెస్టోను ఒక ఖురాన్, బైబిల్, భగవద్గీతగా భావిస్తూ, 99 శాతం అమలు చేసింది ఒక్క మన వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మనదే.

- మిగతా 2లో..

## ఇరుదేశాల సంబంధాల్లో జిన్‌పింగ్ పర్యటన మైలురాయిగా నిలుస్తుంది

- చైనా దౌత్యవేత్త



వాషింగ్టన్ : అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికా పర్యటన ఇరుదేశాల మధ్య సంబంధాల్లో మైలురాయిగా నిలుస్తుందని చైనా దౌత్యవేత్త పేర్కొన్నారు. 11ఏళ్లుగా చైనా, అమెరికా మధ్య సంబంధాలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అమెరికాలోని చైనా దౌత్యవేత్త షీ ఫెంగ్ తెలిపారు.

2 లో..



## హమాస్ ఆర్థిక విభాగం అధ్యక్షుడు అబూ అల్వాన్‌ను హతమార్చాం

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ

2 పేజీలో..



## రైలు ఢీకొని నలుగురు విద్యార్థులు మృతి

శ్రీకాకుళం : ఏపి లోని శ్రీకాకుళం జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది.

2 లో..



## బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి..

- సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్
- పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలని మమత డిమాండ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మమత ప్రకటన
- 30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ
- ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి.

వివరాలు 2లో..

## డీఎస్సీ-2025 స్కామ్‌పై సీబీఐ విచారణ జరిపించండి

- వైసీపీ అధినేత వైయస్ జగన్



**ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ :**

డీఎస్సీ లో అక్రమాలు, శాప్ కార్యాలయం వద్ద జరిగిన స. ఘటన పై సిబిఐ దర్యాప్తు జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కోరారు. బుధవారం సాయంత్రం వైఎస్ జగన్ లోక్ భవన్ లో గవర్నర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ"

గవర్నర్‌గారిని కలవడం జరిగింది. గవర్నర్‌గారికి వివరంగా.. సెప్టెంబరు 21న జరిగిన ఘటనపైనే కాకుండా, ఏ విధంగా డీఎస్సీ స్కామ్‌లో యువత నష్టపోయింది అనేది వివరించాము. ఈ వ్యవస్థలో ఒక మార్పు రావాలన్నా, ఈ వ్యవస్థ మీద ప్రజలకు మళ్లీ నమ్మకం రావాలన్నా, ఈ వ్యవస్థలో లోపాలు సవరించాలన్నా డీఎస్సీ స్కామ్‌పై కచ్చితంగా సీబీఐ విచారణ జరగాలి. విద్యా శాఖ మంత్రి రాజీనామా కూడా చేయాలి.

2 లో



## అమరావతిలో.. అద్భుత నేత్ర వైద్య కేంద్రం

- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పాన్ ఐఐటీ నిపుణులు
- అమరావతిలో ఎల్వీ ప్రసాద్ ఐ సంస్థకు సీఎం చంద్రబాబు భూమి పూజ

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :**

రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక సంస్థకు అడుగులు పడ్డాయి. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెం వద్ద ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమిపూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభించారు. సుధా, వెంకట్ జాస్తి క్యాంపస్ పేరుతో 12 ఎకరాల్లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌ను నిర్మించనున్నారు. ఏటా సుమారు 3 లక్షల మందికి కంటి వైద్య సేవలు అందించేలా ఆస్పత్రి నిర్మాణం కానుంది.

చికిత్సలతో పాటు నేత్ర వైద్య పరిశోధన, శిక్షణ, కమ్యూనిటీ హెల్త్ కార్యక్రమాలపైనా సంస్థ దృష్టి సారించనుంది. ప్రత్యేకంగా ఐ అండ్ బ్రెయిన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. భూమిపూజ అనంతరం బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి... శరవేగంగా నిర్మితమవుతున్న అమరావతికి ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ రావడం గర్వకారణమన్నారు. ఇప్పటికే 3 కోట్ల కంటి చికిత్సలు అందించిన సంస్థ అమరావతి నుంచి మరింత విస్తృతంగా సేవలందిస్తుందని తెలిపారు. అమరావతి కేంద్రాన్ని ప్రపంచంలోని అత్యుత్తమ నేత్ర వైద్య పరిశోధన సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కంటి చికిత్సలతో పాటు పరిశోధన, శిక్షణ రంగాల్లోనూ

2 పేజీలో..

అగ్రిగోల్డ్‌లో పూర్తి డబ్బు చెల్లించి, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి

## మొదటి విడతలో న్యాయం

- బాధితుల నుంచి బాండ్ల సేకరణకు 20 ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- బాండ్ల జిరాక్స్ కాపీలు బాధితులు ప్రత్యేక బృందాలకు అప్పగించాలి
- 22 ఏ నిషేధిత భూముల జాబితాను తొలగించే ఏర్పాట్లు
- అగ్రిగోల్డ్ పై స్టేట్ లెవెల్ కమిటీ సమావేశం
- మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్



**ప్రజాభూమి ప్రతినిధి అమరావతి :**

అగ్రిగోల్డ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం కల్పించేలా, వెనువెంటనే మంత్రుల సబ్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ వారంలో రెండోసారి అగ్రిగోల్డ్ సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేశాం. ఈసారి అన్ని శాఖలను సమన్వయంతో స్టేట్ లెవెల్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు వీలైన దారులను వెతుకుతున్నామని, అగ్రిగోల్డ్ పై ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్ కమిటీ సభ్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. బుధవారం సచివాలయంలో అగ్రిగోల్డ్ పై మంత్రుల సబ్ కమిటీతో స్టేట్ లెవెల్ కమిటీ మీటింగ్ జరిగింది. సీసీఎల్ఏ తో పాటు పోలీస్, మున్సిపల్, అటవీ, స్టాంపు రిజిస్ట్రేషన్లు శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

2 పేజీలో..

## అగ్రిగోల్డ్‌లో పూర్తి డబ్బు చెల్లించి, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మొదటి విడతలో న్యాయం

అగ్రిగోల్డ్ పరిస్థితి, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ని సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మీడియాతో శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ.. " అగ్రిగోల్డ్ లో పెట్టుబడి పెట్టి బాండ్స్ ఉన్న వారు వారి ఒరిజినల్ ను చూపించి జిరాక్స్ ను ప్రత్యేక బృందాలకు ఇవ్వాలి. వాటిని ప్రత్యేక బృందాలు అటెస్ట్ చేస్తాయి. మొత్తం 20 ప్రత్యేక బృందాలను దీనికోసం నియమించాం. ఆంధ్రప్రదేశ్లో 7 తెలంగాణలో 3 తో పాటు ఇతర రాష్ట్రాల్లో మరో 10 బృందాలు ఈ బాండ్ల సేకరణకు రెండు, మూడు రోజుల్లో క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయి. అగ్రిగోల్డ్ బాధితులు బాండ్ల జిరాక్స్ లు ఇచ్చి ప్రభుత్వానికి తగువిధంగా సహకరించాలి. అగ్రిగోల్డ్ గతంలో సేకరించిన భూముల్లో గతంలో ప్లాంటేషన్ జరిగింది. రకరకాల మొక్కలను వేశారు. దీనిపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, ప్లాంటేషన్ మొత్తాన్ని ఆడిట్ చేయనున్నారు. అక్కడున్న వృక్ష సంపద అసలు విలువను లెక్క కడతారు. దీంతోపాటు అగ్రిగోల్డ్ మున్సిపల్ ఏరియాల్లో వేసిన లే అవుట్ల పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షించేందుకు మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అగ్రిగోల్డ్ ప్లాట్లను కొని, రిజిస్ట్రేషన్ చేసుకున్న బోనోఫైడ్ ( ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్లు పూర్తయిన వారు ) లబ్ధిదారులకు మొదటి దశలో పూర్తిగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ భూములు 22 ఏ లో ఉన్నాయి. వాటిని నిషేధిత భూములు నుంచి తొలగించి, న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా చూసేలా జిల్లాల కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నాం. మొత్తం 42,531మంది పాట్ల లబ్ధిదారుల్లో 35,544 మంది బోనోఫైడ్ లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించాం. 6,989 మంది డబ్బులు పూర్తిస్థాయిలో చెల్లించారు గాని రిజిస్ట్రేషన్లు జరగలేదు. వారికి రెండో విడతలో న్యాయం జరిగేలా చూస్తాం. ఇక మీద అగ్రిగోల్డ్ మీద సబ్ కమిటీ సమావేశాలు వేగవంతంగా ఉంటాయి. కమిటీ సమావేశాల్లో తీసుకుని నిర్ణయాలు వేగంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. అగ్రిగోల్డ్ విషయంలో నష్టపోయిన ప్రతి లబ్ధిదారుడికి కచ్చితంగా న్యాయం జరిగేలా చర్యలు చేపడతాం" అన్నారు.
సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## హమాస్ ఆర్థిక విభాగం అధ్యక్షుడు అబూ అల్వాన్‌ను హతమార్చాం

**టెల్ అవీవ్ :** హమాస్ ఆర్థిక విభాగం అధ్యక్షుడు ముహమ్మద్ అబు అల్వాన్‌ను హతమార్చినట్లు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. దక్షణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంలో జరిగిన లక్షత దాడిలో ఆయన మరణించాడని పేర్కొంది. ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ, రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొన్నారు. కొద్దిసేపటి క్రితం ఖాన్ యూనుస్‌లో జరిగిన దాడిలో హమాస్ ఆర్థిక విభాగం అధ్యక్ష?్షుడు ముహమ్మద్ అబు అల్వాన్‌ను హతమార్చినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. ఇజ్రాయిల్ భద్రతాదళాలు (ఐడిఎఫ్), ఇజ్రాయిల్ సెక్యూరిటీ ఏజన్సీ సంయుక్తంగా ఈ దాడి చేపట్టినట్లు తెలిపారు. హమాస్ నేతలను, కమాండర్లను వేటాడటం, నిధులను పంపేవారిని లక్ష్యంగా చేసుకుంటామని, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేస్తామని నెతన్యాహూ, కాట్జ్‌లు హెచ్చరించారు. గాజాలో హమాస్ ఉనికి లేకుండా చేసే వరకు దాడులు కొనసాగిస్తామని అన్నారు.

## రైలు ఢీకొని నలుగురు విద్యార్థులు మృతి

బుధవారం శ్రీకాకుళం టెక్కలి బర్మా కాలనీ సమీపంలో రైల్వేట్రాక్ పై నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థులను రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. హాస్టల్ విద్యార్థులు నౌపడ నుంచి బయలుదేరి టెక్కలి వైపు రైల్వేట్రాక్ పక్కన చేపలు పట్టేందుకు రైల్వే ట్రాక్‌పై నడిచి వెళు తుండగా ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. మృతులంతా ఒడిశా కు చెందిన విద్యార్థులుగా గుర్తించారు. గాయపడిన విద్యార్థిని టెక్కలి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇరుదేశాల సంబంధాల్లో జిన్‌పింగ్ పర్యటన మైలురాయిగా నిలుస్తుంది

ఈ అనుభవం సంబంధాలు తెంచుకోవడం అసాధ్యమని, ఘర్షణ ఆమోదయోగ్యం కాదని నిరూపించిందని షీ వాదించారు. ప్రపంచవ్యాప్తంగా అసమానతలు పెరుగుతున్న సమయంలో.. ఇరుదేశాల మధ్య స్థిరమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన సంబంధాలు గతంలో కన్నా మరింత అవసరమని అన్నారు. ద్వైపాక్ష?ిక సంబంధాల్లో జిన్ పింగ్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారని ఆయన ప్రశంసించారు. మే నెల నాటి సమావేశం ఇరుదేశాల మధ్య నిర్మాణాత్మక, వ్యూహాత్మక, స్థిరమైన సంబంధం కోసం ఒక కొత్త విధానాన్ని నెలకొల్పిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.చైనా, అమెరికాలు తమ నేతలు కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలని, ఇప్పటికే ఉన్న రాజకీయ, దౌత్య, ఆర్థిక, వాణిజ్య యంత్రాంగాలను మరింతగా వినియోగించుకోవాలని అన్నారు. సైనిక, శాంతిభద్రతలు, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యాటకం శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో సహా పలు రంగాల్లో వినిమయ్యాన్ని విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు దేశాల మధ్య పోటీ అనివార్యం, కానీ అది నిర్మాణాత్మకంగా ఉండాలని, ఇరుపక్షాలు కలిసికట్టుగా శ్రేయస్సు, పురోగతిని సాధించాలని షీ ఫెంగ్ అన్నారు. ఎఐరంగంలో పోటీ అనేది ఆవిష్కరణ, భద్రత,నియంత్రణ, నాగరికతల మధ్య పరస్పర అభ్యసనం, మెరుగైన ప్రపంచ పరిపాలన ఉండాలని అన్నారు. ఎఐని మంచి కోసం, మానవాళి ప్రయోజనం కోసం అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## ఐదు రోజులు అనేక అభివృద్ధి పనులు

**సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు :** ఈ నెల 29వతేదీ నుంచి 5 రోజుల పాటు సీఎం చంద్రబాబు వరుస కార్యక్రమాలు, పర్యటనల్లో పాల్గొననున్నారు. సెప్టెంబర్ 29వ తేదీన విజయవాడలో ఉదయం ఐగాట కర్మయోగి మిషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జరిగే పల్లె పండుగ కార్యక్రమానికి హాజరవుతారు. 30వ తేదీ విజయవాడలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొంటరు. 24 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 1వ తేదీ 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేస్తారు. 2వ తేదీ మదనపల్లెలో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన తరువాత స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే వార్షిక స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం విజయవాడలో పాల్గొంటారు. 3వ తేదీ విజయవాడలో పాన్ ఐఐటీ సదస్సులో సీఎం పాల్గొంటారు.

# అందరి లెక్కలు తేలుస్తా.

అలా రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత తీసుకొచ్చాం.గతంలో ఎవరూ చేయగలుగుతారా అనుకునే విధానం నుంచి చేయగలం అని చేసి చూపాం. గవర్నమెంటు స్కూళ్లు ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దాం. నాడు--నేడు (మనబడి) కార్యక్రమంతో గవర్నమెంటు బడులను పూర్తిగా మార్చేశాం. ఇంగ్లిష్ మీడియమ్ ప్రవేశపెట్టాం. 3వ తరగతి నుంచి టోఫెల్ శిక్షణ ఇచ్చాం. బైలింగ్వువల్ టెక్సట్ బుక్స్. 6వ తరగతి నుంచే డిజిటలైజ్ బోర్డులు. 8వ తరగతి నుంచే ట్యాబ్‌లు. ఇవన్నీ రావడంతో, గవర్నమెంటు బడుల్లో నో వెకెన్సీ. చివరకు సీటు కోసం ఎమ్మెల్యేల సిఫార్సు చేయాల్సి వచ్చింది. అలా కేవలం మనం మాత్రమే చేయగలిగాం. చేసి చూపించాం.వైద్య ఆరోగ్య రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ఆరోగ్యశ్రీలో 1000 ప్రొసీజర్ల నుంచి 3300 ప్రొసీజర్లకు పెంచాం. పథకంలో వైద్యం ఖర్చును రూ.25 లక్షల వరకు పెంచాం.నాడు--నేడుతో ఆస్పత్రుల రూపురేఖలు మార్చేశాం. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో నో వెకెన్సీ పాలసీ తీసుకొచ్చాం. అన్ని పోస్టులు భర్తీ చేశాం. అందుకే గవర్నమెంటు ఆస్పత్రుల్లో సూపర్ స్పెషలిస్టుల కొరత దేశవ్యాప్తంగా 61 శాతం ఉంటే, అది మన దగ్గర కేవలం 4 శాతం మాత్రమే. గవర్నమెంటు ఆస్పత్రుల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలతో కూడిన మందులు అందుబాటులో ఉంచాం. గ్రామస్థాయిలో విలేజ్ క్లినిక్స్ వచ్చాయి. ప్రతి పీహెచ్‌సీలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్. ప్రతి మండలంలో రెండు పీహెచ్‌సీలు. ఒక్కో పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు. ప్రతి డాక్టర్‌కు కొన్ని గ్రామాల అప్పగింత. ప్రతి మండలానికి ఒక 104 అంబులెన్స్. ఒక డాక్టర్ ఆస్పత్రిలో ఉంటే, మరో డాక్టర్ గ్రామాల్లో వైద్యం చేసే ప్రక్రియ.ఇవన్నీ సాధ్యం చేసి చూపిన ఘనత ఒక్క వైయస్సార్‌సీపీ ప్రభుత్వానిదే.వ్యవసాయ రంగంలోనూ కనీవిని ఎరగని మార్పులు తీసుకొచ్చాం.గ్రామాల్లో ఆర్బీకేలు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశాం. వాలంటీర్లను నియమించాం. లంచం లేకుండా ప్రభుత్వ పథకాలు అందజేశాం.వ్యవసాయంలో రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా ప్రతి ఎకరా ఈ--క్రాప్ చేసి, ప్రతి ఎకరాకు ఉచిత పంటల బీమా అమలు చేసి, ప్రతి ఆర్బీకేలో ఒక అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను పెట్టాం. ఎక్కడైనా గిట్టుబాటు ధర రాకపోతే, ఆ అసిస్టెంట్ అలర్ట్ అయి, జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేసి సీఎం--యాప్ ద్వారా పంటల కొనుగోలు చేయడం జరిగింది.మన 5 ఏళ్ల కాలంలో రెండున్నర ఏళ్లు కోవిడ్. అయినా ఏ రోజూ సాకులు చెప్పలేదు. కారణాలు చూపలేదు. అన్నీ చేశాం. కనీవిని ఎరగని మార్పులు తీసుకొచ్చాం.మన హయాంలో ప్రతి గ్రామంలో సచివాలయంలో మహిళా పోలీస్ ఉండేది. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ ఉండేది. ఈరోజు పరిస్థితి చూస్తే అంతా రివర్స్. అంతా అస్తవ్యస్తం.రూపాయికి చాక్లెట్ కూడా వస్తుందో. లేదో తెలియదు కానీ, 99 పైసలకే విశాఖలో భూములు ఇచ్చేస్తున్నారు.

ప్రతి ఊరిలో మందుతో పాటు, గంజాయి దొరుకుతోంది. గుడి, బడి పక్కన ఇవన్నీ దొరుకుతున్నాయి. అదీ చంద్రబాబు పనితీరు. నాడు గ్రామాల్లో మహిళా పోలీస్ ద్వారా వాటిని నియంత్రించగలిగాం. కానీ ఇప్పుడు యథేచ్ఛగా అన్నీ దొరుకుతున్నాయి.ప్రతి దానికీ లంచం. ఏ సర్టిఫికెట్ కావాలన్నా లంచం ఇవ్వాల్సిందే. అదే నాడు వాలంటీర్లు ఇంటికొచ్చి ఇచ్చే వారు. మరోవైపున ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఎన్నికల్లో పంపించిన బాండ్లు, ఇచ్చిన హామీలు, చేసిన ప్రమాణాలు గుర్తు చేస్తే.. ఓర్చుకోవడం లేదు. గత ప్రభుత్వంలో మనం ఇచ్చిన దాని కంటే మూడు రెట్లు ఎక్కువ ఇస్తామని చెప్పి మోసం చేశారు. ప్రతి ఇంటికి పోయి ఏమన్నారు. జగన్ ఇచ్చేది ఒక రూ.15 వేలు మాత్రమే. అదే చంద్రబాబు వస్తే, ఎంత మంది ఉంటే అంత మందికి రూ.15 వేల చొప్పున ఇస్తాం. నలుగురు ఉంటే రూ.60 వేలు ఇస్తామన్నారు.ఆడబిడ్డ నిధి కింద అమ్మ కనబడితే రూ.18 వేలు. ఇంకా మరో మహిళ కనబడితే ఆమెకు కూడా రూ.18 వేలు. ఇంకా ఎవరైనా పిల్లవాడు కనబడితే రూ.36 వేలు ఇస్తామన్నారు. ఎంత మంది ఉంటే, అంత మందికి రూ.36 వేల చొప్పున ఇస్తామన్నారు.ఇక ఊళ్లలో రైతులు, కండువాతో కనబడితే, జగన్ ఇచ్చేది రూ.13 వేలు మాత్రమే. అదే మేము వస్తే, పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేల చొప్పున ఇస్తామన్నారు.ఇంకా 50 ఏళ్లు దాటిని మహిళలకు నెలకు రూ.4 వేల చొప్పున ఏటా రూ.48 వేలు ఇస్తామన్నారు. అదే జగన్ ఇచ్చింది కేవలం రూ.18,750 మాత్రమే కదా అని ప్రచారం చేశారు.ఇంకా 2024 జూన్ నుంచే అన్నీ అమలు చేస్తామన్నారు. బాండ్లు పంపారు. స్వయంగా సంతకాలు చేశారు. అంతలా మోసం చేశారు. అందుకే ఇప్పుడు వాటిపై ప్రతి ఇంట్లో చర్చించుకుంటున్నారు.ఇంకా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు అమ్ముకున్నారు. అంతులేని అవినీతి.ఇంకా చంద్రబాబుకు లింగ్ లిటిక్‌లు. ఆయనకు రోజూ భజన చేసే మీడియా. ఎల్లో మీడియా. గోబెల్స్‌ను మించి ప్రచారం. నిజం చెప్పాలంటే ఆయన గోబెల్స్‌ను మించి పోయాడు. ఒక అబద్ధాన్ని నిజం అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. సూపర్‌సిక్స్ అమలు చేయకపోయినా అన్నీ చేసినట్లు పచ్చి అబద్ధాలు.

**నిత్యం ప్రచారం :** ఇక విశాఖ గురించి నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.మన హయాంలో ఏం చేశామనేది మీ అందరికీ తెలుసు.భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం. అదానీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రక్రియ. ఏకంగా 1.30 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇచ్చాం.
కేజీహెచ్ బాగు పడింది కూడా ఒక్క మన హయాంలోనే.చివరకు ఎవరూ పట్టించుకోని ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధులకు పరిష్కారంగా హీర మండలం నుంచి రూ.600 కోట్లతో తాగునీరు సరఫరా చేశాం.ఇంకా ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేశాం.అక్కడ ఎక్కడ, ఏ అభివృద్ధి అయినా జరిగింది కేవలం ఒక్క మన వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే.కాబట్టి, మనం చేసిన మంచి మనకు వెన్నంటి ఉంటుంది. దేవుడి దయ వల్ల, మనకు మంచే జరుగుతుంది. ప్రజల్లోకి మనం ఇంకా వెళ్లాలి. చంద్రబాబు ఏనాడూ ప్రజాస్వామ్యాన్ని ఖాతరు చేయడు. మనకు తెలుసు. విశాఖలో మేయర్‌ను మార్చేశాడు. కాబట్టి ఇప్పుడు కూడా స్థానిక ఎన్నికలు సాఫీగా జరగనివ్వడు.చంద్రబాబు అధికార దుర్వినియోగం అక్రమాలు ఎలా ఉంటాయని చెప్పడానికి నంద్యాల ఉప ఎన్నిక ఒక ఉదాహరణ. కానీ, ఆ తర్వాత ఏం జరిగింది? అంతకు ముందు ఉప ఎన్నికలో అన్యాయం చేసి చంద్రబాబు గెల్చాడు. ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో మనం 35 వేలకు పైగా మెజారిటీతో గెల్చాం.మన హయాంలో ఏరోజూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. పోలీసులను ఉపయోగించుకోలేదు.మనం చిత్తశుద్ధితో పని చేశాం. చెప్పినవన్నీ అమలు చేశాం. అందుకే మనం ఆధారపడింది పథకాల అమలు మీద. బటన్ నొక్కడం మీద.
-అదే చంద్రబాబు చేసిన మంచి లేదు. కాబట్టి, ఆయన మొత్తం పోలీసులపై ఆధార పడతాడు. అక్రమ పద్ధతులు అవలంబిస్తాడు. గీతం వర్సిటీ. 55 ఎకరాల భూమి. కబ్జా చేశారు. దాని విలువ కనీసం రూ.5 వేల కోట్లు.
దాన్ని అడ్డగోలుగా నచ్చిన వారికి, లోకేష్ తోడల్లుడికి ఇచ్చేశారు.ఆ స్థాయిలో బరి తెగించారు. అంత అవినీతి ప్రభుత్వం ఇది. అయితే ఇవి ఊర్కే ఎక్కడికి పోవు. తప్పకుండా చుట్టుకుంటాయి. పాపాలు ఎక్కడికి పోవు. కచ్చితంగా అనుభవిస్తారు.ఎన్నికల్లో గట్టిగా పని చేయండి. పార్టీ మీకు పూర్తిగా తోడుగా ఉంటుంది.ఏ పోలీస్ అయినా దౌర్జన్యం చేస్తే.. ఒక్కటే చెప్పండి. మూడేళ్ల తర్వాత మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు మేమేమిటి అన్నది 5 ఏళ్లు చూపుతాం అని చెప్పండి.పోలీసుల దౌర్జన్యాలను డిజిటల్ డైరీలో రాయండి. మనం రాగానే, దాన్ని తెరిచి చర్య తీసుకుంటాం అని చెప్పండి.ముందు పోలీసులకు విజ్ఞప్తి చేయండి. అప్పటికి వినకపోతే, డిజిటల్ డైరీలో ఎంట్రీ చేయండి. ఆ తర్వాత సినిమా చూపుదాం. జగన్ 2.ఓ లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం.విశాఖలో తొలిసారిగా నీటి ఎద్దడి. పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉంటే మరో 75 టీఎంసీల నీరు స్టోర్ చేయొచ్చు. కానీ, చంద్రబాబు దాని ఎత్తు తగ్గించారు.ఒకవైపు అలా గోదావరి నీరు పోగొట్టుకుని, మరోవైపు విశాఖలో మూడు రోజులకు ఒకసారి కూడా నీరివ్వడం లేదు. మనం ప్రజల వద్దకు పోదాం. వారి సమస్యలపై పోరాడతాం.ది నాయకులు, కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలు. అందుకే గట్టిగా నిలబడండి. పోరాడండి. మీ అందరికీ పార్టీ పూర్తి తోడుగా ఉంటుంద"ని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు

# డీఎస్సీ-2025 స్కామ్‌పై సీబీఐ విచారణ జరిపించండీ

**మొదటి పేజీ తరువాయి**

దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా, నాలుగు పాయింట్ల ఆధారంగా డీఎస్సీలో అక్రమాలు చోటు చేసుకున్నాయి.మొట్టమొదట రెండు ఫంక్షన్లు ఒకే వ్యక్తి చేతికి అప్పగించడం. ప్రశ్నపత్రం తయారీ, పరీక్ష నిర్వహణ రెండూ ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారు. దీంతో స్కామ్ ప్రారంభం అయింది. రెండోది మొత్తం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల చేతిలో పెట్టారు. అలా పని చేస్తున్న నవీన్ అనే వ్యక్తికి కృష్ణా జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ వచ్చినా, అతడికి ఉద్యోగం ఇవ్వలేదు. తన పేరు తొలి మెరిట్ లిస్ట్‌లో చూపి, ఆ తర్వాత లిస్ట్‌లో పేరు తొలగించారు. అతడి లాగిన్ ఐడీ బ్లాక్ చేశారు. కాల్ లెటర్ కూడా పంపలేదు. దీంతో అతడు ప్రభుత్వానికి లేఖ రాయడమే కాకుండా, కోర్టుకు కూడా వెళ్లాడు. అంటే ఒక స్కామ్‌ను కవర్ చేయడానికి ఎన్ని అగచాట్లు పడుతున్నారు. అనేది తెలియడంతో పాటు, లీకేజీ వ్యవహారం బట్టబయలైంది. స్పోర్ట్స్ కోటా పేరుతో అడ్డగోలుగా జీఓలు ఇచ్చారు. గతంలో ఉన్న జీఓలు రద్దు చేసి కొత్తగా.. జీఓ నెం: 4, 47 అని చెప్పి, రెండు కొత్త జీఓలు తెచ్చి, వాటి ద్వారా పరీక్ష రాయాల్సిన అవసరం లేకుండా ఉద్యోగాలు ఇచ్చారు. ఆ తర్వాత 372 ఉద్యోగాలు ఆ జీఓల పేరుతో ఇచ్చారు. ఆ రిక్రూట్‌మెంట్ పూర్తి కాగానే మళ్లీ మూడు జీఓలు తెచ్చారు. జీఓ నెం: 23, 25, 56 తెచ్చారు. దాని ప్రకారం మళ్లీ పరీక్ష ఉండాలని నిబంధన పెట్టారు. మరి ఇక్కడ 372 మందికి ఎలా ఉద్యోగాలు ఇచ్చారన్న దానికి సమాధానం లేదు. ఫేక్ సర్టిఫికెట్లు. ఏరకంగా నారా లోకేష్ తోడల్లుడు, విశాఖ ఎంపీ భరత్ దొంగ సర్టిఫికెట్లు ఇచ్చాడో చూశాం. జరగని గేమ్స్ జరిగినట్లు చూపారు. అలాగే ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన ఎమ్మెల్యే కూన రవికుమార్.. దాదాపు 38 ఉద్యోగాలకు సంబంధించి, సర్టిఫికెట్లు ఇచ్చారనేది కూడా చెప్పాం. ఇంకాసాఫ్ట్‌బాల్ అసోసియేషన్లకు సంబంధించి కొన్ని జిల్లాలో సెక్రటరీలకు, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చారు అనేవి కూడా చెప్పాం.

డీఎస్సీ ఉద్యోగాలకు సంబంధించి బేరసారాలపై ఆడియో, వీడియో కూడా బయటకు వచ్చింది. అందులో క్లియర్‌గా ఫోన్ నెంబర్ కనిపిస్తున్నా, ఆ వ్యక్తి గురించి ఎఫ్ఐఆర్‌లో రాయలేదు.
కేవలం సస్పెక్ట్ అని మాత్రమే రాశారు. అరెస్టు కూడా చేయకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు. అయినా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు.

సెప్టెంబరు 21న శాప్ ఆఫీస్ వద్ద శాంతియుత నిరసన వ్యక్తం చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముందుగానే సమాచారం ఇచ్చారు. అనుమతి కోరుతూ లెటర్ కూడా రాశాడు. కానీ, ఆరోజు ఏం జరిగింది. అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎలా కుట్ర చేశారో చూశాం.

టీచర్లు కాని టీచర్లను పిలిపించి, ప్యారలల్‌గా ధర్నా చేయించాడు. నిజానికి వారు చదువు చెప్పే గురువులు కాదు. దొంగ సర్టిఫికెట్లతో, ఏ పరీక్ష రాయకుండా ఉద్యోగాలు పొందిన వారు. అందుకే వారు టీచర్లు కానీ టీచర్లు. వారిని పిలిపించి, కావాలని శాప్ ఆఫీస్ వద్ద గొడవ చేయించారు. అంతే కాకుండా టీడీపీ గుండాలను కూడా అక్కడికి రప్పించారు. వారంతా కలిసి మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులపై దారుణంగా దాడి చేశారు. అసలు వారంతా ఎవరో చూడండి. వీరు గతంలో సాక్షి ఆఫీస్‌పై దాడి చేసింది కూడా వీరే. అంత దారుణంగా దాడి చేసినా, వారిపై ఎలాంటి చర్యలు లేవు. వారిపై కేసులు నమోదు చేయలేదు. అందుకు పూర్తి భిన్నంగా, రివర్స్‌లో మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులపై కేసు పెట్టారు.ఎంత దారుణంగా ఆ కేసులు పెట్టారంటే..
హత్యాయత్నం కేసులు. ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులు పెట్టారు. ఇప్పటికే 350 మందిపై కేసులు పెట్టారు. ఆ జాబితా ఇంకా పెరుగుతోంది. ఇంకా రాత్రి వేళల్లో ఇళ్లపై బడి అరెస్టులు చేస్తున్నారు. అయితే అదృష్టవశాత్తూ.. కోర్టులు వాటిని తప్పు పడుతున్నాయి. దీని వల్ల సామాన్యులు బ్రతుకుతున్నారు.మరోవైపు మొన్నటి శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేశారు. వాటిపైనా కోర్టులు స్పందించాయి. శాంతియుత నిరసన వ్యక్తం చేస్తుంటే, రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేస్తారని నిలదీశాయి. తప్పు చేసింది మీరు. ప్రశ్నించే హక్కు లేదా? దాన్ని కూడా కాల రాస్తారా? ఇంత దిక్కుమాలిన ప్రభుత్వం ప్రపంచంలోనే ఉండదేమో.. మా ఈ యుద్ధం కొనసాగుతుంది. ఇందులో న్యాయం, ధర్మం తప్పకుండా గెలుస్తుంది.

విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. దీనిపై సీబీఐ విచారణ జరగాలి. కనీసం అప్పుడైనా మన రాష్ట్రంలో పిల్లలకు, నిరుద్యోగులకు పరీక్షల మీద విశ్వాసం ఏర్పడుతుంది. పోటీ పరీక్షలు పారదర్శకంగా జరుగుతాయన్న నమ్మకం కలుగుతుంది. ఆ దిశలో మా డిమాండ్ కొనసాగుతోందని "వైఎస్ జగన్ అన్నారు.

# అమరావతిలో అద్భుత నేత్ర వైద్య కేంద్రం

ప్రపంచస్థాయి కేంద్రంగా ఎదగాలని కోరారు.పేదలకు కంటి వైద్యం అందించడంలో ఎల్వీ ప్రసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని సీఎం పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల్లో 319 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోందన్నారు. డిజిటల్ హెల్త్ ఐ ప్రొఫైల్ ద్వారా ప్రజలకు సకాలంలో చికిత్స అందించేలా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. అమరావతిలో ఐ అండ్ బ్రెయిన్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న జీఎన్ రావు, జాస్తి వెంకట్‌లను సీఎం అభినందించారు.

**క్వాంటం కేంద్రంగా అమరావతి:** ఇప్పుడు అమరావతి గురించి దేశం అంతా మాట్లాడుతోందని...మన ప్రజా రాజధానిని ప్రపంచం కూడా గుర్తిస్తోందని సీఎం అన్నారు. నోపోల్ సిటీ, బ్లూ-గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ, కార్బన్ న్యూట్రల్, డీప్‌టెక్ క్యాపిటల్‌గా అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దడంతో పాటు విస్తృతంగా హరిత ప్రాంతాలను అభివృద్ధి చేసి, గ్రీన్ ఎనర్జీని వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఐటీ తర్వాత క్వాంటం కంప్యూటింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు అవుతోందన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ సంస్థల భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యం కలిగిన క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 21 క్వాంటం స్టార్టప్‌లు అమరావతిలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఐదు క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు మూడు క్యూబిట్ కంప్యూటర్లను తయారు చేశాయని పేర్కొన్నారు. అక్టోబరు 3న వివిధ విశ్వవిద్యాలయాల్లో క్వాంటం కంప్యూటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

**రాజధానిలో రూ.50 వేల కోట్ల పనులు :** అమరావతిలో ప్రస్తుతం సుమారు రూ.50 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్లు, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక మౌలిక వసతులు రానున్నాయని చెప్పారు. విట్, ఎస్ఆర్ఎం, అమృతానందమయి సంస్థలు ఇప్పటికే వచ్చాయని, త్వరలో బిట్స్ పిలానీ క్యాంపస్, ఎక్స్‌ఎల్ఆర్ఐ వంటి సంస్థలు కూడా రానున్నాయని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ, పరిశోధన, ఆరోగ్యం, మానవ అభివృద్ధికి కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని సీఎం చెప్పారు. హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌లో భాగంగా బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు వస్తున్నాయని తెలిపారు. ఏఐ, ల్యాబొరేటరీ ఆటోమేషన్, ఎక్స్‌పెరిమెంటల్ బయాలజీ, క్వాంటం బయో వ్యాలీగా అమరావతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులను సీఎం మరోసారి అభినందించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ, రైతుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అమరావతిలో బ్యాంకింగ్ స్ట్రీట్ ద్వారా ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా రాజధాని రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

**అక్టోబరు 3న పాన్-ఐఐటీ సదస్సు :** అక్టోబరు 3న విజయవాడలో పాన్-ఐఐటీ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. దేశంలోని వివిధ ఐఐటీల్లో చదివి ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిన నిపుణులు ఈ సదస్సులో పాల్గొని మేధోమథనం చేయనున్నారని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పాన్-ఐఐటీ పనిచేస్తోందన్నారు. భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు అమరావతి కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలు, పరిశోధనలకు గమ్య స్థానంగా రాజధాని నిలవాలని ఆకాంక్షించారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కంటి వైద్యం, పరిశోధన, చికిత్స, శిక్షణలో ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదగాలని కోరారు. సాంకేతికత, అవకాశాలను యువత అందిపుచ్చుకుని ఆకాశమే హద్దుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు జి.ఎన్ రావు తదితరులు హాజరయ్యారు.

# బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి..

ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగా యని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికా రులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వ డం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓ టర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.



భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా జిల్లాలో

# 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు



❖ అత్యవసర సమాచారం కోసం 08672-252399కు ఫోన్ చేయాలి: కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, డిప్రెషన్ ప్రభావంతో కృష్ణా జిల్లాతో పాటు కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలకు తక్షణ సమాచారం, సహాయం అందించేందుకు మచిలీపట్నం లోని జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, డి.కె. బాలాజీ తెలిపారు.భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం డిప్రెషన్ పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉంది. అనంతరం ఉత్తర ఆంధ్రప్ర దేశ్–దక్షిణ ఒడిశా తీర ప్రాంతం వైపు కదిలి, సెప్టెంబరు 23 రాత్రి నుంచి 24వ తేదీ తెల్లవారుజాము మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో సెప్టెంబరు 22 నుంచి 25వ తేదీ వరకు కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అత్యవసర సమాచారం కోసం ఫోన్ చేయాలిభారీ వర్షాలు, నీటి నిల్వలు, వరద పరిస్థితులు, ఇతర అత్యవసర సమస్యలకు సంబంధించిన సమాచారం లేదా ఫిర్యాదులను ప్రజలు 08672-252399 నంబర్‌కు తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే సమాచారాన్ని నమోదు చేసి సంబంధిత అధికారులకు వెంటనే చేరవేసి అవసరమైన చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ నిరంతరాయంగా పనిచేసేలా సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించారు.

ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు, సమాచారాన్ని సమయంతో సహా నమోదు చేసి తదుపరి షిఫ్ట్ సిబ్బందికి అప్పగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలిభారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డి.కె. బాలాజీ సూచించారు. జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ప్రజలు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు వర్షాలు, వరద పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు.

## మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

❖ రూ.8 వేల కోట్ల పెట్టుబడి.. 10 వేల మందికి ఉపాధి అవకాశాలు

❖ మచిలీపట్నంలో ఒక ప్రకటనలో తెలియపరిచిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం ప్రజాభూమి, ప్రతినిధి

మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డు కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సుమారు రూ.8 వేల కోట్ల భారీ పెట్టుబడితో బందరు పోర్టు కేంద్రంగా యుద్ధనౌకల తయారీ, మరమ్మతుల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.గోవా వెలుపల తొలిసారిగా ఇంతటి భారీ మెగా డిఫెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు కావడం మచిలీపట్నం ప్రాంతానికి కీలక పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.ప్రాజెక్టు ఏర్పాటుకు మచిలీపట్నం పోర్టు పరిధిలో దాదాపు 400 ఎకరాల భూమిని కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక యుద్ధనౌకల తయారీతో పాటు నౌకల మరమ్మతుల కేంద్రంగా ఈ ప్రాజెక్టు అభివృద్ధి చెందనుంది.మచిలీపట్నంలో షిప్‌యార్డు ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు రాష్ట్ర కేబినెట్‌కు మంత్రి కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డుకు కేబినెట్ ఆమోదం..

## ఎంపీ వల్లభనేని బాల సౌరి హర్షం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :



మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గోవా షిప్‌యార్డు లిమిటెడ్ ఆధ్వర్యంలో భారీ రక్షణ, నౌకా నిర్మాణ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి హర్షం వ్యక్తం చేశారు. ఈ కీలక ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కేబినెట్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సుమారు రూ.8,000 కోట్ల పెట్టుబడితో మచిలీపట్నం పోర్టు కేంద్రంగా గోవా షిప్‌యార్డు ఏర్పాటు కానుండటం నియోజకవర్గ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి కీలక పరిణామమని బాలశౌరి పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా సుమారు 3,000 మందికి ప్రత్యక్షంగా, 5,000 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.గోవా షిప్‌యార్డు లిమిటెడ్ చేపట్టనున్న ఈ విస్తరణ ప్రాజెక్టు మచిలీపట్నాన్ని రక్షణ, నౌకా నిర్మాణ రంగంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమైన ముందడుగు అని ఎంపీ పేర్కొన్నారు. భారత నౌకాదళం, కోస్ట్‌గార్డ్ అవసరాలకు అనుగుణంగా నౌకల నిర్మాణం, మరమ్మతుల కార్యకలాపాలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని తెలిపారు.భారీ పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పారిశ్రామిక కార్యకలాపాలు పెరగడంతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాల విస్తరణకు అవకాశం ఏర్పడుతుందని బాలశౌరి పేర్కొన్నారు.

## పదవీ విరమణ చేస్తున్న ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం







ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పదవీకాలం పూర్తిచేసుకుని పదవీ విరమణ చేస్తున్న ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. బుధవారం మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి,అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు,నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పాల్గొని ప్రజాప్రతినిధులను సత్కరించారు.మోపిదేవి ఎంపీపీగా సేవలందించిన రావి దుర్గావాణి,చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక,మోపిదేవి జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ,పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను అభినందించారు. స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన ప్రజాప్రతినిధుల సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ చేసినప్పటికీ ప్రజా జీవితంలో వారి అనుభవం,సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం,మంగినపూడి విజయ గణపతి దర్శనం తాత్కాలికంగా నిలిపివేత

❖ వాయుగుండం ప్రభావం...వాతావరణం అనుకూలించే వరకు బీచ్‌కు భక్తులు రావొద్దు





మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తీర ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు అననుకూలంగా మారిన నేపథ్యంలో మంగినపూడి సాగర తీరంలో కొలువుదీరిన 63 అడుగుల విజయ గణపతి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సాగర తీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు పూర్తిగా అనుకూలించే వరకు భక్తులు మంగినపూడి బీచ్‌కు రావద్దని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సొంత వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున పరిస్థితిని అర్థం చేసుకుని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు.వాయుగుండం ప్రభావంతో తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితి తప్ప ప్రయాణాలు చేయవద్దని, సముద్ర తీర ప్రాంతాలు, వాగులు, కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచించారు.భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు, బలహీనమైన నిర్మాణాలకు దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో సంచరించకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని నిర్వాహకులు తెలిపారు.




పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వర్షపు నీటితో రహదారులు జలమయమయ్యే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప వాహనాలతో బయటకు రావద్దని సూచించారు. ఇప్పటికే మంగినపూడి వైపు బయలుదేరిన భక్తులు సైతం పరిస్థితులను గమనించి ప్రయాణాన్ని నిలిపివేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వాతావరణం అనుకూలించిన తర్వాత ప్రకటనవిజయ గణపతి దర్శనాలను తిరిగి ప్రారంభించే తేదీ, సమయాన్ని వాతావరణ పరిస్థితులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమన్వయం చేసుకుని ప్రకటిస్తామని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. దర్శనాలు పునఃప్రారంభమైన తరువాతే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని భక్తులకు విస్తృతంగా తెలియజేయాలని మీడియా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులను నిర్వాహకులు కోరారు.

వాయుగుండం ప్రభావం తగ్గే వరకు ప్రజలు అత్యవసర ప్రయాణాలను మాత్రమే చేపట్టి అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశామని, వాతావరణ పరిస్థితులు చక్కబడిన వెంటనే తదుపరి కార్యక్రమాలపై అధికారిక సమాచారం అందిస్తామని సాగర తీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.



## శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో చోరీ

### హుండీ పగులగొట్టి వేలాది రూపాయలు దోచుకొన్న దుండగులు

### సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక దర్యాప్తు చేపట్టిన కొత్తపేట పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ అమ్మవారి శక్తి పీఠంలో బుధవారం తెల్లవారు జామున జరి గిన ఓ దొంగతనం సంచనం సృష్టిం చింది. సంఘటన స్థలానికి పరు గులు తీసిన పోలీసులు ప్రాధమిక దర్యాప్తు చేపట్టారు. పోలీసుల సమాచారం, సేకరించిన వివరాలు ప్రకారం సీ వీ ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి తూర్పు దిక్కున ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో ఉన్న భక్తుల కానుకల హుండీ ని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి దానిలోని వేలాది రూపాయల కానుకలు ఎత్తుకెళ్లారు. చోరి జరిగిన విషయాన్ని గుర్తించిన పూజారి శక్తి పీఠం పీఠ ధిపతులు శ్రీశ్రీశ్రీ కరుణానంద స్వామి కి సమాచారం అందించారు. అయన కొత్తపేట పోలీసులకు చెప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. సంఘటన స్థలానికి చేరుకొన్న సీ ఐ కొండలరావు, క్రైమ్ ఎస్ ఐ హరి ప్రసాద్ నేరం జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. శక్తి పీఠంలో ఉన్న సీ సీ కెమెరాల పుటేజలని పరిశీలించి దొంగలు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. శక్తి పీఠం ట్రస్ట్ కార్యదర్శి ఎస్ జ్ఞానేశ్వర్ పిర్యాదు మేరకు పోలీసులు బుధవారం ఉదయం కేసు నమోదు చేశారు. కాగా గుడి ప్రాంగణంలో తాళాలు పగుల కొట్టకుండా గుడిలోకి దొంగలు రాగలిగిన మార్గాల పై పోలీసులు ద్రుష్టి సారించారు. హుండీ పగులకొట్టడానికి దొంగలు వాడిన సుత్తులు, శానం, పరికరాలు సంఘటన స్థలంలోనే వదిలేసి పరారయ్యారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు సేకరించారు.

## అవనిగడ్డ వైసీపీ కార్యాలయంలో ఘనంగా యువనేత సింహాద్రి వికాస్ పుట్టినరోజు వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు తనయులు యువనేత సింహాద్రి వికాస్ పుట్టినరోజు సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ బాబు వారి తనయులు యువనేత సింహాద్రి వికాస్ అనంతరం స్వీట్ పంచారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ విభాగాల్లోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని సింహాద్రి వికాస్ ని శాలువాతో పూలమాలలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎడ్లంకను స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతాం :దోవా గోవర్ధన్

### రోడ్డుపై ముళ్ళకంప తొలగించిన గ్రామ యువత



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక ద్రుష్టితో రోడ్డుకు ఇరువైపుల అడ్డుగా పెరిగిన ముళ్ళకంపను దోవా గోవర్ధన్ ఆద్యర్యంలో గ్రామస్థుల తొలగించారు. రాకపోకలకు అడ్డుగా ముళ్ళ కంప ఉండటంతో గ్రామంలోని యువకులను చైతన్య పరిచి బుదవారంశస్వచ్ఛందంగా శ్రమదానం చేసారు. పంచాయతీ నిదుల కొరత ద్రుష్టిలో ఉంచుకుని తమ గ్రామాన్ని తామే స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని తెలిపారు. ఇకపై వారానికి రెండు మూడు రోజులు ఈ స్వచ్ఛ ఎడ్లంక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలిగిల బాబురావు, నలిగిల ఆనంద్, తెనాలి సుధాకర్, కర్ర నాగమల్లి, నలిగిల వాసు, మాతంగి కనకరాజు, మునిపల్లి తప్పరు, దావా బసవకోటయ్య, నలిగిల వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 24 సెప్టెంబరు 2026


## పెరుగుతున్న గోదావరి వరద.
## అధికార యంత్రాంగాన్ని ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించిన తాసిల్దార్ శ్రీనివాస్.

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**



పెరుగుతున్న గోదావరి వరద, ఉప్పొంగుతున్న వాగులు వంకలు దృష్టిలో పెట్టుకొని నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగానికి సహక రించాలని వేలేరుపాడు తాసిల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదితో పాటు దాని ఉపనదులలో భారీగా వరద నీరు ప్రవహిస్తోం ది. దీనివల్ల గోదావరి నదిలో నీటి మట్టం నిరంతరం పెరుగుతూ ఉంది. తాజా వరద అంచనాల ప్రకారం, భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం (26 సెప్టెంబర్) ఉదయం తెల్లవారు జామున మొదటి హెచ్చ రిక స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. అనంతరం (27 సెప్టెంబర్) రెండవ హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేయబడింది. ఈ నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ అత్యంత అప్రమత్తం గా ఉండాలనారు. గోదావరి నది ఒడ్డున ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు వృద్ధుల విష యంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వరద నీటితో మునిగిపోయిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, వాగులు, ఇతర జలమార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించ వద్దని, జాలరులు చేపల వేటకు నది లోనికి వెళ్ళరాదనారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే వెంటనే సంబంధిత మండల తహసీల్దార్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9014102968కి కాల్ చేయవచ్చునన్నారు. సదరు విషయము లో ప్రజలను అప్రమత్తత చేసే విషయంతో పాటు వరద సమయానికి ముందే సంబంధిత మండల శాఖాధికారులు పైన తెలియజేసిన విషయములలో తగు చర్యలు చేపట్టవల సిందిగా తహసిల్దార్ కోరారు.

## జోరు వానలో గణేష్ నిమజ్జనోత్సవాలు.
### -డప్పు డాన్సులు మేళతాళాలతో ఊరేగింపులు.



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**

వేలేరుపాడు మండలం రుద్రం కోట గ్రామంలోని పవిత్ర గోదావరి నది లో బుధవారం జోరు వానను సైతం లెక్కచేయకుండా కోలాహలంగా గణేష్ ల నిమజ్జోత్సవాలు నిర్వహించారు. ఈనెల 14న పలు గ్రామాల్లో కొలువుతీరిన గణనాథులను తొమ్మిది రోజులు పాటు పూజించి ఆఖరి రోజు బుధవారం ఆ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి గణనాథులను వివిధ వాహనాలలో డప్పు డాన్సులు నేల తాళాలు మంగళ వాయిద్యాలు డిజె సౌండ్స్తో కోలాహలంగా ఊరేగించి రుద్రంకోటలోని పవిత్ర గోదావరి నదిలో నిమజ్జోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విధంగా శివకాశిపురం, భూదేవి పేట, పూచిరాల కాలనీ, బుర్రతోగు, ఎర్రబోరు తదితర గ్రామాలలో పూజలు అందుకు న్న గణనాథులను ఆయా భక్త కమిటీల ఆధ్వర్యంలో ఊరేగింపులు, నిమజ్జనాలు నిరవదికంగా కొనసాగించారు. ఈ విధంగా జరిగిన ఊరేగింపులు నిమజ్జనోత్సవం లో ఏ విధమైన అసౌకర్యా లు జరగకుండా భక్త కమిటీలతో పాటు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించారు.

## కూటమి స్ఫూర్తితో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి
### -62 డివిజన్ల నాయకులతో జనసేన సన్నాహక సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కూటమి స్ఫూర్తిని కాపాడాలని ఏలూరు పార్లమెంటరీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో 62 డివిజన్ల ముఖ్య నాయకులతో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని, మూడు పార్టీల సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గతంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి స్థానిక పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, ఎదురైన సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహకాలను వేగవంతం చేస్తామని రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, కస్తూరి సాయి తేజస్విని, దోనేపూడి లోవరాజు, కావూరి వాణిశ్రీ, వీరంకి పండు, నగిరెడ్డి కాశీ నరేష్ తదితర నాయకులు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

వినాయక చవితి సందర్భంగా ఏలూరు శనివారపు పేటలోని కట్టా సుబ్బారావు తోటలో శాతవాహన నగర్, శ్రీరామ్ నగర్, కట్టా సుబ్బారావు తోట, విద్యానగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్ర సాద్, ఏ ఎం సి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, అడ్వైజరీ బోర్డు డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు, క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి వాసు, డివిజన్ ఇంచార్జ్‌లు రెడ్డి రామకృష్ణ, చేకూరి గణేష్, కో డివిజన్ ఇంచార్జ్ కడిమి రమేష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి
### -అక్టోబర్ 4న రాజమండ్రి సదస్సుకు తరలిరావాలి: డి.దయాని



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ అక్టోబర్ 4న రాజమండ్రిలో జరిగే రాష్ట్ర సదస్సుకు ఉద్యోగులంతా తరలిరావాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.దయాని పిలుపునిచ్చారు. బుధవారం అల్లూరి సత్యనారాయణ భవన్‌లో సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దయాని మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి అందరినీ రెగ్యులర్ చేయా లని, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు డీఏ, హెచ్ఆర్ఏతో పాటు మినిమం టైమ్ స్కేల్ అమ లు చేయాలని కోరారు. ఫెడరేషన్ జిల్లా నాయకులు డీఎన్‌వీడీ మాట్లాడుతూ అక్టోబర్ 4న జరిగే సదస్సులో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంజలి, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నరేంద్ర మోదీ ఇచ్చిన
## 10% లో కాపులకు 5% రిజర్వేషన్లను అమలు చేయాలి
### కాపు ఉద్యమ నేత పులి శ్రీరాములు డిమాండ్.

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.**



ప్రధాని నరేంద్ర మోది అగ్రవర్ణాల పేదలకు ఇచ్చిన 10% రిజర్వేషన్లలోకాపులకు ఇస్తామ న్న 5% రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాల ని కాపు ఉద్యమ నేత, కాపుసంక్షేమ సేవాసంఘ రాష్ట్ర అద్యక్షులు పులి శ్రీరాములు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తియైనప్పటికీ కాపులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. కాపు కార్పోరేషన్ కు నిధులు విడుదల చేయాలని, రాష్ట్రంలో 500 కాపు సామాజిక భవన్ లు నిర్మించాలని, జిల్లా కేంద్రాలలో కాపు కళ్యాణమండపాలు నిర్మించాలని పులి శ్రీరాములు కోరారు. కూటమి ప్రభుత్వ పాలనలో రెండు సంవత్సరాలు ఎదురుచూశా మని, ఇంతవరకూ కాపులకు ఇచ్చిన హామీల అమలుకు ఎటువంటి స్పందన లేదన్నారు. అయినా ముందుగా నిర్ణయించిన ప్రకారం కూటమి పార్టీలకు 2029 వరకూ మద్దత్తు ఇస్తామని ,అప్పటికీ కాపులకు న్యాయం జరగకపోతే తగు కార్యాచరణ చేపడతామని పులి శ్రీరాములు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వేదమంత్రాల నడుమ శీతామణి గణపతి నిమజ్జనం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

స్థానిక వేద పాఠశాలలో నిర్వహించిన శ్రీ చిశీతామణి గణపతి నవరాత్రుల ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఉదయం స్వామివా రికి నిత్య పూజలు, పంచామృతాభిషేకం, స్నపన, విశేష అలంకరణ, హోమం, పూర్ణా హుతి తదితర కార్యక్రమాలను వేద పండి తులు నిర్వహించారు. అనంతరం వేదమం త్రోచ్చారణల మధ్య గ్రామోత్సవం నిర్వహిం చి, నిమజ్జనోత్సవాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఘన పాఠీలు, వేద విద్యా ర్థులు, పాఠశాల సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరులో ప్రశాంతంగా వినాయక నిమజ్జనోత్సవం
### పోలీసుల ముందస్తు చర్యలతో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



వినాయక చవితి నిమజ్జనోత్సవం సందర్భంగా ఏలూరులో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాలను ప్రశాం తంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్ష ణలో ఏలూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రామ కృష్ణ, ఎస్ఐ సుధాకర్, రూరల్ ఎస్ఐ వి. వెంకటేశ్వరరావు తదితరులు ముందస్తు చర్యలు చేపట్టారు. సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీ నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ మళ్లిం పులు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికే డ్లు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రతా సూచనలు చేశారు. తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదని పోలీసులు సూచించారు. మద్యం సేవించి నీటి ప్రాంతాలకు రావద్దని, పోలీసుల సూచనలు పాటిస్తూ ఉత్సవ కమిటీలు సహక రించాలని కోరారు. పోలీసుల ముందస్తు చర్యలు, సమన్వయంతో ఏలూరులో వినాయక నిమజ్జనోత్సవం ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది.

## వినాయక నిమజ్జనంలో భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించాలి
### ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**



సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీ నిర్వహించి, ట్రాఫిక్ మళ్లింపులు చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమ త్తంగా వ్యవహరిస్తున్నారు. వాగులు, కాలువ లు, నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను ఆలయ కమిటీ వారికి తెలి యపరుస్తున్నారు. నిమజ్జన వేడుకలు జరిగే రద్దీ ప్రాంతాలు, నీటి వనరుల వద్ద తల్లి దండ్రులు తమ పిల్లలను ఎట్టి పరిస్థితులలోనూ ఒంటరి గా వదలకూడదు, వారి చెయ్యి పట్టుకుని దగ్గరే ఉంచుకోవాలని సూచిస్తున్నారు. వాగు లు, కాలువలు , నదుల వద్ద నీటి ప్రవాహం , లోతు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు ప్రజలు, ముఖ్యంగా యువకులు దూరంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన బారికేడ్లు మరియు హెచ్చరిక బోర్డులను దాటి నీటిలోకి వెళ్లకుండా తగిన జాగ్ర త్తలు తీసుకొన్నారు. విగ్రహాల ఊరేగింపులు ,నిమజ్జన సమయంలో అధిక రద్దీ ఏర్పడుతుం ది కాబట్టి, తోపులాటలకు గురికాకుండా సం యమనం పాటించాలని తెలియపరిచారు. నిమజ్జన ఘాట్ల వద్ద భద్రత కోసం విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు మరియు వాలంటీర్ల సూచనలను తూచా తప్పకుండా పాటించాల న్నారు. నిమజ్జన వేడుకల్లో పాల్గొనేవారు లేదా వాహనాలు నడిపేవారు మద్యం సేవించి నీటి వద్దకు రావడం అత్యంత ప్రమాదకరమైనం దున మద్యానికి దూరంగా ఉండాలని సూచన లు చేశారు.

భారీ విగ్రహాల ఊరేగింపు సమ యంలో వేలాడుతున్న విద్యుత్ తీగల పట్ల ఆపరేటర్లు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అత్యవస ర పరిస్థితి తలెత్తితే లేదా ఎవరైనా నీటిలో మునిగిపోతున్న ట్లు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా రెస్క్యూ సిబ్బందికి సమాచా రం అందించాల ని చెప్పారు. ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ప్రజలు పోలీసు యంత్రాంగానికి పూర్తిస్థాయి లో సహకరించి, నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.

### ఉద్యోగుల, ఇతర పింఛన్ దారుల కుటుంబంలో
## పొరబాటున కలిసిన అర్హులు అందరికీ పింఛన్లు ఇవ్వాలి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



నిరుపేద కుటుంబానికి చెంది, అన్ని అర్హతలు కలిగి ఉన్న సామాజిక పింఛన్ల కోసం దరఖా స్తు చేసుకున్న వారికి అందరికీ నూటికి నూరు శాతం సంతృప్తి పొందేలా, తద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా సామాజిక పింఛన్లు ఇవ్వాలని ఆ దిశగా సీఎం చంద్రబా బు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అన్ని విధాల అర్హులైనప్పటికీ కొందరి పేర్లు ఇప్పటికే పింఛన్ పొందుతున్న వారి కుటుంబంలోనూ, మరికొందరి పేర్లు వివాహం చేసుకుని వెళ్లిపోయిన కుమార్తె, ఆమె భర్త ఉద్యోగి అయితే ఆ కుటుంబం లోనూ కలిసిపోవడంతో కొందరికి పింఛన్లు అందకుండా అన్యాయం జరుగుతుంది. కొడు కు ఉద్యోగి అయితే అనర్హత చేసిన తప్పులేదు గాని, ఒక నిరుపేద కుటుంబం ను ఉద్యోగు లైన కోడలు లేక అల్లుడు కుటుంబంలో కలిపి పొరపాటున ఒకే కుటుంబంగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయడంతో నిరుపేద కుటుంబం కూడా పింఛన్ పొందలేక అనర్హుల జాబితాలో చేరిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు కారణంగా ఏపీలో వేలా దిమంది నిజమైన సామాజిక పింఛన్ల దరఖాస్తుదారులు అర్హులైనప్పటికీ న్యాయం జరగటం లేదని అంటున్నారు, ఇలాంటి పొర పాట్లను సరిచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపీ డీవోల ద్వారా ఎంపిక చేయాలి కానీ, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తో ఉమ్మడి కుటుంబాలు విడిపోతున్నాయని అందువల్ల మ్యాపింగ్ చేయొద్దని చెప్పడం ఎంత మాత్రం సమంజ సం కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇలాంటి కేసులలో ఎంపీడీవో ద్వారా అయినా ఎంపిక చేస్తే నిజమైన వాస్తవ లబ్ధిదా రులు ఎంపిక అవుతారని దరఖాస్తులు కోరుతు న్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇలాంటి అర్హులైన వారిని అవసరమైతే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేసి మరి న్యాయం చేసే వారిని, కూటమి ప్రభుత్వం కూడా లబ్ధిదారులకు మేలు జరిగేలాఅలాంటి సౌకర్యం కల్పించడం చేయాలి లేదంటే నేరుగా లబ్ధిదారుల సొంత పూచికత్తు పై లెటర్ ద్వారా పింఛన్ పొందేం దుకు అర్హత కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే దరఖాస్తు పంపుతున్న వారికి ఈ దఫాలో అవకాశం కల్పించి, దరఖాస్తు చేసుకో లేకపోయిన వారికి మళ్లీ అవకాశం కల్పించి న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్ లను కోరుతున్నారు.

## ప్రజాసేవలో ఐదేళ్ల ప్రస్థానం.. పాలకవర్గానికి వీడ్కోలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఐదేళ్ల పదవీకాలం లో తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మండల ప్రజలకు ఎంపీపీ గోళ్ళ అనూష కృతజ్ఞ తలు తెలిపారు. బుధవారంతో తనతో పాటు ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పదవీకాలంలో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం సంతృప్తిని చ్చిందన్నారు. భవిష్యత్తులోనూ మండల ప్రజలతో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపారు. ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు మండల అభివృద్ధికి అందించిన సహకారం అభినందనీయమని, అధికారులతో సమన్వయంతో పనిచేసిన తీరు ప్రశంసనీయమన్నారు. అనం తరం ఎంపీపీ అనూష, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ఎంపీ డీవో అబ్దుల్ సలాం, ఏఈ వాసుదేవరావు, సీనియర్ అసిస్టెంట్ వేంకట రామరాజు, జూనియర్ అసిస్టెంట్ జోసెఫ్ విజయ్, టైపిస్టులు క్రాంతి, నవ్య ప్రసన్న, కార్యాలయ సిబ్బంది శివశంకర్, వినీల, త్రివేణి తదితరులు శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

### లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్ బాబు జన్మదిన వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ పర్వతనేని సుభాష్ బాబు జన్మదిన వేడుకలను లయన్స్ జిల్లా 316+ గవర్నర్ లయన్ డాక్టర్ దశక సుబ్బారావు, లయన్ డాక్టర్ సరస్వతి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్ నాయకులు సుభాష్ బాబుకు శు భాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని ప్రభుత్వ ఎస్సీ, బీసీ హాస్టళ్లలో చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, జామెట్రీ బాక్సులు, నోట్ పుస్తకాలు, వృత్తి శిక్షణ విద్యార్థులకు అవసరమైన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. లయనిజం సేవలను సామాన్య, మధ్యతరగతి, నిరుపేదలకు మరింతగా అందించేందుకు కృషి చేస్తామని సుభాష్ బాబు తెలిపారు.

# ప్రజాభూమి



## రేఖను పరామర్శించిన తలారి వెంకట్రావు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
పైడిమెట్ట గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కొడమంచిలి వేణు సతీమణి రేఖ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న వైసీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, యాళ్ళ బాబురావు, కొల్లి దుర్గారావు, జన్నిపల్లి మణికంఠ, ఖండవల్లి రమణ, జొన్నకూటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపనయ్య చెరువులో మెడికల్ శిబిరం.





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం
ప్రధాని మోదీ 25 ఏళ్లు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం బాపనయ్య చెరువు గ్రామంలో జరిగిన హెల్త్ చెకప్ క్యాంపులో జిల్లా సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, ఆర్ ఎస్ ఎస్ నాయకులు బి వి బి ఎల్ నారాయణ పాల్గొని డా టి.సందీప్ ని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియాగం చేసుకోవాలని గ్రామస్థులకు సతీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం.ఎల్.ఎచ్.బి,ఏ.ఎన్.ఎం, హెల్త్ అసిస్టెంట్ త్రిమూర్తులు,ఆరోగ్య,అంగన్వాడీ సిబ్బంది, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు
ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలంతా ఒక కుటుంబంలా ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రగతి బాట పట్టిన ర్యాలి గ్రామం

**రూ.3.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట
కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పిస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో సుమారు రూ. 3.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాస్కి నిధులతో రూ. 1.25 కోట్ల వ్యయంతో రెండు రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ర్యాలి బ్రిడ్జి నుంచి బుల్లెయ్య రేవు వరకు రూ. 75 లక్షలతో నిర్మించనున్న రహదారికి, ర్యాలి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి మాధవరావుపేట మీదుగా తిరిగి ఆర్అండ్‌బీ రోడ్డు వరకు రూ. 50 లక్షలతో చేపట్టనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. అలాగే జల జీవన్ మిషన్ నిధులతో రూ. 45.50 లక్షల వ్యయంతో మైక్రో ఫిల్టర్ సంపు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ. 1.50 కోట్ల వ్యయంతో పూర్తయిన పలు రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ర్యాలి గ్రామంలో ఒకేసారి సుమారు రూ. 3.20 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయ అభివృద్ధికి శ్రీకారం

- రూ. 9.60 లక్షల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- భక్తులకు మెరుగైన సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.
కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రూ. 9.60 లక్షల విలువైన అభివృద్ధి పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అర్చకుల క్వార్టర్స్ సమీపంలో రూ. 4.80 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, కేశఖండనశాల ముందు రూ. 4.80 లక్షలతో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే నూతన కార్ పార్కింగ్ ప్రాంగణంలో దుకాణాల కోసం నిర్మించిన జి.ఐ. షెడ్లను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక వసతులను విస్తరిస్తున్నామని చెప్పారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు యల్లమిల్లి చంద్రకుమారి జగన్మోహన్, ఎం.ఆర్.ఓ రామచంద్రమూర్తి, కాయల జగన్నాథం, ఏపుగంటి సుబ్బారావు, పెండెం వెంకన్న, ఎరుబండి రాజు, ఏపుగంటి వెంకటేష్, ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న రోడ్డు

### ప్రజల తీవ్ర ఇబ్బందులు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
మండల కేంద్రమైన తాళ్లపూడి ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికే జలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తాళ్లపూడి పంచాయతీ కార్యాలయం ఎదురుగానే నీరు నిలిచిపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. ఇటీవలే లక్షల రూపాయలు ఖర్చు చేసి రహదారి మరమ్మతులు చేపట్టినప్పటికీ, వర్షం పడిన వెంటనే రోడ్డుపై నీరు నిలిచిపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బైకులు, ఆటోలు నీటిలో నిలిచిపోతుండగా, పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, మహిళలు సైతం మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే సమస్యకు ప్రధాన కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. రహదారి మరమ్మతుల పేరుతో ఖర్చు చేసిన నిధులతో శాశ్వత పరిష్కారం ఎందుకు చూపలేదని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగానే ఇలాంటి పరిస్థితి నెలకొంటే గ్రామంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు.
ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చే నాయకులు, ప్రస్తుతం రోడ్డుపై నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి చేసామని ప్రసారం చేయడమే కాదని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించడమేనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై నీరు నిలవకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థతో శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
మండలంలోని అన్నదేవరపేట గ్రామానికి చెందిన తాళ్లపూడి క్లస్టర్–1 కన్వీనర్ కూచిపూడి గణపతి తండ్రి కూచిపూడి సుబ్రహ్మణ్యం అకాల మృతికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అదేవిధంగా అన్నదేవరపేట లోని ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎన్.ఆర్.జి. ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ దేశభక్తుల ప్రసాద్ ఇటీవల పెద్దాపురం గ్రామం వద్ద కాలువల పడి ప్రమాదవశాత్తు మరణించటం జరిగింది. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రసాద్ కుటుంబ సభ్యులకు కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆళ్ల హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, బొడ్డు కేశవ, బొల్లిన నాగేంద్ర, దొంగ రామకృష్ణ, తాళ్లూరి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ పాలకవర్గానికి ఘన వీడ్కోలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి
మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా తాళ్లపూడిలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. చివరి సమావేశంలో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యుల సేవలను నాయకులు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి వెంకట్రావు మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన ఎంపీటీసీ సభ్యులు మాజీలు కాదని, పార్టీకి మార్గదర్శకులుగా కొనసాగాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్ నాయకులు, గతంలో పార్టీని నడిపించిన పెద్దలతో కలిసి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో గతంలో పనిచేసిన ఎంపీపీల ఫొటోలను తలారి వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు జి. శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖను నాయకులు ఘనంగా సత్కరించారు.

## జాబ్ మేళాలో 25 మందికి ఉద్యోగ అవకాశాలు

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.
రామచంద్రపురం ఉపాధి భవన్‌లో నిర్వహించిన 50 వ జాబ్ మేళాలో మొత్తం 25 మంది అభ్యర్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఫ్లిప్కార్ట్ 9, టాటా విస్ట్రాన్ 3. నెట్ ఆన్ కంపెనీకి 6 మంది, టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీకి 7 ఎంపికయ్యారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి శాస్త్రి, కిరణ్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించగా ఎంపికైన అభ్యర్థులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం చేతులమీదుగా నియామక పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు క్రమం తప్పకుండా రాష్ట్రంలోని పలు కంపెనీలను ఆహ్వానించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా స్వామి వారి అన్న కూటోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు
పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీ అష్టభుజలక్ష్మీ నారాయణస్వామి దేవస్థానం లో స్వా మి వారి పవిత్రోత్సవములు వైభవముగా జరుగుతున్నాయి దీనిలో భాగంగా మూడవరోజు ఉదయకాలంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ కరి పవన్ స్వామి శ్రీస్వామి వారికి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామి వారికి అన్న కూటోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను ధర్మకర్తల మండలి సభ్యులు,పవిత్రోత్సవకమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## కొవ్వలిలో ఘనంగా వినాయక నవరాత్రి మహోత్సవాలు

**మట్టి వినాయకుల ప్రతిష్ఠకు ప్రజలు ముందుకు రావాలి: ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు.
దెందులూరు మండలంలోని కొవ్వలి గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించాలని సూచించారు. రాబోయే వినాయక చవితి నాటికి దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా వీలైనంత వరకు కేవలం మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించేలా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా చొరవ చూపాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**–సూపర్ సిక్స్ అమలుకు ప్రాధాన్యం:ఎమ్మెల్యే చంటి**



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు
సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏలూరు ఎమ్మెల్యే,జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి తెలిపారు. బుధవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన వివిధ సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరించి, సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయనిధి

**–రూ.8.10 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు
అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన పలు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ. 8,10,478 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: మూడో పట్టణ సీఐ

## ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే వెనువెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలో ట్రాన్స్‌జెండర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు. వ్యాపారులతో త్రీటౌన్ పోలీసుల సమావేశం దసరా మామూళ్ల పేరిట వేధిస్తే కఠిన చర్యలు తప్పవని త్రీటౌన్ సీఐ కౌలుట్లయ్య తెలిపారు. వ్యాపారులు భయపడొద్దు... సమాచారమిస్తే చర్యలు తప్పవు అని అన్నారు.? విజయదశమి పండుగను పురస్కరించుకుని అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపారులు, దుకాణదారులతో సీఐ కౌలుట్లయ్య బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక త్రీటౌన్ లో నిర్వహించిన ఈ సమావేశానికి స్థానిక హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులు, జనరల్ స్టోర్స్ యజమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ... దసరా పండుగ పేరుతో హిజ్రాలు (ట్రాన్స్‌జెండర్లు) ఎవరైనా షాపుల వద్దకు వచ్చి హల్‌చల్ చేస్తూ, బలవంతంగా, ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే వెనువెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రతా చర్యల్లో భాగంగా ప్రతీ హోటల్ యజమాని తమ ప్రాంగణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవి ఎల్లప్పుడూ పనిచేసేలా చూసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు వ్యాపారులంతా పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మూడో పట్టణ పరిధిలోని కిరాణా అంగడి యజమానులు, హోటల్ యజమానులు, తదితర దుకాణదారులు పాల్గొన్నారు.

# బధిరుల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం

## జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




బధిరుల కోసం ఉన్న హక్కులను పరిరక్షించేందుకు ఐక్యంగా కృషి చేద్దామని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి నారంరెడ్డి నిఖిల్ రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని బాలయేసు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శౌరిరెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ సంజ్ఞ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ, అంధులకు బ్రెయిలీ లిపి ఏ తరహాలో ఉందో అదే తరహాలో చెవిటి వారి కోసం సైగల ద్వారా తెలియజేసే విధానం ఉందన్నారు. అందరితోపాటు బధిరులకు కూడా హక్కులు ఉన్నాయని, వాటి పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరి తరహాలోని బధిరులను కూడా ఆదరించాలన్నారు. వారి పట్ల జాలితో కాకుండా ప్రేమ, ఆదరాభిమానాలతో అక్కున చేర్చుకోవాలన్నారు. ప్రధానంగా ప్రతి దివ్యాంగులలోనూ విశేషమైన ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. ఎంతోమంది దివ్యాంగులు అంగవైకల్యం ఉందని నిరాశకు గురి కాకుండా కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి తమ తమ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచారని న్యాయమూర్తి తెలిపారు. అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న వ్యక్తులు కూడా సాధించలేని విజయాలను దివ్యాంగులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానంగా 18 ఏళ్ల లోపు ఉన్న విద్యార్థులు వాహనాలను నడపరాదన్నారు. అలా నడిపితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లకు దూరంగా ఉంటూ ఉత్తమ విద్యార్థులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు. మానవుడి మనుగడలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టంపై కనీస స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏటిగడ్డ అశ్వర్థ నారాయణ, న్యాయవాదులు రవిచంద్ర, దివ్య, ఆశ, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తోపాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఐదు నెలల శిశువుకు అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**– ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన కణితి తొలగింపు**
**–పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శస్త్రచికిత్స**



ప్రజా భూమి కడప అర్బన్
ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కడపలో ఐదు నెలల శిశువుకు అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన శిశువు తరచూ వాంతులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు కడపలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షలు, స్కానింగ్ నిర్వహించగా శిశువు కడుపులో సుమారు 15 x 10 సెంటీమీటర్ల పరిమాణంలో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈ కణితి కడుపు, ప్యాంక్రియాస్‌తో పాటు ప్రధాన రక్తనాళాలకు అత్యంత సమీపంలో ఉండటంతో శస్త్రచికిత్స సవాలుగా మారింది. అయినప్పటికీ పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఈ నెల 17 సెప్టెంబర్ 2026న అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించి, ప్రధాన రక్తనాళాలు, కడుపు, ప్యాంక్రియాస్‌కు ఎలాంటి నష్టం కలగకుండా కణితిని పూర్తిగా తొలగించింది. ఈ అరుదైన శస్త్రచికిత్సలో డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డితో పాటు డాక్టర్ పి.వి. రమణ, డాక్టర్ సుకుమార్, డాక్టర్ సులక్షణ, మౌనిక పాల్గొన్నారు. అనస్థీషియా విభాగానికి చెందిన డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సోమశేఖర్ మరియు వారి బృందం శస్త్రచికిత్సకు సహకరించారు. శస్త్రచికిత్స అనంతరం శిశువు సంతృప్తికరంగా కోలుకుని ఆరోగ్యంగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. రిట్రోపెరిటోనియల్ టెరటోమా కణితి అత్యంత అరుదుగా సంభవిస్తుందని, సుమారు రెండు లక్షల మంది శిశువుల్లో ఒకరికి ఈ రకమైన కణితి కనిపించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.

సకాలంలో శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించకపోతే దాని పరిమాణం పెరిగి కడుపులోని వివిధ అవయవాలు, రక్తనాళాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని, కొన్ని సందర్భాల్లో క్యాన్సర్‌గా మారే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో శిశువు తల్లిదండ్రులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల్లో ఇలాంటి అరుదైన కణితులను సకాలంలో గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని చెప్పారు. కడపతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలకు కూడా ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అధునాతన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి కోరారు.

# అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి

- రైతుల అప్పులను మాఫీ చేసి పండ్ల తోటల రైతులను ఆదుకోండి.
- సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప,

ప్రజాభూమి,పుట్లూరు.





అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతుల అప్పులను మాఫీ చేసి నష్టపరిహారం అదేవిధంగా పండ్లతోటల రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కరువు పరిస్థితులను రైతుల సమస్యలను తెలుసుకోవడానికి సిపిఎం, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరువు పరిస్థితులు పరిశీలించడానికి. అనంతపురం జిల్లా పుట్లూరు, బాలాపురం గ్రామాలలో పర్యటించడం జరిగింది పుట్లూరు గ్రామంలో రైతు నారాయణరెడ్డి తనకున్న నాలుగు ఎకరాల 25 సెంట్ల పొలంలో 8 సంవత్సరాలు గల 400 చీనీ చెట్లను కాపాడుకొనుటకు 12 బోర్లు వేయగా కేవలం రెండు బోర్లలో రెండు ఇంచులు మాత్రం నీరొస్తుంది అదే విధంగా బత్తాయి చెట్లు ఆరు సంవత్సరములు పెంచడానికి దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చయినది. తీరా పంట దశకు వచ్చిన తర్వాత వర్షాభావం చేత బోర్లలో నీళ్లు ఎండిపోయి ఇప్పటికీ 150 చెట్లు ఎండి పోయాయి రైతు నారాయణ రెడ్డి మాట్లాడుతూ సక్రమంగా నీరు వుంటే ఒక చెట్టు కనీసం 3000 రూపాయలు ఆదాయం వచ్చేది.ఈ 150 చెట్ల వల్ల నాలుగున్నర లక్షల రూపాయలు నష్టం జరిగింది. అప్పులు పెరిగాయి అదేవిధంగా బ్యాంకుల ద్వారా ప్రైవేట్ అప్పులు ఆరు లక్షల దాకా ఉన్నాయి. ట్యాంకర్ల ద్వారా చెట్లను బతికించుకోవడానికి తోటి రైతుల దగ్గర బ్రతిమిలాడి ట్యాంకర్ నీటికి రైతుకు రెండు వందల రూపాయలు ట్యాంకర్ బాడుగ 800 రూపాయలు ఒక ట్యాంకర్ కు 1000 రూపాయలు చొప్పున, వారానికి ఒకసారి తడులివ్వాల్సి వస్తుంది ఒక ట్యాంకర్ ద్వారా రెండు చెట్లకు మాత్రమే నీరు సరిపోతుంది నాకున్న ఈ చెట్లను బతికించుకోవాలంటే కనీసం రోజుకు 15 ట్యాంకర్ల ద్వారా నీరు పెట్టాల్సి వస్తుంది ఈ పెట్టుబడి కూడా మాకు భారమైంది ప్రభుత్వం ముందస్తు ఆలోచన ఉండి సుబ్బరాయ సాగర్ ద్వారా కానీ గండికోట నుంచి గాని సాగునీరి చ్చిఆదుకునే ఉంటే మాకు ఈ పరిస్థితి ఉండేది కాదు. కనీసం ఉన్న చెట్లను బతికించుకోవడానికైనా ట్యాంకర్ల ద్వారా నీరు సరాపరా చేసి,అప్పులను మాఫీ చేయాలని బృందం దృష్టికి తెలియజేశారు పెట్టిన పెట్టుబడులు అప్పులు చేసి పంట రాక అప్పులు తీర్చే మార్గం కన బడక దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు మూడు నెలల నుండి వర్షాలు లేవు ప్రభుత్వం కనీసం స్పందించిన పాపాన పోలేదు. ఇదే మండలంలోని బాలాపురం గ్రామ రైతు పద్మనాభ రెడ్డి 8 ఎకరాలలో 12వేల అరటి చెట్లను నాటాడు ఇప్పుడు బోర్లు ఎండిపోయి నీరు లేక 6000 చెట్లను వదిలేశాడు ఎండిపో యాయి. మిగిలిన 6000 అరటి చెట్లకు రోజు 15 ట్యాంకర్ల ద్వారా నీరు తోలి అరటి చెట్లను కాపాడుకుంటున్నాడు.ఒక ట్యాంకర్ బాడుగ రు.1000.లు. దయ తలచి వర్షం రాకపోతుందా వచ్చే సంవత్సరమైనా పండించుకుంటాను అప్పుల నుండి బయట పడతానని ఆశతో ఎదురుచూస్తున్నాడు ఈయన 12 బోర్లు దాదాపు 8 లక్షల రూపాయలు ఖర్చయినది ఈ వర్షభావం ఏర్పడిన తర్వాత కూడా ఒక బోరు 1200 అడుగులు ఇంకొక బోరు 800 అడుగుల వేశాడు ఒక అడుగు 120 రూపాయలు ప్రకారం బోరుకు చెల్లించాడు రెండు బోర్లలో కూడా ఒకటిన్నర ఇంచు మాత్రమే నీరు వస్తుంది అయినా ఆ నీటితోను,ట్యాంకర్ల ద్వారా ఉన్న అరటి చెట్లను కాపాడుకోవడానికి పెట్టినటువంటి పెట్టుబడులు తలకు మించిన భారమయ్యాయని తెలియజేశాడు అందువలన ప్రభుత్వం ఉద్యానవన పంట రైతులకు ఎకరాకు కనీసం లక్ష రూపాయలు ఇస్తే మేము బ్రతకగలము రాబోయే కాలానికైనా మరి పంట పెట్టుకోగలమని ధైర్యం కలుగు తుందని ఇప్పటికే దాదాపు 15 లక్షల రూపాయలు దాకా అప్పులు చేసి ఈ సంవత్సరం పంటకు పెట్టుబడి పెట్టాడు ఇవి కాకుండా బ్యాంకుల ద్వారా ప్రైవేట్ అప్పులు 20 లక్షల దాకా ఉన్నాయి అని తెలియజేశాడు సక్రమంగా పంట పండింటే రెండు లక్షల రూపాయలు ఆదాయం వచ్చుండేది ఈరోజు పెట్టిన రెండు లక్షల రూపాయలు పెట్టుబడి అప్పుగా మిగిలింది. అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని తెలియజేశారు. అరటి, దానిమ్మ ,చీని రైతులు మండల వ్యాప్తంగా, జిల్లాలో కూడా తీవ్రంగా నష్టపోయారు అప్పుల పాలయ్యారు. అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులందుకున్నటువంటి రుణాలన్నీ మాఫీ చేసి పంట నష్టపరిహారం మెట్ట పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు ఉద్యానవన పంటలకు లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి ఉపాధి పనులను విరివిగా కల్పించాలి కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,బాల రంగయ్య,, మండల కార్యదర్శి సూరి రైతు సంఘం నాయకులు రాజారాం రెడ్డి, భాస్కర్ రెడ్డి పెద్దయ్య రమేష్ జె. పెద్దయ్య,ఆదినారాయణ, దేవా,రామాంజులరెడ్డి,రఘువీరా రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు చేపట్టాలి - జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న కొర్రలు, జొన్నలు, ఉలవలు, అలసందలు, పెసలు లాంటి ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు సాగు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 275.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 176.1 మిల్లీమీటర్ల నమోదై 36 శాతం తక్కువ వర్షపాతం కురిసిందని, జిల్లాలో మూడు రోజుల నుంచి వర్షాలు వచ్చి సెప్టెంబర్ నెలలో మాత్రం సాధారణ వర్షపాతం వచ్చిందని, జిల్లాలో 3,43,394 హెక్టార్లలో పంటలు సాగు చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,78,407 హెక్టార్లలో సాగై 81 శాతం పంటలు సాగు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని మిగిలిన హెక్టార్లలో కూడా పంటలు సాగులోకి తీసుకురావాలని, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే 98 శాతంపైగా పూర్తి కాగా, నెలాఖరులోగా పూర్తిగా చేపట్టాలన్నారు. జిల్లాలో 302 రైతు సేవా కేంద్రాల పరిధిలో హాఫ్ మూన్ మోడల్ లో కేటాయించిన పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.నినో పరిస్థితులు నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, సిరికల్చర్, పశు సంవర్ధక శాఖ, ఏపీఎంఐపీ, ఏపీసీఎన్ఎఫ్, మార్కెటింగ్, ఫిషరీస్, మార్క్ఫెడ్, డిఆర్డిఏ, డ్వామా, తదితర శాఖల పరిధిలో ఆయా కార్యక్రమాల ప్రగతి, అభివృద్ధి గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎస్ఓ శోభారాణి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శైలజ, ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం డా.నవీన్, జిల్లా ఫిషరీస్ అధికారి విజయకృష్ణ, ఆత్మ పిడి, మార్కెటింగ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “ఇసుక కంటే మా పొలాలకు నీరే ముఖ్యం...ఇసుక రీచ్ మాకొద్దు..

## -రైతుల,భవిష్యత్తును కాపాడండి..” మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్.

ప్రజా భూమి శింగనమల





శింగనమల నియోజకవర్గం ఎల్లనూరు మండలం మల్లాగుండ్ల సమీపంలోనిచిత్రావతి నదిలో దాదాపుగా 52 ఎకరాలు ఇసుక రీచ్‌ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అధికారులు,ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించిన గ్రామ సభలో “ఇసుక రీచ్ మాకొద్దు.. మా ప్రాణాలు పోయినా ఇక్కడి నుంచి ఇసుకను తరలించనివ్వం” అంటూ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. మాజీ మంత్రి, పార్టీ పీఏసీ సభ్యులు సాకే శైలజనాథ్ నాయకత్వంలో మల్లగుండ్లతో పాటు కల్లూరు, వెన్నపూసపల్లి, చిలమకూరు తదితర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... ప్రజల అభిప్రాయాలను, వారి ఆందోళనలను అధికారులు గౌరవించాలని, అలాగే గ్రామాల భవిష్యత్తు, రైతుల ప్రయోజనాలు, భూగర్భ జలాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక కోసం రైతుల నీటి భవిష్యత్తును పణంగా పెట్టాలా ఇప్పటికే మన ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.బోర్ల ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకోవడానికి భూగర్భ జలాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ఇప్పటికే ఉన్న రీచ్ లన్నిటినీలో కూడా కూటమి నేతలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడతూ యదేచ్ఛగా అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

ఒక రైతు పంట వేసి నెలల తరబడి కష్టపడతాడు. వర్షం పడకపోతే బోరు వైపు చూస్తాడు.బోరులో నీరు లేకపోతే ఇంకో బోరు వేయిస్తాడు.అది కూడా ఎండిపోతే అప్పు తెచ్చి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తాడు.

**“ఇప్పటికే నీళ్ల లేక పంటలను కాపాడుకోలేకపోతున్నాం...**

ఇసుక తవ్వకాల వల్ల నీటి వనరులు కూడా దెబ్బతింటే రైతులు పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఇసుక కంటే రైతు జీవితం ముఖ్యం.ఇసుక కంటే తాగునీరు, పంటకు నీరు ముఖ్యం.భవిష్యత్ తరాల నీటి భద్రత మరింత ముఖ్యం.ఒకసారి ఇసుకను తీసుకెళ్లవచ్చు; కానీ భూగర్భ జలాల సమతుల్యత దెబ్బతింటే దాన్ని పునరుద్ధరించడం సులభం కాదు.ఇక్కడి రైతుకు ఇసుకతో సంబంధం కంటే నీటితో సంబంధం ఎక్కువ. ఇక్కడి రైతు జీవితం చిత్రావతి,నీటితో, భూగర్భ జలాలతో ముడిపడి ఉంది. ప్రజలు,రైతుల భవిష్యత్తుకునష్టం కలిగే ఎలాంటి నిర్ణయమైనా ఆమోదయోగ్యం కాదు. రైతులు ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఇసుక రీచ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు భోగాతి విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ గంగాదేవి, యువ నాయకులు డాక్టర్ సాకే రుత్విక్ హృదయం, కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శివశంకర్, సరిబాల ప్రతాపరెడ్డి, టీ. సూర్యనారాయణ, నిట్టూరు రవి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, శివనాగిరెడ్డి, రవి కుమార్ రెడ్డి, మారుతి, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కరువునుజాతీయవిపత్తుగాప్రకటించాలి- విపత్తునిర్వహణకు5,000వేలకోట్లుకేటాయించాలి

## రైతులను రైతు కూలీలను తక్షణమే ఆదుకోవాలి,,- డి.చిన్నప్ప యాదవ్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

ప్రజా భూమి శింగనమల




సీపీఐఅద్వర్యంలో 3వ రోజు కరువు దీక్షలు శింగనమల తహశీల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యులు డి. చిన్నప్ప యాదవ్ హాజరై మాట్లాడుతూ, మండలముతో పాటు అనంతపురము జిల్లా రైతు పరిస్థితులపై అలోచన చేస్తే జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్,పంటల అన్ని రైతులకు కౌలు రైతులకు తీవ్రనిరాశగత రెండు రోజులుగా వర్షాలువ పడుతున్నా ఎమాత్రము పంట చేతికి వస్తుందిఅని అశలేదు తక్షణమే జిల్లాలోని 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి కరువు మాన్యువల్ ను అమలు చేయాలి అహర పంటలకు ఎకరాకు 50 వేలుపంట నష్ట పరిహారము అందించాలి,వాణిజ్య పంటలకు లక్షరూపాయలు అందించాలి, ఉద్యాన పంటలకు 1,50వేల రూపాయలు అందించాలి, ఎండిపోతున్న బోరు బావురైతులకు ఉచితంగా బోరు బావులు తవ్వించాలి అన్నదాతసుఖీభవ 50వేలు అందించాలి కౌలు రైతులకు రైతులకు ఇచ్చేసంక్షేమ ఫలాలు అందించాలి,జిల్లాలో వలసలు అపాలి,ఉఫాదీ. హమీ పనిదినాలు పెంచాలి, ఉఫాదీ హమీ కూలి 700రూ”పెంచాలి రైతులను,కౌలు రైతులను, కార్మికులను అన్నివర్గాల వారిని ఆధుకోవాలని మూడవ రోజు కరువు దీక్షలు సంధర్భంగా డిమాండ్ చేస్తున్నాము. ఈకార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు నేసే మధు, చికెన్ భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి నాయకులు నారప్ప, రామ సుబ్బారెడ్డి, రూప్లానాయక్, ఆదినారాయణ, జయరాం నాయక్ ,కిష్టానాయక్ రామాంజినేయులు, హనుమప్ప, ప్రభాకర్, రైతులు కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డి, శివా, కిష్టా, గంగరాజు, అదెన్న, నాగరాజు, అచారి,నాగరాజు, రామాంజి,నల్లప్ప, దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# హిందూ-ముస్లిం ఐక్యతకు చక్కని నిదర్శనం గణేష్ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మారుతి హాల్ రోడ్డులో హిందూ--ముస్లిం సోదరులు ఐక్యంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. పెనుకొండ తరుణ్ (అలియాస్ ఆర్ 15) చిన్న ఆధ్వర్యంలో ఏకలవ్య అసోసియేషన్ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీటెక్ రవి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ- హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా ఖాసీం, ఏకలవ్య అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు పెనుకొండ తరుణ్ (చిన్న), కూటమి నాయకులు, కార్యకర్తలు, హిందూ--ముస్లిం సోదరులతో కలిసి భక్తులకు అన్నప్రసా దాన్ని వడ్డించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం అందిస్తూ సోదరభావంతో పండుగను జరుపుకున్నారు.



**మతాలు వేరైనా.. మనసులు ఒక్కటే** - హిందూ--ముస్లిం సోదరులు కలిసి గణేష్ మండపాన్ని ఏర్పాటు చేయడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం, అనంతరం భక్తులకు కలిసి అన్నప్రసాదం అందించడం పులివెందులలోని మత సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావానికి నిదర్శనంగా నిలిచింది. కార్యక్రమంలో ఏకలవ్య అసోసియేషన్ కమిటీ సభ్యులు, హిందూ--ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. నేడు నిర్వహించనున్న గణేష్ శోభాయాత్రకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏకలవ్య అసోసియేషన్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

# నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి గుణపాఠం చెప్పాలి

## - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో బియ్యం, పప్పులు, నూనెలు, ఉల్లి, ఎండుమిర్చి, చక్కెరతో పాటు కాయగూరల ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. పెట్రోలు, డీజిల్, ఎరువుల ధరలు పెరగడంతో రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, దళారుల దోపిడీ, ప్రభుత్వ నిర్లక్ష్యమే ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓడించి గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, విజయ్ భాస్కర్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కెఎఫ్ డబ్ల్యు జర్మనీ బృందం - పరిశోధనల ఫలితాలు భేష్

## రైతుల ఆదాయం, మార్కెట్ అనుసంధానంపై ఆరా




ప్రజాభూమి, పులివెందుల

కె ఎఫ్ డబ్ల్యు జర్మనీ బ్యాంకుకు చెందిన పరిశోధన భాగస్వాముల బృందం బుధవారం వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించి ప్రకృతి వ్యవసాయ అమలు తీరు, రైతుల అనుభవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. బృందంలో ఆర్థిక వేత్త ఐరిస్ హోర్డర్, కె ఎఫ్ డబ్ల్యు న్యూఢిల్లీ సీనియర్ నిపుణురాలు సంగీత అగర్వాల్ పాల్గొన్నారు. తొలుత పులివెందుల మండలంలోని డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యా లయం అరటి సాగు క్షేత్రాలను సందర్శించారు. రసాయన, ప్రకృతి సాగు విధానాలు, పంట నిర్వహణ, దిగుబడి, ఆదాయ పరిస్థితులపై రైతులతో మాట్లాడారు. అనంతరం ఎర్రంరెడ్డిపల్లికి చెందిన రైతు శివకుమారి యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ ప్రాజెక్టు పరిధిలో సాగు చేస్తున్న అరటి క్షేత్రాన్ని పరిశీలించారు. అరటి కాండాన్ని విలువ ఆధారిత ఉత్పత్తులకు వినియోగించి అదనపు ఆదాయం పొందే అవకాశాలు, ప్రాసెసింగ్ కేంద్రాల అనుసంధానంపైచర్చించారు. చివరగా పులివెందుల ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీలో పరిశోధనలు, వాటి ఫలితాలపై సమావేశం నిర్వహించారు. పరిశోధనల ఫలితాలు భేష్ అని సంగీత అగర్వాల్ అభినందించారు. ఈ పర్యటనలో రైతు సాధికార సంస్థ అధికారులు జి. మురళీధర్, శివకుమార్, సుధాకర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అదనపు పీఎం వసంత కుమారి పాల్గొన్నారు.

# పోరుమామిళ్ళ మండలంలో కాలీగా ఉన్న ఆశా పోస్టులను వెంటనే ప్రభుత్వం బర్తీ చేయాలి-ఎమ్మార్పీఎస్ డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పరిధిలోని గ్రామాలలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని మండల ఎంఆర్పిఎస్ నాయకులు దాసరపల్లె కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. కాలీ పోస్టులను చేయకుండా ఉండడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ గా ఉండి చనిపోయి మరియు అనారోగ్య కారణంగా విధులకు హాజరు కాకుండా ఉండి అలాగే వ్యాపార నిమిత్తం స్థానికంగా లేకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి విధులను నిర్వర్తించని పోస్టులను ఎందుకు భర్తీ చేయకుండా ఉన్నారని ఆశా వర్కర్లు లేని గ్రామాలలో ప్రజలకు ఆశలు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి కాబట్టి ఆ పనులు జరగక ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కొన్ని గ్రామాలలో ఐదు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీ చేయకపోవడం బాధాకరమని రెండు రోజుల కిందట ప్రభుత్వం వదిలిన నోటిఫికేషన్‌లో నాగలకుంట్ల, అక్కలరెడ్డిపల్లె, ఈదులపల్లె గ్రామాలలోనే కాక ఇతర గ్రామాల్లోని ఖాళీగా ఉండే ఆశా వర్కర్లు పోస్టులను భర్తీ చేయుటకు చూపకపోవడం అనేది ఎవరి లోపం అనేది అధికారులకు గమనించాల్సిన బాధ్యత ఉందని, వెయ్యి మందికి ఒకరు చొప్పున ఆశలను నియమించడం జరుగుతుందని కానీ ఈ ఖాళీలు ఉన్న గ్రామాలలో పక్క గ్రామాల్లోని ఆశలను ఇన్చార్జిలుగా నియమించడం వల్ల పని భారం ఎక్కువై సమయానికి అధికారులు ఇచ్చిన పనులను చేయడంలో ఆలసత్వం ఏర్పడుతుందని ఒక జీతం తీసుకునే వారితో ఇద్దరు చేసే పనులను చేపించడం అధికారులకు భావ్యం కాదని ఆయన వాపోయారు. మండలంలో మేజర్ పంచాయతీగా ఉన్న అక్కలరెడ్డిపల్లె పంచాయతీలోని పెద్ద గ్రామమైన అక్కలరెడ్డి పల్లెలో సచివాలయం రైతు భరోసా మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ ఉండి ఆశా వర్కర్ లేకపోవడం విచారకరమన్నారు. మాకున్న సమాచారం మేరకు ఈ నోటిఫికేషన్ కంటే ముందు పోరుమామిళ్ల టౌన్ నందు కొన్ని పోస్టులను భర్తీ చేయడం జరిగిందని,సుదీర్ఘంగా ఖాళీగా ఉన్న పోస్టులు మాత్రం భర్తీ చేయకుండా ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల పరిధిలోని గ్రామాలలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను ఈ నోటిఫికేషన్ లోనే చేర్చి పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

## విద్యాసాగర్‌కు పులివెందుల తాలూకా ఎన్జీవోస్ కృతజ్ఞతలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల తాలూకా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని ఏపీ ఎన్జీవోస్ భవన్‌లో రాష్ట్ర ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు, ఏపీ జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్, జనరల్ సెక్రెటరీ డి.వి. రమణ, ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్ కేవీఎస్ ప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నోషనల్ ఇంక్రిమెంట్స్ తదితర సమస్యలపై ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఇప్పించాలని కోరారు. ముఖ్యంగా గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ల ప్రమోషన్ ఛానల్, జాబ్ చార్ట్‌కు సంబంధించిన అంశాలను రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు రావాల్సిన 100 శాతం గ్రాస్ జీతం, రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ సానుకూలంగా స్పందిస్తూ, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావించి, పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అలపర్తి విద్యాసాగర్‌కు పులివెందుల తాలూకా ఎన్జీవోస్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం తరఫున శ్రీ పత్తె గంగయ్యతో పాటు పలువురు సచివాలయ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నా థరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# హరిహర పుత్రునికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర పూజల అనంతరం స్వామి ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. ప్రతి బుధవారం, జన్మ నక్షత్రం రోజున విశేష పూజలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం భజన, అనంతరం తీర్థప్రసాదాల వితరణ జరిగింది.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణ పనులు పరిశీలించిన వైఎస్ మనోహర్ రెడ్డి

## సొంత భవనంతో సేవలు మరింత విస్తృతం

## - 16 ఏళ్లుగా సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో 100 అడుగుల రోడ్డులో జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో నిర్మాణంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణ పనులను వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కిశోర్‌తో కలిసి భవన పురోగతి, నాణ్యత, భవిష్యత్ సేవా కార్యక్రమాలపై సమితి ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు మొమ్మెల రాజు మాట్లాడుతూ సొంత భవనం పూర్తయ్యాక ఉచిత విద్య, నేత్రదాన సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలు విస్తృతంగా నిర్వహిస్తామ ని తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపి మరింత సహకారం అందించాలని కోరారు. వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా అమృత హస్తం విద్య, వైద్యం, నేత్రదానం, రక్తదానం వంటి సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందిందని, సొంత భవనంతో సేవలు మరింత విస్తరిస్తాయని అభినందించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైసీపీ ఆరోపణలు సరికాదు

## - ఆధారాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

## - టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

స్పోర్ట్స్ కోటా ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై వైసీపీ నేతలు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. నిబంధనల ప్రకారం ఎంపికై ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. నియామకాల్లో అవకతవకలకు ఆధారాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసి అభ్యర్థుల భవిష్యత్తుకు భంగం కలిగించవద్దని కోరారు. నియామక ప్రక్రియపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు పెద్దరంగాపురంలో నెలకొన్న తాగునీటి సమస్యను మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. గ్రామంలో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, స్టోర్ అంకిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం

## -అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవంపై అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సిద్ధవటం-6, సిద్ధవటం-8 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ కడప అర్బన్ సీడీపీఓ ఎం. సుగుణ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీప మాట్లాడుతూ పోషకాహారం ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, ఆహారంలో వైవిధ్యం తదితర అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. మరో సూపర్‌వైజర్ శ్రీవిద్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల్లో 22 వేల తాటి విత్తనాల నాటిన అటవీ శాఖ సిబ్బంది



ప్రజాభూమి, సిద్ధవటం: కడప డీఎఫ్ఓ రాజశేఖర్ ఆదేశాల మేరకు, సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ ఇంచార్జ్ నయీమ్ అలీ సూచనలతో రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల వెంబడి అటవీ శాఖ సిబ్బంది తాటి విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రమైన సిద్ధవటం ఫారెస్ట్ బీట్ అవసరకోన సమీపంలో బుధవారం సిబ్బంది మాట్లాడుతూ, మంగళవారం నుండి సిద్ధవటం రేంజ్ పరిధిలోని సిద్ధవటం, గొల్లపల్లి, మద్దూరు, కొండూరు, ముత్తుకూరు బీట్లలో 22 వేల తాటి విత్తనాలు చల్లుతున్నామని తెలిపారు. తాటి చెట్లు జీవనశైలికి ఎంతగానో ఉపయోగపడతాయని, వన్యప్రాణులకు తాటి కాయలు ఆహారంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ శ్రీవిద్య



ప్రజాభూమి, సిద్ధవటం: వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య సూచించారు. బుధవారం మండలంలోని మాధవరం-1 గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడారు. వర్షాల ప్రభావంతో ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడి ఆకాశయానం నుంచి వికసిత్ భారత్ దిశగా ఉడాన్

## - చిన్న నగరాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలను ప్రధాన నగరాలతో అనుసంధానం - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్




ప్రజాభూమి, వేంపల్లె

సామాన్య పౌరుడికి విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రారంభించిన ఉడాన్--ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకం ప్రాంతీయ విమాన కనెక్టివిటీలో గణనీయమైన మార్పు తీసుకొచ్చిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. చిన్న నగరాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలను ప్రధాన నగరాలతో అనుసంధానించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందన్నారు. 2026 జూలై నాటికి ఉడాన్ ద్వారా 95 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌లను కలుపుతూ 679 మార్గాలు అందుబాటులోకి వచ్చాయని, 3.58 లక్షలకు పైగా విమాన సర్వీసులు నడిచి 1.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయోజనం పొందారని తెలిపారు. 2014లో 74గా ఉన్న ఆపరేషనల్ విమానాశ్రయాల సంఖ్య 2026 నాటికి 165కు పెరిగిందన్నారు. ప్రాంతీయ విమాన సేవలను మరింత విస్తరించేందుకు కేంద్రం మోడిఫైడ్ ఉడాన్ పథకానికి ఆమోదం తెలిపిందని, పదేళ్ల కాలానికి రూ.28,840 కోట్ల కేటాయింపులతో కొత్త విమానాశ్రయాలు, హెలిప్యాడ్ల అభివృద్ధి, ప్రాంతీయ విమాన సర్వీసులకు నిధులు అందించనున్నట్లు తెలిపారు. ఉడాన్ పథకం వికసిత్ భారత్--2047 లక్ష్యంలో మౌలిక వసతుల విస్తరణకు కీలక అడుగని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండలశాఖ అధ్యక్షుడు రంగారెడ్డి, దశరధ, ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల సంరక్షణకు అందరూ తోడ్పడాలి - డా. ఖాజా మొనుద్దీన్



ప్రజాభూమి, పులివెందుల

ఆడపిల్లల సంరక్షణ, విద్య, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. ఖాజా మొనుద్దీన్ అన్నారు. బుధవారం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో పీసీ ఓ పి ఎన్ డి టి చట్టంపై సబ్ డిస్ట్రిక్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా. లక్ష్మీకాంత మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆర్ఎంఓ డా. నవీన్ కుమార్ స్కానింగ్ కేంద్రాలు నిబంధనలు పాటించాలని సూచించారు. అక్రమ లింగ నిర్ధారణపై నిరంతర పర్యవేక్షణ, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని డా. మొనుద్దీన్ హెచ్చరించారు.

# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

**భక్తజన సందోహంతో పులకించిన శ్రీవారి పుష్కరిణి - సుదర్శన చక్ర స్పర్శతో పావనమైన పుష్కరిణి జలాలు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ముగింపుగా చివరి రోజున ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం (అవభృథం) అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

అంతకుముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. అనంతరం ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య శ్రీ భూవరాహస్వామివారి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామరాది రాజోపచారాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణల ద్వారా అభిషేకం చేశారు.




వేద మంత్ర ఘోషతో ఆధ్యాత్మిక పరిమళం

ఈ సందర్భంగా టీటీడీ వేదపారాయణదారులు ఉపనిషత్తు, దశశాంతి, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర మంత్రాలను ఘనంగా పారాయణం చేశారు. అభిషేకానంతరం శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి దివ్య ప్రబంధ పాశురాలను పఠించారు. ఉత్సవ యజ్ఞానికి సంపూర్ణత చేకూర్చే అవభృథం తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన సమస్త సేవలు సఫలమై, లోకక్షేమం, భక్తుల సుఖశాంతులు కలగాలని చక్రస్నానం నిర్వహించడం సంప్రదాయం. బ్రహ్మోత్సవాలు ఒక యజ్ఞస్వరూపం కాగా, యజ్ఞాంతంలో నిర్వహించే అవభృథస్నానం ద్వారా ఉత్సవ నిర్వహణలో జరిగిన లోపదోషాలు తొలగి, సంపూర్ణ ఫలితాలు చేకూరుతాయని ఆగమ సంప్రదాయం.

సుదర్శన చక్ర స్పర్శతో పావనమైన పుష్కరిణి

స్నపన తిరుమంజనం అనంతరం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లను శ్రీవారి పుష్కరిణికి తీసుకువచ్చి పవిత్ర జలాల్లో స్నానం చేయించారు. సుదర్శన చక్ర స్పర్శతో పుష్కరిణి జలాలు మరింత పావనమయ్యాయని విశ్వసిస్తూ, అదే సమయంలో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. చక్రస్నానాన్ని దర్శించిన, నిర్వహించిన, సహకరించిన భక్తులందరికీ బ్రహ్మోత్సవ యజ్ఞఫలం లభించాలని శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, పలువురు బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు డా. ఎ. శరత్, శ్రీ ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టీటీడీ సీఈ శ్రీ మనోహరం, ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, శ్రీవారి సేవకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర నిర్మాణంలో అశోక్ సింగల్ కీలకపాత్ర



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

అయోధ్య రామ మందిర నిర్మాణంలో అశోక్ సింగల్ ఎంతో కృషి చేశారని దేశంలో కులమతాలకతీతంగా సమానత్వం కొరకు సింగల్ పాటు పడ్డారని గూడూరు విశ్వహిందూ పరిషత్ నాయకులు మురళి రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని కేశవ నిలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అశోక్ సింగల్ శతజయంతి ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు విహెచ్పి నాయకులు మురళి రెడ్డి మాట్లాడుతూ అశోక్ సింఘాల్ దేశ సమైక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని శత జయంతి సందర్భంగా వచ్చే నెల నాలుగో తేదీన కర్నూలులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో విశ్వ హిందూ పరిషత్ అద్వర్యంలో విశిష్ట వ్యక్తుల సమావేశం జరుగుతుందని సమావేశానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అయోధ్య రామ మందిరం నిర్మాణ ఉద్యమం కోసం అశోక్ సింఘాల్ దేశవ్యాప్తంగా అందరినీ చైతన్యపరిచారని, శతజయంతి సందర్భంగా వివిధ సామాజిక వర్గాలను, విశిష్ట వ్యక్తులను ఒక చోట కలిపే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణయ్య,మురళీ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో.. విభూది విఘ్నేశ్వరుడికి ఘన వీడ్కోలు!

**-ముందుగా చక్రతీర్థంతో అభిషేకించిన వేద పండితులు**
**-ఆ తరువాత వేద మంత్రాల నడుమ నిమజ్జనాన్ని ప్రారంభించిన చెవిరెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తుమ్మలగుంటలో కొలువుదీరిన విభూది విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. 11 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నిమజ్జనానికి ముందు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి విభూది వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాల వినాయక కమిటీ ఛైర్మన్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

చక్రతీర్థంతో ప్రత్యేక అభిషేకం - తుమ్మలగుంటలో జరుగుతున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా లభించిన చక్రతీర్థంతో విభూది వినాయకుడికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిమజ్జనంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు పాల్గొన్నారు. నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తుమ్మల గుంటలో భక్తి సందడి నెలకొంది.

ఏడు టన్నుల విభూదితో విగ్రహం- శ్రీశైలం, మహానంది తదితర శైవక్షేత్రాల నుంచి సేకరించిన పవిత్ర విభూదితో సుమారు ఏడు టన్నుల భారీ విగ్రహాన్ని రూపొందించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ విభూది వినాయకుడిని 11 రోజుల పాటు భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. నిమజ్జన సమయంలోనూ స్వామి వారిని చివరిసారిగా దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

విభూది ప్రసాదం కోసం భక్తుల ఆసక్తి- నిమజ్జనం సందర్భంగా విగ్రహంలోని పవిత్ర విభూదిని ప్రసాదంగా స్వీకరించేందుకు భక్తులు ఆసక్తి చూపారు. విభూది కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరికీ పవిత్ర విభూది ప్రసాదం అందేలా బాల వినాయక కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. దీంతో విభూది వినాయకుడి నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది.

## గూడూరులో జర్నలిస్టులకు నేషనల్ వర్క్ షాప్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,




గూడూరు పట్టణంలోని ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీ శుక్రవారం జర్నలిస్టుల కు రిపోర్టింగ్ అండ్ ఎడిటింగ్ టెక్నాలజీ పై వన్డే నేషనల్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని పలువురు అధికారులు సీనియర్ జర్నలిస్టులు హాజరవుతున్నారని వన్డే వర్క్ షాప్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ పాల్గొని నూతన టెక్నాలజీ వార్తల సేకరణ పై అవగాహన పెంచుకోవాలని కాలేజీ యాజమాన్యం కోరారు

## ఘనంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ వద్ద ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా ముగిసాయి స్వామివారికి విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . గూడూరు రైల్వే క్వార్టర్స్ వద్ద ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా విఘ్నేశ్వరునికి పలు రకాల పుష్పాలతో విశేష అలంకరణ ఏర్పాటు చేసి గణపతి హోమం పూర్ణాహుతి మంగళ వాయిద్యాలతో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు ఉభయకర్తలుగా కోడూరు మీరా రెడ్డి కల్పలత కుటుంబ సభ్యులు వ్యవహరించారు. గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు



# స్కాలర్‌షిప్‌లు ఎక్కడ? ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎక్కడ?

**• విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు వద్దు -- వెంటనే బకాయిలు విడుదల చేయాలి.**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట.



విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట గాంధీ మందిరం వద్ద తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాంత ఎస్‌ఎఫ్‌డీ కో-కన్వీనర్ తడుకు చందు పాల్గొని ప్రభుత్వాన్ని విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. "స్కాలర్‌షిప్‌లు కావాలి... ఫీజు రీయింబర్స్‌మెంట్ రావాలి" అంటూ విద్యార్థుల తరఫున నినదించింది. అర్హులైన విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వల్ల విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు.విద్యార్థుల పాలిట శాపంగా మారిన 77ను తక్షణమే రద్దు చేసి, అర్హులైన విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని తడుకు చందు డిమాండ్ చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని, యూనిఫాం, పుస్తకాలు, బ్రాండింగ్ తదితర పేర్లతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపే విధానాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఇష్టారాజ్యంగా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.తిరుపతి జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలలను గుర్తించి మూసివేయడంతో పాటు సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితులను మెరుగుపరచాలని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించాలని కోరారు.ఈ సందర్భంగా తడుకు చందు మాట్లాడుతూ, "విద్యార్థుల హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి. 77ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత పెద్దస్థాయిలో ఉద్యమాలు చేపడతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ ఆరిఫ్ నగర కార్యదర్శి నవీన్ కుమార్ మరియు నగర కమిటీ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# "మా అంగన్వాడి- మా బాధ్యత"పై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,




9వ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా థీమ్--3: సమాజ భాగస్వామ్యం, జవాబుదారితనంలో భాగంగా గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా "మా అంగన్వాడి -- మా బాధ్యత" ఎస్ ఎన్ పి సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పంచాయతీ సభ్యులు, యువతను భాగస్వామ్యం చేస్తూ అంగన్వాడి కేంద్రాల పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ, అలంకరణ, పోషణ వాటిక సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ మెహబూబీ పాల్గొని అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రత, పరిసరాల అభివృద్ధి, పోషణ వాటిక సంరక్షణలో సమాజ భాగస్వామ్యం, ప్రతి ఒక్కరి బాధ్యతపై తల్లులు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా, పిల్లలకు అనుకూలంగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఎస్ హెచ్ జి సభ్యులు, పంచాయతీ సభ్యులు, యువత చురుకుగా భాగస్వామ్యం కావాలని సూచించారు.

బాలికల సంరక్షణ, విద్యపై అవగాహన

అనంతరం బేటీ బచావో--బేటీ పడావో కార్యక్రమంపై ఐసిపిఎస్ అధికారి సుమలత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలికలను సమాజంలో సమాన హక్కులు, సమాన అవకాశాలతో పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

బాలికల పట్ల వివక్షకు తావులేకుండా ఆడపిల్లను భారంగా కాకుండా కుటుంబానికి, సమాజానికి విలువైన భవిష్యత్ తరంగా భావించాలని తెలిపారు. బాలికల విద్యను మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్సహించడం, వారి భద్రతకు తల్లిదండ్రులు మరియు సమాజం బాధ్యత వహించడం, బాలికలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలు, రక్షణ వ్యవస్థలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలికల పట్ల గౌరవం, సమానత్వం, భద్రత వంటి విలువలను చిన్ననాటి నుంచే కుటుంబం మరియు సమాజం పెంపొందించాలని, "బేటీ బచావో -- బేటీ పడావో'' సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయడంలో అంగన్వాడి కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సుమలత సూచించారు.అనంతరం జిల్లా కోఆర్డినేటర్ సాయి సౌమ్య గారు ప్రధాన మంత్రి మాతృ వందన, పోషణ, ట్రాకర్, నవచేతన స్క్రీనింగ్ తదితర అంశాలపై అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు, పోషణ సంబంధిత సేవలను అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా అందించేందుకు క్షేత్ర స్థాయిలో బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

అనంతరం మంచి సేవలు అందించిన 5 మంది కార్యకర్తలకు సన్మానం చేయడమైనది.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజన, హైమావతి, రేణుక, చెంచులక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి జనసేన పార్టీలో వైసీపీ నాయకులు, యువకుల భారీ చేరిక

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి జనసేన పార్టీ కార్యాలయంలో ఈరోజు వైసీపీ నాయకులు గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆా.వీ.పుత్తూరు చెందిన సుమారు 40 మంది నాయకులు, యువకులు జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ నాయకులు, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలు, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను విశ్వసించి యువత స్వచ్ఛందంగా జనసేనలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ నాయకత్వానికి ప్రజల్లో విశేష ఆదరణ పెరుగుతోందని, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూడా జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, యువకులు జనసేన కుటుంబంలో చేరనున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన గిరి ప్రసాద్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చూపిస్తున్న చిత్తశుద్ధి, పారదర్శక పాలన, ప్రజల పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించి తాము జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈరోజు జనసేన పార్టీలో చేరిన వారిలో గిరి ప్రసాద్, రమేష్, సురేష్, చెంగయ్య, కమలాకర్, మోహన్, లోకనాథం, ప్రశాంత్, చిన్న కుప్పయ్య, హరి, నరేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జయప్రకాష్, కుమార్, గరికపాటి చంద్ర, మహేష్, చిరంజీవి, రఘు, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కోగిల ముని చంద్ర పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి. మునిచందు పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ సర్కిల్ నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నిరుపేదలకు అన్నదానం చేసి, ప్రజలకు భోజనం అందించారు. విద్యార్థులు, యువత మరియు ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న కోగిలి. మునిచందు పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య, ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివ, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి మించల. శివకుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారుశీల, విద్యార్థి సంఘ నాయకులు శివ, అభి, నవభారతి యువజన సంఘం గరికపాటి రమేష్ గాంధీ, విద్యార్థులు షాహిద్, సల్మాన్, ముఖేష్, చైతు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కోగిలి. మునిచందుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులు, యువత మరియు ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు.



# సిబియన్ పాలనలో ప్రగతి పథాన పట్టణాలు -మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
గత వైసిపి పాలనాకాలంలో నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పురపాలక వ్యవస్థను బాగు చేసి ముందుకు తీసుకెళుతున్న సియం చంద్రబాబు నాయుడు పాలనలో పట్టణాలు ప్రగతి పథంలో పరుగులు తీస్తున్నాయని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.

**పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా అడుగులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురపాలక సంఘాలు మరియు నగరపాలక సంస్థల పరిధిలో మౌలిక సౌకర్యాల అభివృద్ధి ద్వారా పచ్చదనంతో నిండిన పరిశుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా చేసుకొని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిన్నటి రోజు 26 జిల్లాల్లోని 123 పురపాలక సంఘాలలో 11,360 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సియం చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో శంఖుస్థాపన చేయడం శుభ పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు.

**శ్రీకాళహస్తి పట్టణ సర్వతోముఖ అభివృద్ధికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి**

మాజీ మంత్రి వర్యులు, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి తగ్గ తనయుడిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి పట్టణ సర్వతోముఖ అభివృద్ధికి బాటలు వేసి, ప్రభుత్వం నుండి అవసరమైన నిధులను రాబడుతూ పక్కా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నారని కొనియాడారు. దీనిలో భాగంగానే అమృత్ 2.0 పథకం ద్వారా సుమారు 45 కోట్ల రూపాయల వ్యయంతో నీటి వనరుల పునరుద్ధరణ, తాగునీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల వ్యవస్థలను అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇలా పనులు జరుగుతున్నవి, టెండర్ దశ మరియు పాలనా అనుమతుల దశలో మొత్తం కలిపి 137.41 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో జరిపించడం సుధీర్ రెడ్డి గారి అంకితభావాన్ని తెలియజేస్తుంది అని కొనియాడారు.

**సియం నాయకత్వంలో పట్టణాల ఆధునీకరణ**

రాబోయే సంవత్సరాలలో రాష్ట్రం లోని పట్టణాల రూపురేఖలు పూర్తిగా మార్చేసి, ఆహ్లాదకరమైన మరియు అత్యుత్తమ ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగినవిగా అభివృద్ధి చేయడానికి సుమారు 7,469 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రెండు వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు, ఐదు వందలకు పైగా పార్కులు, రెండు వందల కిలోమీటర్ల డివైడర్లు, నాలుగు వందల కిలోమీటర్ల వీధి దీపాల వ్యవస్థ ఆధునీకరణ, మూడు వందల కిలోమీటర్ల మురుగునీటి కాలువల నిర్మాణం వంటి కార్యక్రమాలతో పాటు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా 3,890 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత సియం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు.

**ప్రతీ పట్టణం ఒక వారాంతపు విడిది కేంద్రంగా అభివృద్ధి కావాలి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతీ పట్టణం ఒక వారాంతపు విడిది కేంద్రంగా తయారు చేసుకోవడం ద్వారా ఎక్కడికక్కడ ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించి, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని చంద్రబాబు నాయుడు గారు సూచించడం ఆయన యొక్క దార్శనికతకు నిదర్శనం అని కొనియాడారు. పట్టణాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం, అత్యుత్తమ మరియు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలలో ఆరోగ్యపరమైన ఇబ్బందులు లేకుండా చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులే మాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి మినరల్స్ ఏర్పాటు చేయవద్దు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
సప్తగిరి మినరల్స్ మా ప్రాంతంలో వద్దు... సిలికా త్రవ్వకాలు చేయవద్దు.. ససేమిరా అన్న చిల్లకూరు మండలం వోమిడి గ్రామస్తులు వోమిడి గ్రామంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, చిల్లకూరు మండలం, మోమిడి గ్రామంలోని సర్వే నెంబర్ 696 ఓపెన్ కాస్ట్ పద్ధతిలో 8.693 హెక్టార్ల లీజు స్థలంలో సాలీన 80,567 టన్నుల సిలికా ఇసుక మైనింగ్ కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ.. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి... త్రాగునీటి ఇబ్బందులు.. రైతాంగం నష్టపోతుంది అంటున్న గ్రామస్తులు..

# గూడూరులో జర్నలిస్టులకు నేషనల్ వర్క్ షాప్



ప్రజా భూమి ప్రతినిధి
గూడూరు,
గూడూరు పట్టణంలోని ఎస్ కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీ శుక్రవారం జర్నలిస్టుల కు రిపోర్టింగ్ అండ్ ఎడిటింగ్ టెక్నాలజీ పై వన్డే నేషనల్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని పలువురు అధికారులు సీనియర్ జర్నలిస్టులు హాజరవుతున్నారని వన్డే వర్క్ షాప్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ పాల్గొని నూతన టెక్నాలజీ వార్తల సేకరణ పై అవగాహన పెంచుకోవాలని కాలేజీ యాజమాన్యం కోరారు

# సాగునీరు, త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెలకొన్న సాగునీరు, త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతులు, ప్రజలకు ఉపశమనం కల్పించాలని సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన అన్నారు. నీటి కొరత కారణంగా రైతులు పంటలు సాగు చేసుకునే పరిస్థితి లేక నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నీటి సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించాలని, చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరులను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ ప్రధాన డిమాండ్లు:

– రైతులకు అవసరమైన సాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలి.

– త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి నిరంతర నీటి సరఫరా కల్పించాలి.

– అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించాలి.

– చెరువులు, కాలువలు, నీటి వనరులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలి.

– సాగునీటి విడుదల, నీటి లభ్యతపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలి.

– భవిష్యత్తులో నీటి కొరత లేకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలి.

"నీరు ప్రజల ప్రాథమిక అవసరం. రైతుకు సాగునీరు, ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి" అని జనమాల గురవయ్య అన్నారు. ఈ సందర్భంగా పై సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన వినతి పత్రాన్ని శ్రీకాళహస్తి ఆర్డీవో గారికి అందజేసి, నియోజకవర్గంలోని సాగునీరు, త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్. మణి, ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్, శ్రీకాళహస్తి రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, మల్లికార్జున, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ ఆదేశాల మేరకు శిక్షణలోని పోలీసు సిబ్బందికి 'సమాచార దీపిక' పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
పోలీసు శాఖలో కొత్తగా విధుల్లోకి ప్రవేశిస్తున్న శిక్షణలోని సిబ్బందికి ఉపయోగపడే విధంగా రూపొందించిన 'సమాచార దీపిక'ను తొమ్మిదో పోలీసు బెటాలియన్‌లో పంపిణీ చేశారు. డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన ఈ సమాచార దీపికలో పోలీసు సిబ్బందికి సంబంధించిన సేవా అంశాలు, ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు, ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు. ఈ మేరకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం లోని తొమ్మిదో పోలీసు బెటాలియన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తొమ్మిదో బెటాలియన్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు శిక్షణలో ఉన్న సిబ్బందికి సమాచార దీపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది తమ విధులు, సేవా నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులపై పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు ఈ సమాచార దీపిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ కాలంలోనే కాకుండా భవిష్యత్తులో విధి నిర్వహణ సమయంలోనూ దీనిని ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, శిక్షకులు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చంద్రగిరి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఏ లు నిరసనలు..!

## విఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: బాల కాశి..



ప్రజా భూమి ప్రతినిధి,
చంద్రగిరి:
వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చంద్రగిరి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకాశి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకాశి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన విఆర్ఏలందరికీ వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, విఆర్ఏ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, రూ. 10,500 జీతంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారింది. 2018 నుంచి ఇప్పటివరకు విఆర్ఏలకు జీతాలు పెంచలేదు. తెలంగాణ తరహాలోనే ఏపీలోనూ విఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా 550కి పైగా మండలాల్లో విఆర్ఏల దీక్షలు ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తాం, డిమాండ్లు నెరవేర్చకపోతే 'చలో విజయవాడ' చేపడతాం అని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెంటనే చొరవ తీసుకొని వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. గతంలో ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు ఇచ్చిన హామీలు అమలు పరచకుండా వీఆర్ఏలను దగా చేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సత్యాగ్రహ దీక్షలు మండలంలోని వీఆర్ఏలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దార్ కార్యాలయంలో సమర్పించారు.

# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు అక్టోబర్ 2న శంకుస్థాపన



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
రాయలసీమ దశ దిశ మార్చే హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించనుంది. మదనపల్లెలో అక్టోబర్ 2వ తేదీన కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ఈ ప్రాజెక్టును ప్రారంభిచనున్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం కింద రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు వివిధ రూపాల్లో ఇవ్వనుంది. వీటికి తోడు మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా రానున్నాయి. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషితో, కేంద్రంతో సమన్వయంతో ఈ ప్రాజెక్టును సాధించారు. దీని ద్వారా కరువు పీడిత ప్రాంతాల్లో హార్టికల్చర్ రంగానికి ఊతం ఇచ్చే కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తున్న ప్రభుత్వం...మరోవైపు హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం ద్వారా ఆ ప్రాంతాల్లో సంపద పెరిగేందుకు, రైతులు లబ్ది పొందేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. మదనపల్లెలో జరిగే ఈ కార్యక్రమంతో పాటు 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్'కు కూడా శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయం రంగంలో అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు అయ్యే ఈ అగ్రికల్చర్ స్కూల్‌ను రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం ఇతోధికంగా కృషి చేసిన ముఖ్యమంత్రి కి మరియు వ్యయసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు రాయలసీమ వాసిగా మాజీ వ్యయసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వాడపల్లి జయచంద్ర నాయుడు తెలిపారు

# రావూరి సతీష్ నాయుడు చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు
ఏర్పేడు మండలం మునగలపాలెం గ్రామంలో ఇటీవల పాము కాటుతో మరణించిన రావూరి సతీష్ నాయుడు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు రంగినేని చెంచయ్య నాయుడు మోహన్ నాయుడు,బత్తల గిరి నాయుడు, పూల హేమాక్షి, శశి, బాబు ,సురేంద్ర,చిరంజీవులు నాయుడు, క్రిష్ణప్ప మొదలియార్, గుణా యాదవ్, రాచేటి సుబ్రమణ్యం ఎని రమణ, రామదాసు, వై మనోహర్ మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేణిగుంట ఎంపీడివో కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండల పరిషత్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖా నిబంధనల ప్రకారం మండల ప్రాదేశిక సభ్యుల (ఎంపీటీసీ) ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రేణిగుంట మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో భాగంగా ప్రజాప్రతినిధులు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ, పూల గుచ్ఛాలు మరియు జ్ఞాపికలతో సత్కరించుకున్నారు. గత ఐదేళ్ల కాలంలో మండల అభివృద్ధికై తాము చేసిన కృషి ఎదుర్కొన్న అనుభవాలను ఈ వేదికగా సభ్యులు ప్రసంగించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు, ప్రజా సంక్షేమానికి తాము అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



# పార్టీలకు అతీతంగా చంద్రగిరి నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజా భూమి ప్రతినిధి,
చంద్రగిరి:
చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈసర్వసభ సమావేశానికి ఎంపీపీ, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మండల పరిధిలోని సమస్యల గూర్చి ఎంపీటీసీలను ,ఎంపీపీని అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి మండలం పరిధిలోని పంచాయతీలలోని సమస్యలు డ్రైనేజ్, వాటర్ ట్యాంక్, పైప్ లైన్, ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు, ప్రజాప్రధినిధులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలను పరిశీలించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజాప్రతినిధులకు తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు స్థలం సేకరణకు , పలు సీసీ రోడ్లు, తారు రోడ్లు అభివృద్ధికి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది అని తెలిపారు. ప్రతిపాదనాలు మంజూరు అయిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు..... అభివృద్ధి జరిగితే చంద్రగిరి రూపు రేఖలు మారుతాయి అన్నారు. అలాగే నాగాలమ్మ మలుపు నుండి శ్రీనివాసమంగాపురం, కాలురు వరకు 80 అడుగుల రోడ్డు వీలైంత త్వరలో పూర్తిచేస్తా మన్నారు. నేటితో పదవికాలం ముగియనున్న ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైకాపా నాయకుడు హరి కొండ హరిప్రసాద్‌ను పరామర్శించిన అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
వైఎస్ఆర్సిపి నాయకుడు హరి కొండ హరిప్రసాద్‌ను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు బుధవారం వారి స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల హరిప్రసాద్‌కు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ చేతికి శస్త్రచికిత్స జరిగిందనే విషయం తెలుసుకున్న అంజూరు తారక శ్రీనివాసులు, ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాలు మరియు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ఉదయగిరి తేజూరాయలు, భానురాయలు, ప్రసాద్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ లు చేస్తున్న నిరసనలకు మద్దతుగా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల మద్దతు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
తొట్టంబేడు మండల రెవిన్యూ కార్యాలయం ముందు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గ్రామ సహాయకులు చేస్తున్న నిరసనలకు ఏపీ రైతు సంఘం,, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వారికి మద్దతును తెలియజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జనమాల గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మించల శివకుమార్ నియోజకవర్గ నాయకులు శ్రీనివాసులు స్ట్రీట్ వండర్స్ జిల్లా నాయకులు సర్దార్ శివ ప్రజానాట్యం మండల జిల్లా అధ్యక్షులు చారులత మరియు వీఆర్ఏలు శివ, భవాని వీరికి మద్దతుగా వీఆర్వోలు పాల్గొన్నారు



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 24 సెప్టెంబరు 2026

# గరికపాటి ప్రవచన వేదిక మార్పు

## -లేపాక్షి ఆలయ ప్రాంగణం నుంచి హిందూపురం వాసవీ ధర్మశాలకు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి వారి ఆశీస్సులతో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సహకారంతో ఈ నెల 29న నిర్వహించనున్న గరికపాటి నరసింహారావు కార్యక్రమం వేదికను మార్చినట్లు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో లేపాక్షి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో వేదికను హిందూపురంలోని శ్రీ వాసవీ ధర్మశాల ఫంక్షన్‌హాల్‌కు మార్చినట్లు బుధవారం వెల్లడించారు. ఈ నెల 29న సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. వేదిక మార్పును ప్రజలు గమనించాలని, కార్యక్రమానికి హాజరయ్యే వారు హిందూపురంలోని శ్రీ వాసవీ ధర్మశాల ఫంక్షన్‌హాల్‌కు రావాలని ఆయన కోరారు.

# రైలు కింద పడి గుర్తుతెలియని యువతి మృతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రైల్వే స్టేషన్ సమీపంలోని గుడ్డం రంగనాథస్వామి ఆలయం వద్ద బుధవారం గుర్తుతెలియని యువతి రైలు కిందపడి మృతి చెందింది. యువతి మృతి అనుమానాస్పదంగా ఉండటంతో రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతురాలి వివరాలు, ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. రైల్వే పోలీసుల వివరాల మేరకు.. గుడ్డం రంగనాథస్వామి ఆలయం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై యువతి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రైల్వే పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. యువతి వయసు సుమారు 20--25 సంవత్సరాల మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే ఆమె ఎవరు, ఏ ప్రాంతానికి చెందినవారన్నది ఇంకా తెలియరాలేదు. యువతి రైలు కింద పడటానికి గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆమె స్వయంగా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందా, ఎవరైనా హత్య చేసి మృతదేహాన్ని రైల్వే ట్రాక్‌పై పడేశారా, లేక ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందిందా అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను సేకరించడంతో పాటు, పరిసర ప్రాంతాల్లోని వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మృతురాలి ఆచూకీ కోసం ఆమె ఫొటో, దుస్తులు తదితర వివరాలను ఆధారంగా చేసుకుని సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించే చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక, దర్యాప్తులో వెలుగులోకి వచ్చే ఆధారాల ఆధారంగా యువతి మృతికి అసలు కారణం నిర్ధారణ అవుతుందని రైల్వే పోలీసులు తెలిపారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట (రూరల్)

22-09-2026 తేదీ రాత్రి సుమారు 07:30 గంటల సమయంలో, రేణిగుంట మండలం, ఎల్లమశీద్యం గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లపళ్ళెం హారిజనవాడ గ్రామానికి నీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న పంచాయతీ మోటార్‌ను ఆఫ్ చేసేందుకు వెళ్లిన మంచికాయలు రేణుకార్జున, వయస్సు 47 సంవత్సరాలు, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన చోటు చేసుకుంది. చింతకాయలరేణుకార్జున మోటార్‌కు సంబంధించిన స్టార్టర్‌ను ఆఫ్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై, గట్టిగా అరుస్తూ కిందపడిపోయి స్పృహ కోల్పోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు అతడిని చికిత్స నిమిత్తం రేణిగుంటలోని సన్ రైస్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమికంగా పరిశీలించి, మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రుయా హాస్పిటల్‌కు తరలించాలని సూచించారు. అనంతరం అతడిని తిరుపతిలోని రుయా హాస్పిటల్‌కు తరలించగా, అక్కడ డ్యూటీ వైద్యులు రాత్రి సుమారు 09:52 గంటలకు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ప్రాథమిక వివరాల ప్రకారం, పంచాయతీ మోటార్‌కు సంబంధించిన స్టార్టర్‌కు విద్యుత్ సరఫరా చేసే వైరు దెబ్బతినడంతో, స్టార్టర్‌కు అమర్చిన ఐరన్ బాక్స్‌కు విద్యుత్ ప్రసారం జరిగి ఉండవచ్చని, దానిని పట్టుకున్న సమయంలో విద్యుత్ షాక్ తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.మృతుని భార్య తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త మృతిపై తనకు ఎటువంటి అనుమానం లేదని పేర్కొన్నారు.ఈ సంఘటనపై గాజులమశీద్యం పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలపై తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఈ నెల 30లోపు పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి

## సబ్-రిజిస్ట్రార్ కు స్పష్టమైన ఆదేశాలు - బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల

ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పులివెందుల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పేదలకు కేటాయించిన ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి సబ్-రిజిస్ట్రార్ ను ఆదేశించారు.బుధవారం ఆయన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో సమావేశమయ్యారు. పేదలకు కేటాయించిన డీకేటీ మరియు ప్రభుత్వ ఇళ్లను పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించి, వారికి పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్, రెవెన్యూ శాఖల నుంచి రిజిస్ట్రేషన్ కు కావాల్సిన పత్రాల గురించి చర్చించారు. కలెక్టర్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, దానికి కావాల్సిన పత్రాలను రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకున్నామని బీటెక్ రవి తెలిపారు. ఎలాంటి తప్పులు, అలసత్వం లేకుండా కచ్చితంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, డీకేటీ లబ్ధిదారులకు పట్టాదారులుగా రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందేలా కృషి చేయాలని సబ్-రిజిస్ట్రార్ ను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు

- సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు జాతర ఉత్సవాలు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- సామాన్య భక్తులకు ప్రాధాన్యత : వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ
- ట్రాఫిక్, క్రౌడ్, ప్రొసెషన్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి :జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

వెంకటగిరిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలను ఈ ఏడాది మరింత ఘనంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుదవారం వెంకటగిరి నగరం పింజలి వీరయ్య కళ్యాణ మండపం నందు జిల్లా కలెక్టర్ వెంకటగిరి ఎమ్మెల్యే కొరుగొండ్ల రామకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి, పోలేరమ్మ ఆలయ చైర్మన్ గొల్లగుంట మురళి కృష్ణ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ మరియు శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ దేవస్థానం ప్రత్యేక అధికారి విజయరాజు, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులతో కలిసి వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 27వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ఐదు రోజుల పాటు పోలేరమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ఘటోత్సవంతో జాతర ప్రారంభమై, సెప్టెంబర్ 30న అమ్మవారి ప్రధాన ఉత్సవం, అక్టోబర్ 1న నిలువు, నిష్క్రమణ కార్యక్రమాలతో జాతర ముగుస్తుందని వివరించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున గత సంవత్సరాల్లో ఎదురైన చిన్నచిన్న సమస్యలను సమీక్షించి, ఈసారి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్, క్యూ మేనేజ్‌మెంట్, పారిశుధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతర సందర్భంగా సుమారు 1,200 మంది పోలీసు సిబ్బందిని భద్రతా విధుల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. వీఐపీ దర్శనాలను ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మాత్రమే నిర్వహించేలా సమయాన్ని నిర్ణయించామని, సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.'స్త్రీ శక్తి' పథకాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తుల రవాణా కోసం గత సంవత్సరం 90 బస్సులు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం 150 బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.వెంకటగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఎదురైన చిన్నచిన్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తుల సంఖ్య గతంలో కంటే 30 నుంచి 40 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకుని క్యూ లైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ మార్గాలను ముందుగానే ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం బస్సులు సరిపోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని కోరినట్లు, సుమారు 50 అదనపు బస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇవ్వడమే ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భక్తులు క్రమపద్ధతిలో క్యూ లైన్ల ద్వారా వెళ్లి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.రూ.300 దర్శన టికెట్లను ముందుగానే కొనుగోలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, భక్తులు ముందుగా టికెట్ తీసుకుని ప్రత్యేక క్యూ లైన్ ద్వారా దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. ఎవరినీ ఇబ్బంది పెట్టే విధంగా గుంపులుగా క్యూ లైన్లలోకి తీసుకురాకుండా చూడాలని కోరారు. ఈసారి జాతరలో రూ.40 లక్షలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి కళాకారులు పాల్గొనేలా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు అభిప్రాయ సేకరణ నిర్వహించగా, 81 శాతం మంది కాలేజీ గ్రౌండ్ లో కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తం చేసినందున ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా వేదికను కాలేజీ గ్రౌండ్‌కు మార్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. జాతరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, క్రౌడ్ మేనేజ్‌మెంట్, ప్రొసెషన్ మేనేజ్‌మెంట్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన మార్గాలను ముందుగానే నిర్ణయించి ట్రాఫిక్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లను అవసరమైన మేరకు పొడిగించి, భక్తులు లోపలికి వెళ్లే సమయంలోనే కాకుండా దర్శనం అనంతరం బయటకు వచ్చే సమయంలో కూడా రద్దీ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. చివరి రథోత్సవం, ఊరేగింపు సమయంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. విద్యుత్, మున్సిపల్, ఫైర్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని రహదారులు, విద్యుత్ సదుపాయాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈసారి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి, వివిధ శాఖలకు చెందిన అధికారులు అక్కడ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా జాతర ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షించి, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత సిబ్బందిని అక్కడికి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతంగా నిర్వహిస్తాయని ఎస్పీ తెలిపారు. స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న మీడియా ప్రతినిధులు కూడా తమ విలువైన సూచనలు అందించి సహకరించాలని కోరారు. అన్ని శాఖల సమన్వయం, ప్రజలు మరియు భక్తుల సహకారంతో శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా, ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శ్రీనివాసరావు, డీఎస్పీలు చెంచుబాబు, గీతా కుమారి, డి ఎమ్ అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనంద మూర్తి, అగ్నిమాపక అధికారి రమణయ్య, వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలగుంటలో శాస్త్రోక్తంగా చక్రస్నానం

## పుణ్యస్నానం ఆచరించిన చెవిరెడ్డి దంపతులు - పూర్ణాహుతి, ధ్వజావరోహణంతో ముగిసిన కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలంతుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించిన చక్రస్నానం, పూర్ణాహుతి, ధ్వజావరోహణంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల చివరి రోజు ఉదయం ఆలయ సమీపంలోని పుష్కరిణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకన్నకు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజన సేవను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుదర్శన చక్రాన్ని పుష్కరిణిలో పవిత్ర స్నానం చేయించారు. చక్రతాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహించిన అనంతరం భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి గోవింద నామస్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు వారి కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

**లోక సంక్షేమం కోసం చక్రస్నానం**

తొమ్మిది రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వెన్నంటి ఉండి అన్ని వాహన సేవలు, క్రతువులు విజయవంతంగా నిర్వహించిన చక్రతాళ్వార్‌కు చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీ. లోక సంక్షేమం, భక్తుల సుఖశాంతులను ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర క్రతువును నిర్వహించారు. రాత్రి తిరుచ్చి వాహనంపై శ్రీ కల్యాణ వెంకన్న, చక్రతాళ్వార్ విహరించారు. అనంతరం యాగశాలలో మహా పూర్ణాహుతి నిర్వహించి, కుంభజలంతో గర్భాలయంలో సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ధ్వజావరోహణం నిర్వహించడంతో తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలు సంపూర్ణమయ్యాయి.

**అందరి సహకారంతో విజయవంతం**

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు గ్రామస్తులు, భక్తులు, ప్రజలు, ఆలయ సిబ్బంది, అధికారుల సహకారంతో విజయవంతంగా ముగిశాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ప్రభుత్వ మాజీ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన మాటకు కార్యరూపం దాలుస్తున్న పరిశ్రమలు

- అనుపల్లెలో 473 ఎకరాలలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు
- 1000 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందు అడుగులు
- ఎమ్మెల్యే నాని చొరవతో కార్య రూపం.పరిశ్రమల స్థాపనకు ఏపీఐఐసీ గ్రీన్ సిగ్నల్.



ప్రజా భూమి ప్రతినిధిరామచంద్రాపురం,

యువనేత,మానవ వనరులు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి రామచంద్రాపురం మండలం, అనుపల్లెలో పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో పరిశ్రమల ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఏపీ ఐఐసీ విసిడయండి కిఎమ్మెల్యే అనుపల్లి వద్ద పరిశ్రమలకు అనువుగా ప్రభుత్వ స్థలం ఉందని తెలియజేస్తూ లేఖ రాయడంతో పరిశ్రమల స్థాపనకు కార్యరూపం ఏర్పడింది. బుధవారం సాయంత్రం తహశీల్దార్ యు మధుసూదన్ రావు రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఇంతలో కొంతమంది వైసీపీ మూకలు ఫ్యాక్టరీలు వద్దు..... ఉద్యోగాలు వద్దు అంటూ రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. యువతకు ఉద్యోగాలు, స్థానికులకు ఉపాధి: అనుపల్లికి సమీపంలో ఉన్న గ్యాప్ ఏరియా లో పరిశ్రమల స్థాపన జరిగితే ... రామచంద్రాపురం మండలానికే కాక చంద్రగిరి నియోజకవర్గానికి తలమానికం అవుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పడే పరిశ్రమలతో1000 మంది స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. అంతేకాక స్థానిక గ్రామాల లో రోడ్లు, మౌలిక వసతులు అభివృద్ధి చెందుతున్నాయి. పరిశ్రమల స్థాపన వల్ల చుట్టుపక్కల భూముల విలువలు పెరుగె అవకాశం ఉంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ ప్రాంతానికి తిరుగులేని మహర్దశ కలుగుతుంది అనటంలో ఎలాంటి సందేహం లేదు. రైతుల ముసుగులో పరిశ్రమల ఏర్పాటును అడ్డుకుంటున్న వైసిపి మూకలు, అభివృద్ధి జరిగితే తమ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని కొంతమంది అభివృద్ధి నిరోధకులు వైసిపి చోటాగాళ్ళుపరిశ్రమల స్థాపనను అడ్డుకునేందుకు కొంతమంది అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారు. లేనిపోని వివాదాలను సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అనుపల్లె పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం వైసీపీ నాయకులకు ఇష్టం లేదా... ప్రశ్నిస్తున్న యువత. పరిశ్రమలు ఏర్పాటు చేసే స్థలం గ్యాప్ ఏరియా.... ఎవరికి పట్టాలు ఇవ్వలేదు. అంతా ప్రభుత్వ భూమేనని . ఇక్కడ ఎలాంటి వ్యవసాయ పనులు చేసిన దాఖలాలు లేవు. కొంతమంది అనాధికారికంగా తాముకబ్జా చేసిన భూములు పోతాయని అడ్డుకుంటున్నారు. అనుపల్లెలో పరిశ్రమల స్థాపన పట్ల ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.వెనుకబడిన మారుమూల ప్రాంతమైన తమ ప్రాంతాన్ని గుర్తించి అభివృద్ధి చేయటానికి పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మన ప్రాంతం అభివృద్ధి చెందితే మన భవిష్యత్తే కాక రాబోవు తరాల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దీనికి పార్టీలకు వర్గాలకు అతీతంగా స్థానిక ప్రజలు, రైతులు, విద్యావంతులు, రాజకీయ పార్టీల నాయకులు అందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. పరిశ్రమల పేరుతో భూములు కబ్జా చేస్తున్నారని కొంతమంది విష్ప్రచారం చేయడం మానుకోవాలని, ఆ భూమిలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఏర్పాటు చేస్తామని తహశీల్దార్ మధుసూదన్ రావు తెలిపారు. ప్రభుత్వ భూములో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలను అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద గుడారాలు తొలగించాలి

## - ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి గుడారాలు తొలగించాలని వినతి- మాజీ సర్పంచ్ పి.వి. చలపతి



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ గ్రామపంచాయతీ పరిధిలోని మారుతినగర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ కింద ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక గుడారాలను తొలగించాలని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నేత పి.వి. చలపతి కోరారు. ఈ మేరకు వేంపల్లె మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాల సమీపంలో గుడారాలు వేసుకుని పందులను మేపుతుండటంతో దుర్వాసన, ఈగలు, దోమల బెడదతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని చలపతి తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ స్తంభాల కింద గుడారాలు ఏర్పాటు చేసుకోవడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో గుడారాలు ఏర్పాటు చేయడం ఆక్రమణ కిందకు వస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసి పందులను అక్కడి నుంచి తొలగించాలని సూచించినట్లు చలపతి తెలిపారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని సర్వే చేసి గుడారాలను తొలగించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించి పాఠశాల పరిసరాలను, ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని పి.వి. చలపతి తహసీల్దార్‌ను కోరారు.

ప్రజాభూమి

పోలవరం

గురువారం, సెప్టెంబర్ 24, 2026



# కుండపోత వర్షం, పొంగుతున్న వాగులు వంకలు





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం .బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మండలం వద్ద మూడు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. అంతే కాకుండా చుట్టూ ప్రక్కల అటవీ ప్రాంతంలో కూడా భారీ వర్షాలు కురవడంతో, మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తూ కల్వర్టులు, రహదారుల పైనుంచి పొంగుతున్నాయి. అదేవిధంగా మండలంలోని అన్ని చెరువులు పొంగి అలుగుల పైనుంచి ప్రవహిస్తున్నాయి. మండల పరిధిలోని మోద్దులగూడెం గ్రామం వద్ద గల చెరువుకు వరద నీరు అధికమవడంతో చెరువు పొంగి అలుగులు మీద నుంచి పారుతుంది. కురుస్తున్న భారీ వర్షం ప్రభావంతో మండలంలోని అన్నవరం ఉమ్మడి వరం గ్రామాల మధ్య, అడవి వెంకన్న గూడెం, తుష్టివారిగూడెం గ్రామాల మధ్య, అదేవిధంగా తెల్లవారి గూడెం గ్రామం వద్ద గల వాగులు పొంగి రహదారుల పైనుంచి ప్రవహించాయి.

**చింతూరు డివిజన్ పరిధిలో అధికారుల హెచ్చరికలు జారీ**



చింతూరు డివిజన్ పరిధిలోని ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వల్ ఆదేశాలతో నాలుగు మండలాల్లో మండల స్థాయి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. తుఫాను వరదల పరిస్థితులను స్థానిక స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. మండల స్థాయిలో అందే సమాచారాన్ని సంబం ధి త తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీస్ శాఖ, ఇతర లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమ న్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సంప్రదింపు నంబర్లు డివిజనల్ కంట్రోల్ రూమ్ సబ్-కలెక్టర్ కార్యాలయం చింతూరు 9490026397, 8121729228. చింతూరు మండల కంట్రోల్ రూమ్ 9492527695, కూనవరం మండల కంట్రోల్ రూమ్ 9652814712, వీఆర్ పురం మండల కంట్రోల్ రూమ్ 8008100892, ఏటపాక మండల కంట్రోల్ రూమ్ 8332085268. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సమీప కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందిం చాలని అధికారులు సూచించారు.

ముఖ్యంగా వరద ప్రవాహాలు, నీట మునిగిన రహదారులు, ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. చింతూరు డివిజన్‌లో వర్షాలు, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపడుతున్నట్లు ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు.

## భారీ వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

మండల ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక ప్రస్తుతం మండలంలో భారీ వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్తానిక ఎస్ఐ సాదిక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు పడుతుం డటంతో వాగులు, చెరువులు కాలువలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి, కావున ఎవరూ కూడా చెరువుల వద్దకు కాలువలు వద్దకు వెళ్లకుండా ఉండాలని, అంతేకాకుండా అన్నవరం వాగు, జల్లి వారి గూడెం వద్ద ఉన్న సోకులేరు వాగు, తీవ్రంగా ప్రవహిస్తున్నది కావున తగు జాగ్రత్తలు తీసుకొని అటు వైపు వెళ్ళకుండా ఉండాలని తెలిపారు. చేపల వేటకు, వాహనాలు శుభ్రం చేసుకోవడానికి కాలు వల వద్దకు వెళ్లరాదని, వినాయక నిమజ్జనం సందర్భంగా ఎక్కువ మంది నిమజ్జనం సమ యంలో ఎక్కువ మంది వెళ్లకుండా, కొంతమంది మాత్రమే చెరువు వద్దకు వెళ్లి నిమజ్జనం చేసి, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించగలరని ఎస్ఐ పేర్కొన్నారు.

## తుఫాను ప్రభావం.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజా భూమి, రాజవొమ్మంగి: తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న ప్రాంతాలను రాజవొమ్మంగి సీఐ సన్యాసి నాయుడు, ఎస్సై వెంకటరావు బుధవారం పరిశీలించారు. వర్షాల తీవ్రత, వాగులు, కాలువల పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ.. తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని కోరారు. అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వాగులు, కాలువలు పొంగిపొర్లుతున్న సమయంలో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని హెచ్చరించారు.అదేవిధంగా భారీ వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లయితే వెంటనే పోలీసులకు లేదా కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసు, అధికార యంత్రాంగానికి సహకరించాలని సీఐ సన్యాసి నాయుడు, ఎస్సై వెంకటరావు కోరారు.

## చింతూరు పరిధిలోని పర్యాటక ప్రాంతాలు మూసివేత



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని, కొండ చరియలు విరిగిపడవచ్చునని, అందువల్ల చింతూరు పరిధిలోని పర్యాటక ప్రాంతాలు మూసివేస్తున్నామని, పర్యాటకులు గమనించాలని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు పోలీస్ సర్కిల్లోని మోతుగూడెం, పోల్లూరు, ఫోర్ బే క్యాంపు, వాటర్ ఫాల్స్, డొంకరాయి తదితర పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, అంగన్‌వాడీలకు సెలవు

**- ఇంచార్జి కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్**



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సెప్టెంబర్ 24) పోలవరం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు, చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఏ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం కూడా రేపు నిర్వహించరాదని సంబంధిత శాఖల అధికారులు ఈ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే అవకాశం ఉన్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం నుంచి వెలువడే సూచనలు, ఆదేశాలను ప్రజలు పాటించాలని కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో 12 మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.. వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దు



ప్రజాభూమి, రాజవొమ్మంగి :

ఉత్తరాంధ్ర పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో పోలవరం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేసింది. రానున్న రెండు రోజుల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని 12 మండలాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.భారీ వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షపు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో వాగులు, కల్వర్టులు దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు.అలాగే ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని, ప్రయాణించే సమయంలో రహదారి పరిస్థితులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని, వాగులు పొంగిపొర్లుతున్న సమయంలో వాటిని దాటే సాహసం చేయవద్దని సూచించారు. పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు వర్షాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని, అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బుధవారం, గురువారం రెండు రోజుల పాటు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని అధికారులు కోరారు.

## ఆర్ఎంపీ వైద్యుడు పై ఎసి/ఎస్టీ అట్రాసిటీ తీవ్రమైన బి ఎన్ ఎస్ కేసులు నమోదు చేయాలి



ఐటిడిఏ పిఓ కు బాధితులతో కలిసి ఆదివాసీ సంక్షేమ పరిషత్ వినతి

ప్రజాభూమి ప్రతినిధి కూనవరం

మండలంలోని కోతులగుట్టకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు తన పరిధికి మించి, అర్హత లేని వైద్యం అందించి ఇద్దరు అమాయక ఆదివాసీలు తెల్లం శ్రీకాంత్, బంధం లక్ష్మణ్ మృతికి కారణమైన ఘటనపై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పిఓ) కి ప్రత్యక్షంగా జిల్లా ఎస్పీకి ,ఏఎస్పీ కి పోస్ట్ ద్వారా ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు బాధితులు తరపున అధికారిక ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. మృతుడు తెల్లం శ్రీకాంత్ భార్య తెల్లం స్వర్ణ మృతుడు బంధం లక్ష్మణ్ సోదరుడు బంధం రాముడుల తరపున ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు నాయకత్వంలో బాధితులు బుధవారం సబ్ డివిజన్ ఐటిడిఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు మాట్లాడుతూ, శ్రీకాంత్ మృతిపై మండలంలోని పోలీసులు నమోదు చేసిన ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్. నెంబర్ 38/2026) లో కేవలం బలహీనమైన బి.ఎన్.ఎస్. సెక్షన్ 106(1) మాత్రమే పెట్టారని, ప్రాధాన్యత కలిగిన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్ట నిబంధనలను విస్మరించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. అంతేకాకుండా, అదే ఆర్ఎంపీ తప్పుడు వైద్యం వల్ల మరణించిన బంధం లక్ష్మణ్ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. అమాయక ఆదివాసీల ప్రాణాలు తీసిన ఆర్ఎంపీపై విధిగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు చట్టపరమైన తీవ్రమైన సెక్షన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో చట్టపరమైన న్యాయం చేకూర్చేందుకు ఎఫ్.ఐ.ఆర్. 38/2026 కి అదనపు సెక్షన్లు కలిపి, అలాగే బంధం లక్ష్మణ్ మృతిపై నూతన కేసు నమోదు చేయాలని వారు అధికారులను కోరారు. రెండు కేసులలోనూ బి.ఎన్.ఎస్. సెక్షన్ 105 (అర్హత లేని వైద్యంతో మరణానికి కారణమవ్వడం), బి.ఎన్.ఎస్. సెక్షన్ 106(1) (నిర్లక్ష్య వైద్యం వలన మరణం), బి.ఎన్.ఎస్. సెక్షన్ 110 (ప్రాణాంతక హాని తలపెట్టడం), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం సెక్షన్ 3(2)(v) (ఎస్టీ వర్గానికి చెందిన వ్యక్తిపై తీవ్ర నేరానికి పాల్పడటం), నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం సెక్షన్ 34 / ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ చట్టం (అనధికారిక వైద్య ప్రాక్టీస్) కింద పకడ్బందీ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ క్లినిక్‌ను తక్షణమే సీజ్ చేయాలని, అనాథలుగా మారిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెరో ₹30,00,000/- (ముప్పై లక్షల రూపాయల) ఎక్స్‌గ్రేషియా ఎస్సీ/ఎస్టీ చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు ఆర్ఎంపీ ను తక్షణమే అరెస్టు చేసి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసును ఖచ్చితంగా వర్తింపచేయకపోతే బాధితుల తరపున ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. బాధిత ఆదివాసీ కుటుంబాలకు సరైన న్యాయం జరిగే వరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాటం ఆపేది లేదని జిల్లా అధ్యక్షుడు కూర చిట్టిబాబు స్పష్టం చేశారు.



## 38 పతకాలతో అడ్డతీగల ఏకలవ్య సత్తా

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

క్లస్టర్ స్థాయి క్రీడా పోటీల్లో అడ్డతీగల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. అరకు ప్రాంతంలో ఇటీవల నిర్వహించిన ఏకలవ్య పాఠశాలల క్లస్టర్ స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి మొత్తం 38 పతకాలు సాధించారు.అథ్లెటిక్స్, యోగా, టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాఠశాలకు చెందిన 20 మంది బాలురు, 20 మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో 11 స్వర్ణ, 15 వెండి, 12 కాంస్య పతకాలు సాధించి, సమగ్ర పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.విద్యార్థుల ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ రాజ్ పురోహిత్ హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడల్లో ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## నులిపురుగుల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల



నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25న మండలంలోని 0–19 ఏళ్లలోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనం అనంతరం పిల్లలతో అల్బెండజోల్ మాత్రలను నమిలి, చప్పరించి మింగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లవరం పీహెచ్‌సీ వైద్యాధికారి వై. దేవి ప్రియాంక, దుప్పులపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎన్. శివరెడ్డి, వైద్య సిబ్బంది, సి డి పీ ఓ పి. కాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో ఏవీవీ కుమార్ సూచించారు.

## అడ్డతీగల సోమాలమ్మ గుడి వద్ద ఘనంగా గణనాథుని నిమజ్జనోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల



అడ్డతీగల సోమాలమ్మ గుడి వద్ద ప్రతిష్ఠించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన భక్తులు చివరి రోజున గణనాథుని శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు.భాజా భజంత్రీలు, మేళతాళాల నడుమ సాగిన శోభాయాత్రలో యువకులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. 'గణపతి బప్పా మోరియా', 'గణేష్ మహారాజ్‌కి జై' అంటూ భక్తులు చేసిన నినాదాలతో అడ్డతీగల పురవీధులు మారుమోగాయి. దారిపొడవునా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం గణనాథుని విగ్రహాన్ని అడ్డతీగల సమీపంలోని పైడిపుట్ట కన్నేరువాగు వద్దకు తీసుకెళ్లి వైదిక కార్యక్రమాల అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'సేవా సంకల్ప అభియాన్'లో విద్యార్థినుల చిత్రలేఖనం

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న '25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్ – వికసిత్ భారత్ మన సంకల్పం' కార్యక్రమంలో భాగంగా '25 కోట్ల భారతీ యుల కలలు' అనే అంశంపై చిత్రలేఖనం నిర్వహించారు.అడ్డతీగల ఆశ్రమ బాలికల పాఠ శాలలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో కలిసి చిత్రలేఖనంలో పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత, విద్యార్థుల పాత్రను ఆమె వివరించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు పుడికి ఆదిలక్ష్మి, బీర వెంకటలక్ష్మి, దుంపల పండుబాబు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన సమావేశం

ప్రజా భూమి ప్రతినిధిరాజవొమ్మంగి:

నులిపురుగుల నివారణ, ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాజవొమ్మంగి ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించారు.పిల్లలు, విద్యార్థుల్లో నులిపురుగుల సమస్యను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి ఎంపీడీవో యాదగిరిశ్వరరావుతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కండ్రికలో ఘనంగా ముగిసిన గణపతి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

వినాయక చవితి పండుగ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రికలో శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన గణపతి మహోత్సవములు 10వ రోజు బుధవారం అత్యంత వైభవంగా ముగి శాయి. ఈ సందర్భంగా ఉదయం కార్యక్రమం నిర్వహి కులు కే. రవి కుమార్, వరలక్ష్మి దంపతులు, కమిటీ సభ్యులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం నిర్వాహకులు కే .రవికుమార్ వరలక్ష్మి దంపతులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ పురస్కరించుకుని గణపతి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో ప్రతిరోజు అన్న వితరణ కార్య క్రమం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం జరిగిన



వేలంపాటలో లడ్డును స్థానికులు పాడుకున్నారు. అనం తరం ఘన నాధుని డప్పు వాయి ద్యాల నడుమ ఊరేగింపుగా విగ్రహా నిమజ్జనం చేశారు. ఈ సంద ర్భంగా పెద్ద ఎత్తున స్థానికులు తరలి వ చ్చి విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందుకు న్నారు. ఈ కార్యక్ర మంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేంశెట్టి నాగమణి,టి నాగరాజు,సి. జటాధర్,ఇ.హరికృష్ణ రెడ్డి,కె. హర్ష సాయి, కోమరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై దుష్ప్రచారం మాని ఏపీపీఎస్సీపై సమాధానం చెప్పండి.!

**ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రండి.!**

**పేర్ని నాని రాజకీయ ఆరోపణ లను ప్రజలు నమ్మరు.!:టీడీపీ నేతలు**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

డీఎస్సీ నియామక ప్రక్రియపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ నిరుద్యోగ యువతలో అనుమానాలు, గందరగోళం సృష్టించడం మానుకోవాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు సూచించారు. కష్టపడి చదివి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై అనుమానాలు వ్యక్తం చేయడం బాధాకరమన్నారు.డీఎస్సీ నియామక ప్రక్రియపై నిజమైన ఆధారాలు ఉంటే వాటిని ప్రజల ముందు ఉంచి బహిరంగ చర్చకు రావాలని వారు సవాల్ చేశారు. ప్రభుత్వం సైతం డీఎస్సీ అంశంపై శాసనసభలో చర్చకు సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగార్థులను గందరగోళానికి గురిచేయడం తగదన్నారు.మాజీ మంత్రి పేర్ని నాని డీఎస్సీపై పదేపదే చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "డీఎస్సీపై ఇంతగా మాట్లాడుతున్న మీరు.. మీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీ వ్యవహారాలపై ఎందుకు మాట్లాడటం లేదు? అప్పటి నిబంధనలు, మూల్యాంకనం, కోర్టు పరిణామాలపై ప్రజలకు సమాధానం చెప్పాలి" అని గురుమూర్తి ప్రశ్నించారు.లిక్కర్ కేసు, కరవు, రైతుల సమస్యలు, కృష్ణా డెల్టా సాగునీటి నిర్వహణ తదితర అంశాలపై విమర్శలు చేసే ముందు తమ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలను కూడా ప్రజలకు వివరించాలని అన్నారు.

సర్పంచ్ ఎన్నికలు, రాష్ట్ర అభివృద్ధిపై రాజకీయ ఆరోపణలు చేయడం కంటే ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలతో మాట్లాడాలని సూచించారు.డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ నేతలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో ముందుకు రావాలని కొనకళ్ల నారాయణరావు అన్నారు. మంత్రి నారా లోకేష్ పలుమార్లు బహిరంగ చర్చకు ఆహ్వానించిన విషయాన్ని గుర్తుచేశారు. "డీఎస్సీపై చర్చకు రండి.. ఏపీపీఎస్సీపైనా చర్చిద్దాం.. మీ హయాంలో జరిగిన వ్యవహారాలపైనా మాట్లాడుకుందాం. ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలతో ప్రజల ముందు సమాధానం చెప్పాలి" అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నారాయణరావు పేర్కొన్నారు. వెలిగొండ, పోలవరం ప్రాజెక్టుల పనులను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు.

అమరావతి రాజధాని నిర్మాణానికి మళ్లీ ప్రాధాన్యం కల్పించి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.మచిలీపట్నం పట్టణ అభివృద్ధికి రూ.51 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, కూటమి ప్రభుత్వానికి నారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు. రహదారులు, మౌలిక వసతులు, పట్టణ అభివృద్ధి పనులకు ఈ నిధులు ఉపయోగపడతాయని చెప్పారు.

ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతపై అభ్యర్థులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా వాటిని అధికారికంగా పరిశీలించే అవకాశం ఉందని, అయితే ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వల్ల ఇప్పటికే ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఉందని నేతలు పేర్కొన్నారు. యువత భవిష్యత్తును రాజకీయ విమర్శలకు వేదికగా మార్చకూడదన్నారు.ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, నియామక ప్రక్రియపై ఆరోపణలు చేసే వారు సంబంధిత ఆధారాలను కూడా వెల్లడించాలని టీడీపీ నేతలు కోరారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ అంశాలపై వాస్తవాలను ప్రజల ముందుంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్, అధికార ప్రతినిధి కోస్తా మురళీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తంగా ఉండాలి

**❖ కంట్రోల్ రూమ్ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ❖ ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి ❖ వర్షపాత వివరాలను ప్రతి గంటకూ నమోదు చేసి సంబంధిత అధికా రులకు, మీడియాకు అందించాలి ❖ లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**❖ అత్యవసర సమాచారాన్ని కంట్రోల్ రూమ్ 9154970454 కి అందించాలి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమ త్తతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా యంత్రాంగం సమన్వయంతో పనిచే యాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, వర్షాల పరిస్థితి, ప్రజల నుంచి ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, సంబంధిత శాఖలకు సమాచారం చేరవేయడం, వాటిపై తీసుకున్న చర్యలను పర్యవేక్షిం చడం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు వెంటనే చేరవేసి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ నుంచి వైర్లెస్ సెట్ ద్వారా డివిజనల్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకు న్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్థాయిలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్న వర్షపాత వివరాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి క్రమం తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నమోదైన వర్షపాత వివరాలను సంబంధిత అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు.

వర్షపాతానికి సంబంధించిన సమాచారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో పనిచే యాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థి తులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహం, రహదారుల పరిస్థితి, ప్రజల రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచే సుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందేలా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి అందే సమాచారం, ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తక్షణమే తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలకు అవసరమైన సహాయం, సమాచారం సకాలంలో అందేలా కంట్రోల్ రూమ్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించా లని అధికారులను ఆదేశించారు.

## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

పాఠశాల విద్యార్థులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో పాఠశాల బస్సు డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ డ్రైవర్లు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్ మెళకువలు, రహదారి భద్రత, విద్యార్థుల సురక్షిత ప్రయాణం తదితర అంశా లపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లా డుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు విధిగా యూని ఫామ్ ధరించాలని తెలిపారు. యూని ఫామ్‌లో ఉన్న డ్రైవర్లను చూడటం ద్వారా వి ద్యార్థుల తల్లిదండ్రులకు భద్రతపై మరింత నమ్మ కం, భరోసా కలుగుతుందని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రత ప్రధా నంగా డ్రైవర్ల బాధ్యతపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను ప్రతి డ్రైవర్ అత్యంత జాగ్రత్తగా, నిబద్ధతతో నిర్వర్తించాలని సూచిం చారు. డ్రైవర్లు కేవలం డ్రైవింగ్‌లో నైపుణ్యం కలిగి ఉండటం మాత్రమే కాకుండా సహనం, సమయపాలన, మంచి ప్రవర్తన, బాధ్యతాయుత వైఖరి, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచిం చారు. విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో రహదారి భద్రతా నిబంధ నలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాన్ని అత్యంత అప్రమ త్తంగా నడపాలని తెలిపారు. డ్రైవింగ్‌లో ఎప్పటికప్పుడు తాజా మెళకువలను నేర్చుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరుచుకో వాలని డ్రైవర్లకు సూచించారు. విద్యార్థుల సురక్షి త రవాణా విషయంలో పాఠశాల యాజ మాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాల బస్సులు, టాక్సీలు నడిపే డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు. డ్రైవర్లు కూడా మేలైన డ్రైవింగ్ పద్ధతులు, రహదారి భద్రతా చర్యలు, వాహనాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై పరస్పరం చర్చిం చుకుని తమ అనుభవాలను పంచుకోవాలని అన్నా రు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, రవాణా శాఖ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించి డ్రైవర్లకు



అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్ర మంలో పాఠశాల బస్సు డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులు, రహదారి భద్రతా నియ మాలు, వాహన నిర్వహణ, విద్యార్థుల పట్ల బాధ్యతా యుత ప్రవర్తన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఎం.పురేంద్ర, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల బస్సు, టాక్సీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

*** విద్యార్థుల భద్రత డ్రైవర్లపై ఉన్న అత్యంత కీలక బాధ్యత * డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలి * డ్రైవింగ్ నైపుణ్యంతో పాటు మంచి ప్రవర్తన, వాహన నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

## కూడు.. గూడు కల్పించడమే కూటమి లక్ష్యం

*** సీఎం చేతుల మీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ * తొలిదశలో 24,042 మంది లబ్ధిదారులకు పట్టాలు * క్రమబద్ధీకరణతో పేదల చేతుల్లో రూ. 23,213 కోట్ల విలువైన ఆస్తి * అన్ని హక్కులతో ప్రజల దశాబ్దాల కల నెరవేరు తున్న శుభవేళ * ఇంకా ఎవరైనా మిగిలితే రెండో దశలో వారి సమస్యలనూ పరిష్కరిస్తాం * ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటం, ప్రతి పేద కుటుం బానికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కుల తో కూడిన ఆస్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 30న విజయవాడలో ముఖ్య మంత్రి చేతులమీదుగా పండగ వాతావరణంలో పట్టాల పంపిణీ జరగనుందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తొలిదశలో జిల్లా వ్యాప్తంగా 24,042 మంది లబ్ధిదారులకు రూ. 23,213 కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఆస్తి





క్రమబద్ధీకరణ ద్వారా పేదల చేతికి అందు తుందని పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడు తూ ఇది ప్రజల ప్రభుత్వమని.. పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 1970, 1980ల్లో, తదుపరి సంవత్సరాలలో జారీచేసిన ఎన్‌టీఆర్ పట్టాలు, ఇతర పట్టాలకు సంబంధించి 12,710 మంది లబ్ధిదారులకు జీవోఎంఎస్ నెం.306 ద్వారా మేలు జరుగు తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో ఉంటున్న 2,586 మంది లబ్ధిదారుల కేసులను జీవోఎంఎస్ నెం.30 ద్వారా పరిష్కరించి, క్రమబద్ధీకరించడం జరిగిందన్నారు.

8,746 మంది ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ (పీవోటీ) ఉల్లంఘనదారుల సమస్య కూడా పరిష్కార మైందన్నారు. ఇలా ఎన్.టి.ఆర్. జిల్లా పరిధిలోని విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ మధ్య, గన్నవరం, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు నియోజ కవర్గాల పరిధిలో 24,042 మంది లబ్ధిదారులకు చెందిన 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు) భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులతో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ప్రజల దశాబ్దాల కల నెరవేరుతోందని.. రెండో దశలోనూ మిగిలిన వారి సమస్యలు పరిష్కారమవ ుతాయని, అందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. సమష్టి కృషి, పటిష్ట సమన్వయం కారణంగా ఇది సాధ్యమైందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. వివిధ సమావేశాల్లో చర్చించి, సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరిగిందని, దశాబ్దాలుగా జటిలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, పేదలకు భరోసా కల్పించినందుకు సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏవైనా ఉంటే వాటిని కూడా పరిశీలించి క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు సమష్టిగా కృషిచేసి పట్టాల పంపిణీకి సన్నద్ధ మైనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు, నియమనిబంధనలను అనుసరించి పట్టాలు అందించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

పాముకాటుకు గురై మహిళ మృతి చెందింన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. వడ్డీగూడెం



గ్రామానికి చెందిన కోట్ల లక్ష్మీ నరసమ్మ (60) అనే ఆమె విఆర్ పురం గ్రామంలోని తన కూతురు ఇంటి వద్ద ఉంటుంది.

ఈమె బుధవారం సాయంత్రం వర్షం కొద్దిగా తెరుపు ఇచ్చిన సమయంలో వాకిలి ఊడుస్తుండగా చిన్న పాము పిల్ల కాటు వేసింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించి, కోతులగుట్ట వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు ఆమెను మెరుగైన వైద్యం నిమిత్తం అంబుల్స్ వాహనం ద్వారా భద్రాచలం తరలించారు. భద్రాచలంలోనీ ఏరియా వైద్యాలలోని వైద్యులు పరీక్షించి ఆమె మృతి చెందిందనీ తెలిపారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# దేవాదాయ శాఖ పరిధిలోనే ద్రాక్షారామం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం.

- ఆలయ అభివృద్ధి కోసం 2022 సంవత్సరంలోనే దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చాం
- భక్తులు, ప్రజలు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దు
- మీడియా సమావేశంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోనే ఉందని, 2022 సంవత్సరంలో పబ్లికేషన్ చేయడం ద్వారా దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిందని, ఈ విషయంలో భక్తులు, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన ఆలయ ఈవో దుర్గాభవాని, ఇన్‌స్పెక్టర్ బాలాజీ సమక్షంలో మీడియాతో మాట్లాడారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టంలోని 6(సి)(2) ప్రకారం 2022లోనే పబ్లికేషన్ ఇవ్వడం జరిగిందని, అప్పటి నుంచే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిందని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం రానున్న పుష్కరాలను కుంభమేళా తరహాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తోందన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకునే భక్తులు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని కూడా దర్శించు కుంటున్నారన్నారు. దేవాలయానికి భక్తులు వస్తున్నప్పుడు, అలాగే హుండీ ఏర్పాటు చేసినప్పుడు ఆలయ మరింత అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకునే అధికారం దేవాదాయ శాఖకు ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ సహాయ కమిషనర్ దుర్గాభవానిను డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు సింగిల్ ట్రస్టీగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఆలయాల అభివృద్ధి, నిర్వహణ కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖకు చట్టపరమైన అధికారాలు ఉన్నాయని అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. కొంతమంది భక్తుల్లో ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి ఎందుకు తీసుకున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేసి అపోహలు తొలగించేందుకే మీడియా ద్వారా వివరాలు వెల్లడిస్తున్నామని చెప్పారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ సహాయ కమిషనర్ దుర్గాభవాని మాట్లాడుతూ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకే తాను శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సింగిల్ ట్రస్టీగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల సహకారంతో చర్యలు చేపడతామని చెప్పారు. రాబోయే కార్తీకమాసం చివరి మంగళవారం నిర్వహించే దీపారాధన మహోత్సవాన్ని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రజలు, భక్తుల భాగస్వామ్యంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కూడా మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో కృషి చేస్తామని దుర్గాభవాని తెలిపారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణ విషయంలో భక్తులు ఎలాంటి అపోహాలు నమ్మవద్దని, అందరి సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

# మానసిక వత్తిడిపై అవగాహన కల్పించాలి

- రాష్ట్రవ్యాప్తంగా 963 పాఠశాలల్లో హార్ట్ ఫుల్ యోగా శిక్షణకు చర్యలు
- మిషన్ మార్చ్ ద్వారా 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు రాబట్టాలి
- పారిశ్రామిక అనుసంధానిత క్లస్టర్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి
- విద్యాశాఖ, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

విద్యార్థుల్లో మానసిక వత్తిడిని నివారించేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, స్కిల్ డెవలప్ మెంట్ అధికారుల మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మానసిక ఆరోగ్యానికి సంబంధించి అవేర్ నెస్, ఇనిస్టిట్యూషనల్ సపోర్ట్ సిస్టమ్, గైడెన్స్ కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని మిషన్ మోడ్ లో ప్రారంభించాలని అన్నారు. దీనిపై సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు స్పందిస్తూ విద్యార్థుల మెంటల్ హెల్త్ కొరకు కేర్ ఎపి టూల్ ని సిద్ధం చేశామని మరియు పైలట్ కూడా పూర్తి అయ్యిందని చెప్పారు. హార్ట్ ఫుల్ యోగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలివిడతగా 935 ప్రభుత్వ పాఠశాలల్లో 4.47 లక్షలమంది విద్యార్థులకు యోగా శిక్షణ ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దీనిపై శ్రీనివాసరావు స్పందిస్తూ... దీనిపై ఇప్పటికే హైదరాబాద్ లోని కన్హా శాంతి వనం అనే సంస్థ ద్వారా 2వేల మంది ఔత్సాహిక ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. వీరిద్వారా ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, వచ్చే ఏడాది నుంచి పూర్తి ఫిజికల్ గా యోగా శిక్షణాతరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే కుప్పం లోని అగస్త్య సైన్స్ ఫౌండేషన్ లో ఔత్సాహిక సైన్స్ ఉపాధ్యాయులకు జరగనున్న శిక్షణ గురించి తెలియజేశారు. ఇప్పటివరకు పాటశాల విద్యలో సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక అధికారులంతా ఫలితాలపైనే పూర్తిగా దృష్టిసారించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. టెన్త్, ఇంటర్మీడియట్ లలో 90శాతం ఫలితాల సాధన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకుల హాజరుశాతం మెరుగుదలకు ఎఫ్ఆర్ఎస్ ను అమలు చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మిషన్ మార్చ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేస్తున్న ఉపాధ్యాయులను, అధికారులను మంత్రి లోకేష్ అభినందించారు. పాఠ్యాంశాల బోధనలో వెనుకబడిన సబ్జెక్టు టీచర్లకు మెంటార్ టీచర్లతో కెపాసిటీ బిల్డింగ్ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో వచ్చే ఏడాది చివరికి నూరు శాతం అక్షరాస్యత సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం, నిర్ణీత లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిఎం సేతు పథకం ద్వారా పారిశ్రామికవేత్తల సహకారంతో తొలివిడతగా 10పారిశ్రామిక అనుసంధానిత ×ు× క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్టీల్, రెన్యువబుల్ ఎనర్జీ, ఆక్వా, ఫార్మా సంస్థలతో సంప్రదించి, 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గణేష్ కుమార్ మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 5.43లక్షల మందికి నైపుణ్య శిక్షణ అందించామని తెలిపారు. గత రెండేళ్లుగా జాబ్ మేళాల ద్వారా 1.72లక్షల మంది ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. జాబ్ మేళాల నిర్వహణలో శాసన సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ఉన్నత విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ రంజిత్ బాషా, పాఠశాల విద్య డైరక్టర్ తమీమ్ అన్సారియా, విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్చార్జి చైర్మన్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం తాటిచెట్టు నీడ లాంటిది.. అది శాశ్వతం కాదు

- పోలీసులను అడ్డం పెట్టుకుని చేసిన పాపాలు ఎవరినీ వదిలిపెట్టవు
- పొన్నవోలు సుధాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి-తాడేపల్లి

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కూటమి ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారుల అమానుష వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిందని .. ఇది ప్రభుత్వం, వ్యవస్థల పనితీరుకు చెంపపెట్టు అని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అయన పార్టీ లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డిలతో కలిసి వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికృష్ణ లాకప్ డెత్ ఉదంతంలో కేవలం కిందిస్థాయి అధికారులైన సీఐ నాగరాజు, కొద్దిమంది సిబ్బందిపై చర్యలతో చేతులు దులుపుకుని అసలు సూత్రధారులైన డీజీపీ, విజయవాడ సీపీ సహా ప్రభుత్వ పెద్దలను రక్షించేందుకు అధికార యంత్రాంగం పూర్తిగా కుమ్మక్కైందని పేర్కొన్నారు. కేసును తూతూమంత్రంగా ముగించే ప్రయత్నాలను అడ్డుకుంటూ తాము మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేస్తే, నిందితులుగా తేలాల్సిన అధికారులు ఆగమేఘాల మీద హైకోర్టు నుంచి ఎక్స్‌పార్టీ స్టే తెచ్చుకున్నారని వివరించారు. ఈ అన్యాయంపై వైఎస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. లాకప్ డెత్ ఉదంతంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు, 'ఏపీ డీజీపీ నిద్రపోతున్నారా?' అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు గట్టి మొట్టికాయలు వేసిందని వైయస్సార్సీపీ లీగల్ సెల్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఏపీ హైకోర్టులోని మొత్తం పిటిషన్ల రికార్డులను సీల్డ్ కవర్‌లో తక్షణమే తమకు పంపాలని ఆదేశిస్తూ, అక్కడ నడుస్తున్న విచారణను నిలిపివేసి తానే స్వయంగా కేసును విచారణకు స్వీకరించిందని వెల్లడించారు. అంతేకాకుండా అక్టోబర్ 12న డీజీపీ తదితర అధికారులను స్వయంగా తమ ఎదుట హాజరుకావాలని సుప్రీంకోర్టు సంచలన ఉత్తర్వులు జారీ చేసిందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడ ఏ బాధితుడు కన్నీరు పెట్టినా వారి పక్షాన వైఎస్సార్సీపీ లీగల్ సెల్ ఎల్లప్పుడూ ముందుంటుందని... బాధితుల హక్కుల కోసం, రాజ్యాంగ విలువల రక్షణ కోసం లీగల్ టీమ్ న్యాయపోరాటాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్తుందని తేల్చి చెప్పారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఎవరేమన్నారంటే... అధికార మదంతో చేసిన పాపాలు వెంటాడక తప్పవు - పొన్నవోలు సుధాకర్ రెడ్డివైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ: అధికారం అనేది తాటిచెట్టు కింద నీడ లాంటిది మాత్రమే. అది ఎల్లకాలమూ ఉండదు. అధికారం మారిన రోజు ఎవరైతే అరాచకాలు చేశారో, ఆ పాపాలు వారిని కచ్చితంగా వెంటాడుతాయి. మే నెలలో ఎన్‌బీడబ్ల్యూ (నాన్ బెయిలబుల్ వారెంట్) అమలు చేయాలనే మిషతో సాయికృష్ణ అనే అభాగ్యుడిని మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పట్టుకొచ్చింది. నిజానికి ఎన్‌బీడబ్ల్యూ అమలు చేయాల్సింది సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీసులు మాత్రమే. కానీ పోలీస్ కమిషనర్ చేతిలో ఉండే టాస్క్‌ఫోర్స్ రంగంలోకి దిగడంతోనే అసలు కుట్ర మొదలైంది. కొడుకు ఆచూకీ కోసం స్టేషన్‌కు వెళ్లిన తల్లిని సీఐ నాగరాజు బెదిరించి, కొట్టబోయి గెంటేశారు. లాకప్‌లో కొడుకు అరుపులు విని పరుగెత్తి చూస్తే, అప్పటికే జీవచ్ఛవంలా పడి ఉన్న బిడ్డను చూసి ఆమె ప్రాధేయపడినా కనికరించలేదు. ఆ తర్వాత రాణిగారి తోటలోని ఓ పాడుబడిన బూత్ బంగ్లాలో బంధించి చిత్రహింసలు పెట్టి చంపేశారు. చంపేయడమే కాకుండా, కనీసం ఆ తల్లికి గుప్పెడు బూడిద కూడా ఇవ్వకుండా చేశారు. మే 28న ఆ తల్లి డీజీపీ, సీపీలకు మెయిళ్లు పంపినా నిద్ర నటిస్తూ తప్పించుకున్నారు. జూన్ 15న హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణకు వస్తే.. అసలు సాయికృష్ణ ఎవరో తమకు తెలియదని డీజీపీ, సీపీలు పచ్చి అబద్ధాలు చెప్పారు. జూన్ 18న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు బాధితురాలి ఇంటికి వెళ్లి అండగా నిలబడ్డాకే పోలీసుల్లో చలనం వచ్చింది. తప్పనిసరి పరిస్థితుల్లో జూన్ 19న కేసు నమోదు చేసి, సీఐ నాగరాజును అరెస్ట్ చేశారు. సీఐ రిమాండ్ రిపోర్టులోనే మే 6న టాస్క్‌ఫోర్స్ పట్టుకొచ్చి కృష్ణలంక పీఎస్‌కు అప్పగించిందని ఒప్పుకున్నారు. మరి జూన్ 15న హైకోర్టుకు ఎందుకు అబద్ధాలు చెప్పారు?పోలీసులే జడ్జి, పోలీసులే ఇన్వెస్టిగేటర్, పోలీసులే ముద్దాయిలుగా మారినందునే మేము ప్రైవేట్ కంప్లైంట్ వేశాం. మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశించగానే దొడ్డిదారిన హైకోర్టులో ఎక్స్‌పార్టీ స్టే తెచ్చుకున్నారు. దీనిపై మేము సుప్రీంకోర్టును ఆశ్రయించాం. నేడు సుప్రీంకోర్టు ఏపీ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సాయికృష్ణ లాకప్ డెత్ కేసుపై ఏపీ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల రికార్డులన్నింటినీ సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు పంపాలని ధర్మాసనం సంచలన ఆదేశాలు ఇచ్చింది. 'ఏపీ డీజీపీ నిద్రపోతున్నారా?' అని సుప్రీంకోర్టు అత్యంత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు ఆధారాలను మాయం చేసేందుకు పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీలను ధ్వంసం చేయడం అత్యంత దారుణం. తన కొడుకును అన్యాయంగా చంపేసి, కనీసం బూడిదను కూడా ఇవ్వకుండా ఆ తల్లి కడుపుకోత మిగిల్చిన రాక్షసులు ఈ అధికారులు. కేసులో అసలు సూత్రధారులు, ప్రోత్సహించిన పెద్దలు ఎవరనేది తేలాల్సిందే.. అక్టోబర్ 12న సుప్రీంకోర్టు ఎదుట అధికారులు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందే. "బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్న వైఎస్ జగన్ గారి సంకల్పంతో మా లీగల్ టీమ్ అంతా కలిసికట్టుగా పోరాడి వ్యవస్థల అహంకారాన్ని బద్దలు కొట్టింది.

## వ్యవసాయ వృత్తి విద్యా కళాశాల సందర్శించిన విద్యార్థులు.

ద్రాక్షారామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 120 మంది.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ప్రాచీన కాలం నుండి భారతదేశం లో వ్యవసాయం మన ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తుందని వ్యవసాయం వృత్తి గా చేపట్టి, వ్యవసాయ ఆధార పరిశ్రమలు స్థాపించి ఉన్నత స్థితికి విద్యార్థులు చేరికోవచ్చునని వ్యవసాయము మరియు పరిశ్రమలు దేశానికి రెండు కళ్ళుఆని గేజెటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.శేఖర్ అన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ద్రాక్షారామ లో చదువుతున్న 120 మంది విద్యార్థులు వ్యవసాయ పారిశ్రామిక క్షేత్ర పర్యటనలో భాగంగా స్థానిక వ్యవసాయ వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. ఈ అధ్యయన ఈ యాత్రలో వ్యవసాయ విద్య శిక్షకురాలు కొప్పిశెట్టి కళ్యాణి మాట్లాడుతూ పిల్లల్లో వ్యవసాయం పట్ల అభిరుచింది ఆసక్తిని పెంపొందిస్తూ తద్వారా ఉపాధి అవకాశాలు ఏ విధంగా పొంద వచ్చుమే యాత్రకు ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ యాత్రలో కె. గాయత్రి, డి. ధనలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

-సూపర్ సిక్స్ అమలుకు ప్రాధాన్యం:ఎమ్మెల్యే చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఏలూరు ఎమ్మెల్యే,జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి తెలిపారు. బుధవారం ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన వివిధ సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజలను ఆత్మీయంగా పలకరించి, సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పదవి విరమణ చేసిన ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్

-అభినందనలు తెలిపిన తహసీల్దార్, ఎంపీడీఓ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి ఎంపీపీ . ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్ పదవి విరమణ చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ పవన్ కుమార్, ఇంచార్జి ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ జేడీ వి ప్రసాద్ ధనలక్ష్మి దంపతులు ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపల్లి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యంపై అవగాహన అవసరం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఫార్మసీ ఫర్ ఎంపవరింగ్ యూత్ -- అవేర్నెస్ వీక్ లో భాగంగా వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మాజీ అధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర మెడికల్ జనరల్ స్టోర్స్ ప్రొప్రైటర్, ఫార్మసిస్ట్ వెలుగుబంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్, మందుల దుర్వినియోగం, నార్కోటిక్, హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వయంగా మందులు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించి సమతుల్య ఆహారం తీసుకోవాలని, యోగా, వ్యాయామం, తగిన నిద్రతో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని శ్రీనివాస్ సూచించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఆరోగ్యంపై ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పిన వారికి చిన్న బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ గరగ శ్రీనివాస్, లెక్చరర్లకు కూడా యువత ఆరోగ్యం, మందుల దుర్వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అవకాశం కల్పించిన ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాభూమి

## జనరల్ 14

గురువారం 24 సెప్టెంబరు 2026


# దాంపత్యం రెండు హృదయాల నూరేళ్ల పంట

### "కాపురం నిలవాలంటే ప్రేమ ఒక్కటే చాలదు... ఒకరినొకరు అర్థం చేసుకునే మనసు కావాలి."

ప్రజాభూమి పోరుమామిళ్ల :
దాంపత్యం అంటే పెళ్లి ఫొటోల్లో కనిపించే రెండు నవ్వుల ముఖాల కథ కాదు. కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తూ, మనస్పర్థలు వచ్చినా మళ్లీ కలిసిపోయే రెండు హృదయాల ప్రయాణం. భార్యాభర్తల మధ్య ప్రేమతో పాటు కోపం, అలక, మౌనం, అభిప్రాయ భేదాలు కూడా ఉంటాయి. "ఇతను మారడు" అనే భార్య ఆవేదన, "ఆమె నన్ను అర్థం చేసుకోవడం లేదు" అనే భర్త బాధ... ఇవన్నీ బంధంలో భాగమే. అయినా భర్త ఆలస్యంగా వస్తే తలుపు శబ్దం కోసం ఎదురుచూసే భార్య, కోపంగా ఉన్నా భార్య భోజనం చేసిందో లేదో చూసే భర్త ఉంటారు.

మాటల్లో దూరం ఉన్నా... మనసుల్లో దూరం ఉండదు. అదే దాంపత్యం. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు ఇల్లు సందడిగా ఉంటుంది. వారి చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు, పిల్లల పెంపకం... ఇలా తల్లిదండ్రుల జీవితం వారి చుట్టూనే తిరుగుతుంది. చివరికి పిల్లలు తమ తమ జీవితాల్లోకి వెళ్లినప్పుడు, ఇంట్లో మిగిలేది భార్యాభర్తలిద్దరే.

అప్పుడు ఒకప్పుడు చిరాకుగా అనిపించిన గురక కూడా మధురమైన జ్ఞాపకమవుతుంది. ప్రతిరోజూ వినిపించిన "భోజనం చేశావా?" అనే మాట కూడా ఎంతో విలువైనదిగా అనిపిస్తుంది.

"ఉన్నప్పుడు విలువ తెలియదు... లేనప్పుడు లోటు తెలుస్తుంది" అన్న సామెత అప్పుడు గుర్తుకొస్తుంది. ఒకరు దూరమైన తర్వాత ఎందరో ఓదార్చవచ్చు. కానీ రాత్రి పక్కన ఖాళీగా మిగిలిన ఆ స్థలాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. అనారోగ్యంలో మందు ఇచ్చిన చేయిని, బాధలో ధైర్యం చెప్పిన స్వరాన్ని, కోపంలోనూ దాగి ఉన్న ఆప్యాయతను ఎవరూ తిరిగి తీసుకురాలేరు.

అందుకే "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు" కాకుండా, జీవిత భాగస్వామి ఉన్నప్పుడే వారి విలువను గుర్తించాలి.

దాంపత్యంలో ఎవరు గెలిచారు అన్నది ముఖ్యం కాదు. ఇద్దరి మధ్య ప్రేమ గెలిచిందా లేదా అన్నదే ముఖ్యం. తప్పు జరిగితే క్షమాపణ చెప్పడం ఓటమి కాదు. ఒక అడుగు వెనక్కి వేయడం బలహీనత కాదు; బంధాన్ని కాపాడే పెద్ద మనసు.



"ఒక్క చేత్తో చప్పట్లు పడవు" అన్నట్లే దాంపత్యం కూడా ఇద్దరి సహకారంతోనే సంతోషంగా సాగుతుంది. ప్రేమకు గౌరవం, గౌరవానికి సహనం, సహనానికి అవగాహన తోడైతే సంసారం ఆనందాల నిలయమవుతుంది.

పరిపూర్ణమైన జీవిత భాగస్వామి ఎవరికీ దొరకరు. లోపాలు లేని మనిషిని వెతకడం కాదు దాంపత్యం; లోపాలతో ఉన్న మనిషిని అర్థం చేసుకుని, అంగీకరించి, చివరి వరకు తోడుగా నిలవడమే నిజమైన దాంపత్యం.

చివరగా... వయసు మీద పడుతుంది. జుట్టు నెరిసిపోతుంది. అడుగులు నెమ్మదిస్తాయి. పిల్లలు తమ జీవితాల్లో బిజీ అవుతారు. అప్పుడు పక్క కుర్చీలో కూర్చున్న జీవిత భాగస్వామే జీవితంలో మిగిలిన అతి పెద్ద సంపదగా అనిపిస్తారు. కాబట్టి ప్రేమను, కృతజ్ఞతను, క్షమాపణను రేపటికి వాయిదా వేయకండి. ఈరోజు పక్కన ఉన్న మనిషిని ఈరోజే ప్రేమించండి. ఈరోజే గౌరవించండి. ఈరోజే వారి చేతిని ఆప్యాయంగా పట్టుకోండి. ఎందుకంటే చివరికి మనకు వెంట వచ్చేది ఆస్తి కాదు... మనతో కలిసి నడిచిన మనిషి జ్ఞాపకం. వారు లేని తర్వాత కార్చే కన్నీటి కంటే, వారు ఉన్నప్పుడే చూపించే ప్రేమ ఎంతో విలువైనది. దాంపత్యం అంటే నూరేళ్లు కలిసి ఉండటమే కాదు... కలిసి ఉన్న ప్రతి రోజును ఒక అందమైన జ్ఞాపకంగా మార్చుకోవడం. అదే దాంపత్యం... రెండు హృదయాల నూరేళ్ల పంట!

వ్యాసరచన : బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.

# ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తు.. ఇనగలూరులో ఆదర్శ క్షేత్రం

### ఆరోగ్యకరమైన పంటల సాగుతో రైతులకు మార్గదర్శకంగా ప్రకృతి వ్యవసాయం

ప్రజా భూమి తొండూరు,:
ప్రకృతిని పరిరక్షిస్తూ.. నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న ప్రకృతి వ్యవసాయం రైతులకు కొత్త ఆశలు కల్పిస్తోంది. తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తున్న క్షేత్రం ఇందుకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. మాస్టర్ ట్రైనర్ కోలా నాగ సుబ్బారాయుడు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకుంటూ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజేశ్వరి తన సొంత భూమిలో పంటలను సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ సహజ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తూ పంటలను పెంచుతున్నారు. క్షేత్రంలో పచ్చగా కళకళలాడుతున్న పంటలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పంటల సాగులో సహజ వనరులను సమర్థంగా వినియోగించుకోవడం, భూసారాన్ని కాపాడుకోవడం, పంటలకు అనుకూలమైన ప్రకృతి ఆధారిత



విధానాలను పాటించడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పంటల పెరుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలతో తక్కువ పెట్టుబడితో సాగు చేపట్టే అవకాశం ఉండటంతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు కూడా మేలు జరుగుతుందని వ్యవసాయ సిబ్బంది వివరిస్తున్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని అందించవచ్చని పేర్కొంటున్నారు. ఇనగలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ క్షేత్రం కేవలం పంటల సాగుకే పరిమితం కాకుండా.. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించే వేదికగా కూడా మారుతోంది. క్షేత్రాన్ని సందర్శించే రైతులకు పంటల సాగు విధానం, సహజ పద్ధతుల వినియోగం, పంటల సంరక్షణ, భూసార పరిరక్షణ తదితర అంశాలపై రాజేశ్వరి వివరాలు అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు మాస్టర్ ట్రైనర్ కోలా నాగ సుబ్బారాయుడు అందిస్తున్న మార్గదర్శకత్వం, క్షేత్రస్థాయిలో రాజేశ్వరి చేస్తున్న ఆచరణాత్మక కృషి రైతులకు ఉపయోగకరంగా మారుతోంది. పుస్తకాల్లోని పద్ధతులను చెప్పడమే కాకుండా వాటిని స్వయంగా పొలంలో అమలు చేసి చూపించడం ద్వారా రైతుల్లో నమ్మకాన్ని పెంచుతున్నారు. ఆరోగ్యకరమైన పంటలు.. సారవంతమైన నేల.. స్వచ్ఛమైన పర్యావరణం.. రైతుకు తక్కువ పెట్టుబడి అనే లక్ష్యాలతో ప్రకృతి వ్యవసాయం ముందుకు సాగుతోంది. ఇనగలూరులోని ఈ ఆదర్శ క్షేత్రం మరింత మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ఆకర్షించేలా నిలుస్తోంది.

# ఆయుర్వేదమే ఆరోగ్య రక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఆధునిక జీవనశైలిలో చోటుచేసుకుంటున్న మార్పులతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ఆయుర్వేద జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవనం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ బి. రమణ రాజు తెలిపారు. 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్ఎస్పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. అంజలి దేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. రమణ రాజు పాల్గొని విద్యార్థినులకు ఆయుర్వేదం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ రాజు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, సమయపాలన లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటి కారణాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సమస్యలు వచ్చిన తరువాత చికిత్స పొందడం కంటే ముందుగానే వాటిని నివారించేందుకు జీవన విధానంలో అవసరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, సమయానికి నిద్రపోవడం, తగినంత శారీరక శ్రమ చేయడం, పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఆయుర్వేదంలో కేవలం వ్యాధులకు చికిత్స చేయడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా అనేక విధానాలు ఉన్నాయని వివరించారు. ప్రకృతి సిద్ధమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఋతువులకు తగిన సమయంలో తీసుకోవడం, శరీరానికి అవసరమైన విశ్రాంతి కల్పించడం వంటి అంశాలు ఆరోగ్యకరమైన జీవన విధానంలో కీలకమని తెలిపారు. విద్యార్థి దశ



నుంచే ఆరోగ్యంపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. అనంతరం యోగా ఇన్‌స్ట్రక్టర్ పి.శ్రీనివాస్ మూర్తి యోగాపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థినుల్లో ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను తగ్గించుకోవడానికి యోగా, శ్వాసాభ్యాసాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రమం తప్పకుండా యోగాసనాలు సాధన చేయడం వల్ల శరీరాన్ని చురుకుగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలిపారు. యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా శరీరం, మనసు మధ్య సమతుల్యతను పెంపొందించే సాధనగా చూడాలని శ్రీనివాస్ మూర్తి సూచించారు. రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవచ్చని చెప్పారు. విద్యార్థినులు తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. అంజలి దేవి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతలో ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. ఆయుర్వేదం, యోగా వంటి ఆరోగ్య పరిరక్షణ విధానాలపై అవగాహన కార్యక్రమాలు విద్యార్థినులకు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. నరసింహులు, సీనియర్ అసిస్టెంట్ జి. వెంకటేశులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగింపు

### - జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

ప్రజాభూమి, వేంపల్లె
మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ ఎన్.గాయత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సభ్యులు చర్చించారు. ప్రజా సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు.





అనంతరం పదవీకాలం ముగిసిన ఎంపీపీ ఎన్.గాయత్రి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో కుశాల మూర్తితో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషిని నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డిని కూడా నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీ సభ్యుడిగా మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. పదవీకాలం ముగిసినా ప్రజా సేవల్లో మరింతగా కొనసాగాలని నాయకులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, వైఎస్సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పేదల ఇళ్లకు యాజమాన్య హక్కులు - 4,000 కుటుంబాలకు భరోసా

### డీకేటీ భూముల సమస్యకు పరిష్కారం

### - టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి హామీ

ప్రజాభూమి, పులివెందుల
పులివెందులలోని డీకేటీ మరియు ప్రభుత్వ భూముల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించే దిశగా కీలక అడుగులు వేస్తున్నామని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. పట్టణంలోని జెమ్మా కాలనీ, రాజారెడ్డి కాలనీలతో పాటు డీకేటీ భూముల్లో నివాసం ఉంటున్న వారి సమస్యపై నిన్న కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. సమస్య పరిష్కారానికి స్థానిక ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ తనూజ ఆధ్వర్యంలో 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారని వివరించారు. ఇళ్లు ఉండి ఓనర్ పేరు పత్రాల్లో లేకపోయినా వాటర్ ట్యాక్స్, కరెంట్ బిల్లులు వంటి ఆధారాలను పరిగణలోకి తీసుకుని అర్హులందరికీ శాశ్వత యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల పేదలు బ్యాంకు రుణాలు పొందేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పులివెందులలో సుమారు 4,000 కుటుంబాలకు లబ్ధి చేకూరి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.



## అనంత మేయర్ సీటు బీసీలకు కేటాయించాలి - మంత్రి నారా లోకేష్ ని కోరిన జశ్వంత్ వ్యాస్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ సీటు తెలుగుదేశం పార్టీ తరఫున బీసీలకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్ మంత్రి నారా లోకేష్ ని కోరారు. రాప్తాడు నియోజకవర్గంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కి మంగళవారం రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జశ్వంత్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో మేయర్ సీటు బీసీలకు కేటాయించాలని విన్నవించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా శ్రీ వేద వ్యాస విగ్రహాలు ప్రధాన సర్కిళ్లలో ప్రతిష్టించాలని, శ్రీ వేద వ్యాస జయంతిని అధికారికంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం నాయకులు, సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు



## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

### -: పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ

ప్రజాభూమి, పులివెందుల
వర్షాకాలం నేపథ్యంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ తనూజ ప్రజలకు సూచించారు. వర్షాల కారణంగా ఏర్పడే నీటి నిల్వలు, పారిశుద్ధ్య లోపాల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జ్వరాలు, విరేచనాలు వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. వర్షం కురిసే సమయంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, తీగలు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదని సూచించారు. గోడలు, పైకప్పులు కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటి వాటిలో నీరు నిలవకుండా తొలగించాలని కోరారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలుతాయన్నారు. తాగునీటిని బాగా మరిగించి చల్లార్చిన తర్వాతే తాగాలని, సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. చెత్తను కాలువల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని, జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ తనూజ పిలుపునిచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన జనసైనికుడు గణేశ్ నీ పరామర్శించిన దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్



తూకివాకం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడిమల్లం గ్రామానికి చెందిన జనసైనికుడు గణేష్ గాయపడిన విషయం మరణి ద్వారా తెలుసుకుని, తిరుపతిలోని శ్రీ మారుతి హాస్పిటల్స్‌కు వెళ్లి ఆయనను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తూకివాకం వద్ద ఉన్న డివైడర్‌ను గమనించకపోవడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయనకు శ్రీ మారుతి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. 2-3 రోజుల్లో డిశ్చార్జ్ కావచ్చు, కానీ పూర్తిగా కోలుకునేందుకు వైద్యుల సూచన మేరకు కొంతకాలం (2-3 నెలలు) ఇంటి వద్ద పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపారు. చికిత్సకు సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుంది. గుడిమల్లం గ్రామస్థులు మానవతా దృక్పథంతో సుమారు రూ.1.50 లక్షలు సమీకరించి అందగా నిలవడం అభినందనీయం. జనసైనికుడు గణేశ్ మీద ఆర్థిక భారం తగ్గించడానికి సాధ్యమైన సహాయాన్ని అందించే మార్గాలపై కూడా దృష్టి సారిస్తున్నాం. అవసరమైన చికిత్స కోసం ఫోన్‌పే ద్వారా మీ వంతు ఆర్థిక సహాయం అందించగలరు. నంబర్: 9133852264 పేరు: రోడ్డు భద్రత మనందరి బాధ్యత. వాహనం నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండండి. డివైడర్లు, రహదారి పరిస్థితులను గమనిస్తూ, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని 100% ఏకాగ్రతతో వాహనం నడపండి.

## మున్సిపల్ ఎన్నికల వేళ వైసీపీకి బిగ్ షాక్ - పులివెందులలో జగన్ కు జలక్

**బీటెక్ రవి సమక్షంలో వైకాపా నుంచి టీడీపీలోకి 50 కుటుంబాలు**

**– జెండామాను వీధిలో టిడిపి జోష్**

ప్రజాభూమి, పులివెందుల
రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. వైసీపీకి కంచుకోట అయిన పులివెందుల మున్సిపాలిటీలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. పులివెందుల మున్సిపాలిటీలోని జెండామాను వీధికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు జెండామాను చిన్నతో సహా 50 కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివెందుల టీడీపీ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.



ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపేతం నికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో టీడీపీకి ప్రజల నుంచి వస్తున్న అద్భుత స్పందనకు ఈ చేరికలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. బీటెక్ రవి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. టీడీపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ ఏ హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.